అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్లపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :177 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 30 - డిసెంబర్ - 2025

# రాష్ట్రంలో ఈ ఏడాది క్రైమ్ రేట్ తగ్గింది



2025లో పోలీసుల పనితీరుపై నివేదికను ప్రవేశపెట్టిన డీజీపీ

ఈ ఏడాది నేరాలు తగ్గుముఖం పట్టాయన్న డీజీపీ

రోడ్డు ప్రమాదాలు, మహిళలపై హింస కేసులు తగ్గినట్లు వెల్లడి

అమరావతి: రాష్ట్రంలో ఈ ఏడాది నేరాలు తగ్గుముఖం పట్టినట్లు రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. 2025లో పోలీసుల పనితీరుపై నివేదికను డీజీపీ ప్రవేశపెట్టారు. ఏపీలో ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలు తగ్గినప్పటికీ అనుకున్న లక్ష్యాలకు చేరలేదన్నారు. గ్రామస్థాయిలో పోలీసులు చేపట్టిన చర్యలతో మహిళలపై హింస, ఎస్సీ, ఎస్టీలపై నేరాలు తగ్గాయని వివరించారు. సైబర్ క్రైమ్స్ బాగా పెరిగాయని వెల్లడించారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిగతా..2లో

## కాలేజీ విద్యార్థులు బెట్టింగ్ వేసుకుని మరీ బాలకృష్ణ సినిమాలు చూస్తున్నారు



సీనియర్ ఎన్టీఆర్‌ను మరిపించేలా బాలకృష్ణ నటన ఉందన్న బండి సంజయ్

బాలకృష్ణ ను చూస్తే పరమేశ్వరుడే ప్రత్యక్షమయ్యాడనిపించిందని వ్యాఖ్య

బోయపాటి శ్రీను సమాజానికి ఉపయోగపడే చిత్రాలు చేస్తుంటారన్న బండి సంజయ్

హైదరాబాద్: బాలక ృష? సినిమాలను నేడు కాలేజీ విద్యార్థులు సైతం బెట్టింగ్‌లు వేసి చూస్తున్నారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. మిగతా..2లో

## అసెంబ్లీలో కేసీఆర్ కు రేవంత్ పలకరింపుపై కేటీఆర్ స్పందన



- తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ జనం గుండెల్లో ఉన్నారని వ్యాఖ్య
- నన్ను తిడితే పడతానేమో.. కేసీఆర్ ను తిడితే సహించబోనని వార్నింగ్
- రేవంత్ రెడ్డి దోపిడీని అడ్డుకుంటున్నందుకే నన్ను తిడుతున్నారని కేటీఆర్ విమర్శ

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందరరేగా మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మిగతా..2లో

# కేసీఆర్, నేను మాట్లాడుకున్నది మీకెలా చెబుతాను

- ఆసుపత్రికి వెళ్లి కూడా కేసీఆర్‌ను కలిశానని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకునే పనిలో ఉందని వ్యాఖ్యలు
- సభలో ప్రతిపక్షాలకు కౌంటర్ ఇచ్చేందుకు మంత్రులు సిద్ధం కావాలని దిశానిర్దేశం



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో తాను మాట్లాడిన విషయాలు మీకెలా చెబుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు అసెంబ్లీకి హాజరైన కేసీఆర్ కొద్ది నిమిషాల్లోనే వెళ్లిపోయారు. శాసనసభ ప్రారంభం కాగానే రేవంత్ రెడ్డి, కేసీఆర్ వద్దకు వెళ్లి కరచాలనం చేసి ఆయన క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ సభలో రెండు నిమిషాలు మాత్రమే ఉన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్‌ను అసెంబ్లీలో మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రతి సభ్యుడిని తాము గౌరవిస్తామని, కేసీఆర్‌ను ఈరోజే కాకుండా, ఆసుపత్రిలో ఉన్నప్పుడు కూడా కలిశానని గుర్తు చేశారు. అసెంబ్లీ నుంచి ఆయన వెంటనే ఎందుకు వెళ్లారో కేసీఆర్‌నే అడగాలని అన్నారు. మీరిద్దరు ఏం మాట్లాడుకున్నారని విలేకరులు ప్రశ్నించగా, తామిద్దరం మాట్లాడుకున్నది మీకెలా చెబుతామని బదులిచ్చారు. ప్రస్తుతం బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో మిగతా..2లో

## సమయం సరిపోదు... 15 రోజులు కావాలి

- బీఏసీ సమావేశానికి హాజరైన హరీశ్ రావు
- రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వ్యాఖ్య
- వారం రోజుల్లో అన్ని సమస్యలపై చర్చించడం సాధ్యం కాదన్న హరీశ్
- అసెంబ్లీ సమావేశాలు ఎక్కువ రోజులు జరపాలని సూచన



హైదరాబాద్: తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాల బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ తరపున మాజీ మంత్రి హరీశ్ రావు హాజరయ్యారు. సభ నిర్వహణపై ప్రభుత్వం ముందు ఆయన పలు కీలక డిమాండ్లు ఉంచారు. ముఖ్యంగా ప్రజల సమస్యలను విస్త ృతంగా చర్చించాలంటే అసెంబ్లీ సమావేశాలు ఎక్కువ రోజుల పాటు జరగాల్సిందేనని ఆయన అన్నారు. బీఏసీ సమావేశం అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ... మిగతా..2లో

## శాంతాక్లాజ్ 'పుతిన్' మోదీకి ఫైటర్ జెట్..



- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ 'శాంతాక్లాజ్'గా ప్రపంచ దేశాధినేతలకు కానుకలు పంపినట్లుగా ఆ వీడియోను రూపొందించారు.
- పుతిన్ శాంతాక్లాజ్ వేషధారణలో గిఫ్ట్ బ్యాగ్ పట్టుకుని వస్తున్నట్లుగా వీడియో మొదలవుతుంది.

## బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం

**బంగ్లాదేశీయులు ఇక్కడి వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం**

- అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా
- అలాంటి వారిని కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా భావిస్తోందని ఆరోపణ



ఢిల్లీ : భారతదేశంలో ఎక్కడ ఉన్నా బంగ్లాదేశ్ చొరబాటుదారులను వెనక్కి పంపిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సరిహద్దులు దాటి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులకు ముప్పుగా పరిణమిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారిని ఓటు బ్యాంకుగా చూస్తోందని ఆయన ఆరోపించారు. ఆ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తోందని విమర్శించారు.

## బీజేపీ 'విద్వేషం' వల్లే ఆ విద్యార్థి బలి- మనం డెడ్ సొసైటీలా మారకూడదు

త్రిపుర విద్యార్థి ఏంజెల్ చక్మా హత్య - కేంద్రంపై విరుచుకుపడ్డ రాహుల్ గాంధీ

విషపూరిత కంటెంట్ వల్లే ఈ ఘోరాలు - ఈశాన్య భారతీయులకు అండగా ఉంటామని హామీ



ఢిల్లీ : దేహ్రాదూన్?లో త్రిపుర విద్యార్థి ఏంజెల్ చక్మా హత్యపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఇది ముమ్మాటికీ జాతి వివక్షతో కూడిన విద్వేషపూరిత నేరమేనని ఆయన మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం సమాజంలో విద్వేషాన్ని సాధారణీకరిస్తోందని, అందుకే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన కళ్ల ముందే తోటి భారతీయులపై దాడులు జరుగుతుంటే, మనం ఏమీ పట్టనట్లుగా "డెడ్ సొసైటీ"లా చూస్తూ ఉండిపోకూడదని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం నాడు రాహుల్ గాంధీ ఈ ఘటనపై మిగతా..2లో

## భారత్-న్యూజిలాండ్ మూడో టీ20 టికెట్లపై ప్రకటన

- జనవరి 25న గౌహతి వేదికగా జరగనున్న మ్యాచ్
- గురువారం సాయంత్రం 4 గంటల నుంచి టికెట్ల అమ్మకాలు
- సిరీస్‌లో భాగంగా విశాఖపట్నంలోనూ ఒక మ్యాచ్



ఢిల్లీ : భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరగనున్న మూడో టీ20 మ్యాచ్ టికెట్ల అమ్మకాలపై అస్సాం క్రికెట్ అసోసియేషన్ కీలక ప్రకటన చేసింది. గౌహతిలోని ఏసీఏ స్టేడియం వేదికగా జనవరి 25న ఈ మ్యాచ్ జరగనుండగా, దీనికి సంబంధించిన టికెట్లు మిగతా..2లో

## ఏపీ క్యాబినెట్ సమావేశంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి భావోద్వేగం



- అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటి
- ఇకపై అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లె
- మంత్రిని ఓదార్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాయచోటి అభివ ృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని సీఎం హామీ

## ప్రజాస్వామ్య పరిణతికి నిదర్శనం అసెంబ్లీలో ఆత్మీయ పలకరింపు

అక్షరవిజేత,తరిగొప్పుల: తెలంగాణ శాసనసభ వేదికగా సోమవారం చోటుచేసుకున్న ఒక ద ృశ్యం రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చర్చకు దారితీసింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) వద్దకు వెళ్లి ఆత్మీయంగా పలకరించడం కేవలం ఒక మర్యాదపూర్వక చర్య మాత్రమే కాదు, అది ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణానికి శు భసూచకం.

### విభేదాలు సిద్ధాంతాలకే.. వ్యక్తులకు కాదు

రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. సభలో ప్రజా సమస్యలపై వాదోపవాదాలు జరగడం ప్రజాస్వామ్య లక్షణం. అయితే, సభ వెలుపల లేదా సభ విరామ సమయంలో అధికార, ప్రతిపక్ష నేతలు పరస్పరం పలకరించుకోవడం మన రాజకీయ సంప్రదాయంలోని గొప్పతనాన్ని



చాటిచెబుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రతిపక్ష నేత సీటు వద్దకు వెళ్లి యోగక్షేమాలు అడగడం ద్వారా, 'రాజకీయ వైరం కేవలం సిద్ధాంతపరమైనదే తప్ప, వ్యక్తిగత ద్వేషం కాదు' అనే బలమైన సందేశాన్ని ప్రజల్లోకి పంపారు.

### హుందాతనానికి నిలువుటద్దం

తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలోనూ, ఆ తర్వాత రాష్ట్ర నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషించిన సీనియర్ నాయకుడు కేసీఆర్ అనుభవాన్ని గౌరవించడం, అదే సమయంలో కొత్త బాధ్యతలు చేపట్టిన యువ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హుందాతనాన్ని చాటుకోవడం అభినందనీయం. ఈ తరహా పలకరింపులు శాసనసభలో మిగతా..2లో

## జిల్లాల పునర్విభజనలో తెరపైకి కొత్త ప్రతిపాదనలు

- కేబినెట్ భేటీలో తీసుకున్న నిరయాలు వివరించిన మంత్రులు
- 9 జిల్లాల్లో మార్పులు లేవు, 17 జిల్లాల్లో మార్పులు జరిగాయన్న మంత్రి అనగాని
- రాష్ట్రంలో మొత్తం 25 మార్పులు చేశామని వెల్లడి



అమరావతి : క్యాబినెట్‌లో 24 అంశాలను చర్చించి ఆమోదం తెలిపినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్ర క్యాబినెట్ నిర?యాలను మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్‌తో కలిసి అనగాని వెల్లడించారు. సాంఘిక సంక్షేమ శాఖలో రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## ప్రజాస్వామ్య పరిణతికి నిదర్శనం
# అసెంబ్లీలో ఆత్మీయ పలకరింపు

ఉద్రిక్తతలను తగ్గించడమే కాకుండా, ప్రజాప్రతినిధుల మధ్య అర్థవంతమైన చర్చలకు మార్గం సుగమం చేస్తాయి.

### కేడర్‌కు దిశానిర్దేశం

రాజకీయ నాయకుల మధ్య ఉండే ఈ సానుకూల ధోరణి కింది స్థాయి కార్యకర్తలపై కూడా ప్రభావం చూపుతుంది. సోషల్ మీడియా యుగంలో ద్వేషపూరిత రాజకీయాలు పెరుగుతున్న తరుణంలో, అగ్రనేతలు ఇలా కలిసి కనిపించడం వల్ల క్షేత్రస్థాయిలో ఘర్షణ వాతావరణం తగ్గుతుంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం కూడా ప్రభుత్వంలో భాగమేనని, రాష్ట్రాభివ ృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని ఈ ద ృశ్యం గుర్తుచేస్తోంది. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలి. పాలనలో, ప్రజా సమస్యల పరిష్కారంలో అందరూ ఒక్కటిగా సాగాలి. అసెంబ్లీలో కనిపించిన ఈ 'స్నేహపూర్వక స్ఫూర్తి' కేవలం ఒకరోజు ముచ్చటగా మిగిలిపోకుండా, మున్ముందు కూడా కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇలాంటి ఆరోగ్యకరమైన వాతావరణమే బంగారు తెలంగాణ నిర్మాణానికి అసలైన పునాది.

## బంగ్లాదేశ్ చొరబాటుదారులు
# దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం

అసోంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటంతో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు. బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఆక్రమించుకున్న లక్షకు పైగా బిఘాల భూమిని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విడిపించిందని కొనియాడారు. రాష్ట్రంలో పాతుకుపోయిన చొరబాటుదారులను పూర్తిగా నిర్మూలించడానికి బీజేపీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. గత 11 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని పలు మిలిటెంట్ సంస్థలతో శాంతి ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు.

## జిల్లాల పునర్విభజనలో తెరపైకి కొత్త ప్రతిపాదనలు

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఆమోదించామన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లాల ఏర్పాటులో మార్పులు, చేర్పులు చేసినట్లు తెలిపారు. 9 జిల్లాల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదని, 17 జిల్లాల్లో కొన్ని మార్పులు చేసినట్లు వెల్లడించారు. ప్రజల కోరిక మేరకు డివిజన్లు, మండలాలు మార్చామన్నారు. గత ప్రభుత్వం సరిగా ఆలోచించకుండా జిల్లాల విభజన చేసిందని విమర్శించారు. పోలవరం పరిసర ప్రాంతాలను అభివ ృద్ధి చేస్తామని చెప్పారు. రాయచోటిని మరింత అభివ ృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. మంత్రి మండిపల్లిని పిలిచి సీఎం చంద్రబాబు ఓదార్చారని అనగాని వెల్లడించారు. గతంలో పారదర్శకంగా చేసుంటే ఈ సమస్యలు వచ్చేవి కావని మంత్రులు నాదెండ్ల, సత్యకుమార్ వ్యాఖ్యానించారు. కేంద్రం నుంచి సంపూర? మద్దతు: "ఆర్థిక సమస్యలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం ముందుకెళ్తున్నాం. గతంలో జరిగిన విధ్వంసకర చర్యలను సరి చేస్తున్నాం. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టాం. మౌలిక వసతుల కోసం దాదాపు రూ. 3 లక్షల కోట్లను ఖర్చు చేస్తున్నాం. కొప్పర్తి, ఓర్వకల్లుకు పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రోడ్డు వెళ్తుంది. కేంద్రం నుంచి సంపూర? సహకారం అందుతోంది. గత ప్రభుత్వం మాదిరిగా పథకాలకు తమ పేర్లను కాకుండా మహనీయుల పేర్లను పెడుతున్నాం. దీనిపైనా మంత్రివర్గంలో చర్చ జరిగింది" అని మంత్రి సత్యకుమార్ తెలిపారు. " కేబినెట్‌లో 24 అంశాలపై చర్చించి ఆమోదించాం. జిల్లాల పునర్విభజనపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించాం. 9 జిల్లాల్లో మార్పులు లేవు, 17 జిల్లాల్లో మార్పులు జరిగాయి. రాష్ట్రంలో మొత్తం 25 మార్పులు చేశాం. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం కలిపి జిల్లా చేశాం. తిరుపతిలో కలవాలని రైల్వేకోడూరు ప్రజలు ఎప్పట్నుంచో కోరుతున్నారు. బనగానపల్లె, అడ్డరోడ్డును డివిజన్లగా ఏర్పాటు చేస్తున్నాం. చేర్పులు, మార్పులన్నీ జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయి. అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉంటుంది, జిల్లా కేంద్రం మాత్రం మదనపల్లె. గతంలో పారదర్శకంగా చేసుంటే ఈ సమస్యలు వచ్చేవి కావు. రాయచోటిని మరింత అభివ ృద్ధి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. పరిపాలనా సౌలభ్యం, ప్రజల ఆకాంక్షల మేరకే ఈ మార్పులు తెచ్చాం

## ఏపీ క్యాబినెట్ సమావేశంలో
# మంత్రి రాంప్రసాద్ రెడ్డి భావోద్వేగం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ సమావేశంలో సోమవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురై కన్నీటిపర్యంతమయ్యారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని మార్చి, అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెను చేర్చే ప్రతిపాదనపై చర్చ జరుగుతున్నప్పుడు ఈ సంఘటన జరిగింది. సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు రాగానే మంత్రి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. తన నియోజకవర్గ కేంద్రం ప్రాధాన్యం కోల్పోతుందనే ఆందోళనతో ఆయన భావోద్వేగాన్ని ఆపుకోలేకపోయారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డిని స్వయంగా ఓదార్చారు. రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించడంలో ఉన్న సాంకేతిక ఇబ్బందులను, పరిపాలనాపరమైన సవాళ్లను సీఎం ఆయనకు వివరించారు. అదే సమయంలో, రాయచోటి అభివ ృద్ధి విషయంలో ఎలాంటి ఆందోళన వద్దని భరోసా ఇచ్చారు. "రాయచోటి అభివ ృద్ధి బాధ్యతను నేను ప్రత్యేకంగా చూసుకుంటాను" అని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు తెలిసింది. ప్రస్తుతం రాంప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజకవర్గం నుంచే ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. క్యాబినెట్ సమావేశంలో చోటుచేసుకున్న ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

## కేసీఆర్, నేను మాట్లాడుకున్నది మీకెలా చెబుతాను

ఉందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. సభలో ప్రతిపక్షాల విమర్శలకు ధీటుగా సమాధానం చెప్పేందుకు మంత్రులు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాల వారీగా మంత్రులు ఎదురుదాడికి సిద్ధం కావాలని అన్నారు. సభలో పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు ప్రాధాన్యత ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రతిపక్షం అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని సూచించారు. జనవరి 4 వరకు సభ జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

## సమయం సరిపోదు... 15 రోజులు కావాలి

రాష్ట్రంలో ప్రస్తుతం అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని, వాటన్నింటినీ సమగ్రంగా చర్చించాలంటే కనీసం 15 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాల్సిందేనని బీఆర్ఎస్ డిమాండ్ చేసిందన్నారు. కేవలం వారం రోజుల్లోనే అన్ని అంశాలపై చర్చించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి మూడు లేదా నాలుగు రోజుల్లో సభను ముగించడం సరికాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మరోవైపు, ప్రస్తుతానికి ఒక వారం రోజుల పాటు సమావేశాలు నిర్వహించేందుకు అంగీకరించినట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే, సమావేశాల సమయంలో పరిస్థితులను బట్టి అవసరమైతే మరిన్ని రోజులు పొడిగించే అంశంపై మరోసారి బీఏసీ సమావేశం నిర్వహించి నిర?యం తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు హరీశ్ రావు వెల్లడించారు. దీంతో అసెంబ్లీ సమావేశాలు మొత్తం ఎన్ని రోజులు జరుగుతాయన్న దానిపై ఇంకా పూర్తి స్పష్టత రావాల్సి ఉంది. ఇదిలా ఉండగా, నదీ జలాల అంశంపై సభలో ఇప్పటికే రాజకీయ వేడి మొదలైంది. ఈ అంశంపై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడానికి సిద్ధమవుతుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా తమకూ అదే అవకాశం ఇవ్వాలని బీఏసీ సమావేశంలో డిమాండ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివ ృద్ధి పనులు, నీటి ప్రాజెక్టుల వివరాలను ప్రజలకు వివరించేందుకు తమకు కూడా సమాన అవకాశాలు కల్పించాలని హరీశ్ కోరారు.

## కాలేజీ విద్యార్థులు బెట్టింగ్ వేసుకుని
# మరీ బాలకృష్ణ సినిమాలు చూస్తున్నారు

ఆయన అఖండ-2 సినిమా వీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, బాలకృష్ణ నటన సీనియర్ ఎన్టీఆర్‌ను గుర్తుకు తెచ్చేలా ఉందని అన్నారు.బాలకృష్ణలో సీనియర్ ఎన్టీఆర్‌ను చూసుకుంటున్నామని ఆయన అన్నారు. అఖండ-2 సినిమాలో బాలకృష్ణ ను చూస్తే పరమేశ్వరుడే సాక్షాత్కరించినట్లు అనిపించిందని తెలిపారు. ఈ చిత్రం చూసి ఎంతో సంతోషించానని అన్నారు. బోయపాటి శ్రీను సంచలనాలకు మారుపేరని, ఆయన ఏ సినిమా చేసినా సమాజానికి ఉపయోగపడేలా ఉంటుందని కొనియాడారు. పరమేశ్వరుడు బోయపాటిలో ఆవహించి ఈ సినిమాను తీయించి ఉంటారని సంజయ్ అన్నారు. అఖండ-2 సినిమా చూసిన తర్వాత, ఇన్నాళ్లు తన జీవితాన్ని, సమయాన్ని వ ృథా చేసుకున్నానని అనిపించిందని తెలిపారు. ఇప్పటికైనా మిగిలిన జీవితాన్ని దేశం కోసం, ధర్మం కోసం అంకితం చేయాలని ఆలోచన కలిగించే చిత్రమిదని ఆయన అన్నారు.

## భారత్-న్యూజిలాండ్ మూడో టీ20 టికెట్లపై ప్రకటన

ఈ గురువారం నుంచి అందుబాటులోకి రానున్నాయని సోమవారం వెల్లడించింది. ఏసీఏ సీఈవో ప్రీతమ్ మహంత మాట్లాడుతూ.. "గురువారం సాయంత్రం 4 గంటల నుంచి ప్రత్యేకంగా 'బుక్‌మైషో' ద్వారా టికెట్లు విక్రయిస్తాం. టికెట్ బుక్ చేసుకున్న ప్రేక్షకులకు ఎం-టికెట్ వస్తుంది. దీని ద్వారా ఎలాంటి ఇబ్బంది లేకుండా సులభంగా స్టేడియంలోకి ప్రవేశించవచ్చు" అని తెలిపారు. ఎక్కువ మంది క్రికెట్ అభిమానులు మ్యాచ్‌ను వీక్షించేందుకు వీలుగా టికెట్ల ధరలను అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు టికెట్ ధర రూ. 500 కాగా, ఇతర కేటగిరీల టికెట్లు రూ. 1,000 నుంచి ప్రారంభమవుతాయని వివరించారు. 2026 టీ20 ప్రపంచకప్‌కు సన్నాహాల్లో భాగంగా ఈ సిరీస్‌ను నిర్వహిస్తున్నారు.

# ప్రజాభీష్టం మేరకు జిల్లాల పునర్వ్యవస్థీకరణకు క్యాబినెట్ ఆమోదం

మొదటి పేజి తరువాయి

వివరించారు. సమావేశం అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ, ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయాలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో మార్పులు జరిగాయని, 9 జిల్లాలను యథాతథంగా కొనసాగించనున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం ప్రాంతాలను కలిపి ఒక మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు. అలాగే, బనగానపల్లె, అడ్డరోడ్డును కొత్త రెవెన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేయనున్నారు. అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉన్నప్పటికీ, జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మారుస్తున్నట్లు ప్రకటించారు. పెనుగొండ పేరును 'వాసవీ పెనుగొండ'గా మార్చే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. గత ప్రభుత్వం ఎలాంటి శాస్త్రీయత, ప్రజాభిప్రాయం లేకుండా జిల్లాల విభజన చేపట్టిందని, దానివల్ల తలెత్తిన సమస్యలను



ఇప్పుడు సరిదిద్దుతున్నామని మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ విమర్శించారు. పారదర్శకంగా వ్యవహరించి ఉంటే ఈ గందరగోళం ఉండేది కాదన్నారు. పోలవరం పరిసర ప్రాంతాలతో పాటు, రాయచోటిని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అనగాని తెలిపారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల అమలులో వెనకడుగు వేయబోమని స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పనకు రూ.3 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని, కొప్పర్తి, ఓర్వకల్లు వంటి ప్రాంతాలకు పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రహదారి నిర్మాణం జరుగుతోందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి పూర్తి సహకారం అందుతోందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలా కాకుండా, పథకాలకు మహనీయుల పేర్లు పెడుతున్నామని, ఈ అంశంపై కూడా క్యాబినెట్‌లో చర్చ జరిగిందని ఆయన పేర్కొన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణతో పాటు, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం, విశాఖపట్నంలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు వంటి ఇతర కీలక నిర్ణయాలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలతో పరిపాలన ప్రజలకు మరింత చేరువ అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# రాష్ట్రంలో ఈ ఏడాది క్రైమ్ రేట్ తగ్గింది

మొదటి పేజి తరువాయి

డ్రగ్స్ , గంజాయిని ఇతర రాష్ట్రాల నుంచి రవాణా చేస్తున్న వారిపై నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఆ డబ్బు రికవరీ అసాధ్యం : హిడ్మా ఎన్ కౌంటర్?ను పోలీస్?శాఖ విజయంగా, మావోల పరాజయంగా చూడలేమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సైబర్ క్రైమ్, మహిళలపై నేరాలు ఏపీ పోలీసులకు ప్రధాన సవాలు అని వ్యాఖ్యానించారు. డ్రగ్స్, గంజాయి వేరే రాష్ట్రాల నుంచి రవాణా తగ్గించటంపై ఫోకస్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. సైబర్ నేరాలపై ఎక్కువగా అవగాహన ప్రజలకు ఉండాలని తెలిపారు. సైబర్ నేరాల్లో డబ్బు కోల్పోతే డబ్బు రికవరీ అసాధ్యంగా మారుతోందని వివరించారు. పోలీసింగ్ విధనంపై వర్క్?షాప్ : గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం రాష్ట్రంలో క్రైం రేటు బాగా తగ్గిందని డీజీపీ వెల్లడించారు. మహిళలకు రక్షణ, మత్తు పదార్థాల రవాణా, సెల్?ఫోన్ల రికవరీ వంటి అనేక వాటిలో మంచి పురోగతి సాధించామన్నారు. నిరంతరం సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈ నేరాలను మరింత తగ్గించేలా నూతన ఏడాదిలో పోలీసులు పని చేస్తారని స్పష్టం చేశారు. వచ్చే పదేళ్లల్లో పోలీసింగ్ ఎలా ఉంటుదనే దానిపై వర్క్?షాపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసు విధుల్లో వచ్చిన మార్పులు, సాంకేతిక పరిజ్ఞానం, ఎలా అందిపుచ్చుకోవాలో వివరిస్తామన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వర్క్?షాపు ఉంటుందని డీజీపీ వివరించారు. ఇటీవల కీలక కేసులను కూడా ప్రస్తావిస్తూ ఎలా చేధించారో వివరిస్తామని తెలిపారు. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా ఈ వర్క్షాపు ద్వారా అందరికీ తెలియచేస్తామన్నారు. చట్టానికి అందరూ సమానమేనని వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు ఉంటాయని తేల్చిచెప్పారు. " గతేడాదితో పోలిస్తే ఈసారి రాష్ట్రంలో క్రైమ్ రేట్ చాలా తగ్గింది. మహిళలకు రక్షణ, మత్తుపదార్థాల రవాణా, సెల్‌ఫోన్ల రికవరీలో పురోగతి ఉంది. సాంకేతికత ద్వారా నేరాలను మరింత తగ్గించేలా పోలీసుల చర్యలు ఉంటాయి. పదేళ్లలో పోలీసింగ్ ఎలా ఉంటుందనే దానిపై 2రోజుల వర్క్‌షాపు ఉంటుంది. పోలీసు విధుల్లో మార్పులు, సాంకేతికత అందిపుచ్చుకోవడంపై వివరిస్తాం. సంక్రాంతి పండుగ తర్వాత వర్క్‌షాప్ ఉంటుంది. కీలక కేసులు కూడా ప్రస్తావిస్తూ ఎలా ఛేదించారో వివరిస్తాం. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా వర్క్‌షాప్ ద్వారా తెలియజేస్తాం. చట్టానికి అందరూ సమానమే, వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు. సురక్షితమని కొందరు మావోయిస్టులు ఏపీలోకి వచ్చారు. ఎప్పటికప్పుడు నిఘా ఉంచి మావోయిస్టులను పట్టుకున్నాం. సైబర్ నేరాలకు సంబంధించి చైనాలో పెద్ద ముఠాలున్నాయి. మోసం జరిగిన వెంటనే చైనాకు నగదు వెళ్లిపోతోంది. ఇలాంటి కేసుల్లో నగదు వాపస్ అనేది కష్టమైన పని. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. మహిళలకు రక్షణ, గంజాయి రవాణా, నేరాల



నియంత్రణకు ప్రాధాన్యం." - హరీష్ కుమార్ గుప్తా, రాష్ట్ర డీజీపీ వారిపై పీడీ యాక్ట్?లు : పేకాట క్లబ్బుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు. పీడీ యాక్ట్?లు నమోదు చేసే వరకు వెళ్తామన్నారు. హైకోర్టు ఆదేశాలు ఉండచ్చు, కానీ ఇల్లీగల్?గా పేకాట ఆడాలని ఉండదన్నారు. డ్రగ్స్ అమ్మకాలకు సంబంధించి బెంగుళూరు ఇతర రాష్ట్రాల్లో ఉన్న లింకులను బ్రేక్ చేసేందుకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా అమ్మకాలపై 12 రాష్ట్రాలు, 343 మంది పాత్ర ఉందని వారిపై నిరంతర నిఘా పెట్టీ అమ్మకాలు అరికట్టే దశగా చర్యలు చేపట్టామన్నారు.

# బీజేపీ 'విద్వేషం' వల్లే ఆ విద్యార్థి బలి- మనం డెడ్ సొసైటీలా మారకూడదు

మొదటి పేజి తరువాయి



### అసలేం జరిగిందంటే?

పోలీసులు తెలిపిన వివరాల మేరకు, ఉత్తరాఖండ్‌లోని డేహ్రాడూన్‌లో డిసెంబర్ 9న ఈ దారుణం జరిగింది. త్రిపుర రాష్ట్రానికి చెందిన ఏంజెల్ చక్మా, అతని సోదరుడు మైఖేల్ చక్మా డేహ్రాడూన్‌లో ఉంటూ చదువుకుంటున్నారు. వారు ప్రేమ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నందా చౌకి సమీపంలో నివసిస్తున్నారు. డిసెంబర్ 9వ తేదీ సాయంత్రం వారు పని నిమిత్తం సెలక్వి ప్రాంతానికి వెళ్లారు. అక్కడ కొంతమంది స్థానిక యువకులతో వారికి వాగ్వాదం జరిగింది. ఆ గొడవలో దుండగులు రెచ్చిపోయారు. కత్తులు, రాళ్లతో వారిపై విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో ఏంజెల్ చక్మా, మైఖేల్ చక్మా తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఏంజెల్ చక్మా రెండు రోజుల క్రితం మరణించారు.

### రాహుల్ గాంధీ ఫైర్

ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా తన ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ తీరును ఎండగట్టారు. "ఏంజెల్ చక్మా, అతని సోదరుడు మైఖేల్‌పై జరిగిన దాడి విద్వేష నేరం. విద్వేషం అనేది రాత్రికి రాత్రే పుట్టుకురాదు. గత కొన్నేళ్లుగా విషపూరితమైన కంటెంట్ ద్వారా, బాధ్యతారహితమైన కథనాల ద్వారా యువత మెదళ్లలో విషం నింపుతున్నారు. అధికారంలో ఉన్న బీజేపీ నాయకత్వం ఈ విద్వేషాన్ని సాధారణీకరించేసింది. అందుకే అమాయకులు బలవుతున్నారు" అని రాహుల్ ధ్వజమెత్తారు.

### గౌరవం, ఐక్యతే మన పునాది

భారతదేశం విలువల గురించి రాహుల్ గుర్తు చేశారు. "భారతదేశం గౌరవం, ఐక్యత అనే పునాదులపై నిర్మితమైంది. భయం, దూషణలపై కాదు. ఇది ప్రేమ, వైవిధ్యం కలిగిన దేశం. మన తోటి భారతీయులపై దాడులు జరుగుతుంటే చూస్తూ ఊరుకునే 'డెడ్ సొసైటీ'లా మనం మారకూడదు. మన దేశం ఎటువైపు వెళ్తోందో మనం ఒకసారి ఆలోచించుకోవాలి. ఈ పోకడలను మనం కచ్చితంగా ఎదుర్కోవాలి" అని ఆయన హెచ్చరించారు.

### ఈశాన్య ప్రజలకు భరోసా

ఈ కష్ట సమయంలో చక్మా కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని రాహుల్ తెలిపారు. "నా ఆలోచనలు చక్మా కుటుంబంతో, త్రిపుర ప్రజలతో ఉన్నాయి. ఈశాన్య రాష్ట్రాల ప్రజలారా, మీరు మా తోటి భారతీయ సోదరసోదరీమణులు. మిమ్మల్ని చూసి మేము గర్వపడుతున్నాం. మీకు అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు.

### నేపాల్‌కు పారిపోయిన నిందితుడు?

మరోవైపు ఈ కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఇప్పటివరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు మైనర్లు కావడంతో వారిని జువైనల్ హోమ్‌కు (బాల నేరస్థుల గ ృహం) తరలించారు. పరారీలో ఉన్న మరో ప్రధాన నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. అతడి ఆచూకీ తెలిపిన వారికి రూ.25,000 రివార్డు ప్రకటించారు. నిందితుడు నేపాల్ పారిపోయాడన్న అనుమానంతో, అక్కడికి ఒక ప్రత్యేక పోలీసు బ ృందాన్ని పంపించినట్లు ఉత్తరాఖండ్ సీఎం కార్యాలయం తెలిపింది. మొదట హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు, బాధితుడి మరణంతో దాన్ని హత్య కేసుగా మార్చారు. డేహ్రాడూన్ ఎస్పీ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, చిన్న గొడవ కత్తి దాడికి దారితీసిందని, నిందితులను వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

# అసెంబ్లీలో కేసీఆర్ కు రేవంత్ పలకరింపుపై కేటీఆర్ స్పందన

మొదటి పేజి తరువాయి

అసెంబ్లీకి వచ్చిన విషయం తెలిసిందే. సభలో తన సీటులో కూర్చున్న కేసీఆర్ వద్దకు వెళ్లి మరీ సీఎం రేవంత్ రెడ్డి పలకరించడం, ఆయనతో కరచాలనం చేసి ఆరోగ్యం గురించి వాకబు చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ ఘటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజాగా స్పందించారు. ముఖ్యమంత్రి సభలో కేసీఆర్‌ను కలిసేంత సంస్కారం ఉంటే చాలని, అయితే, ఇదే సంస్కారం బయట మాటల్లో కూడా ఉంటే ఇంకా బాగుంటుందని అన్నారు. రాజకీయ ప్రత్యర్థులు ఒకరినొకరు పలకరించుకునేంత సానుకుల వాతావరణం ఉంటే మంచిదేనని పేర్కొన్నారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ పట్ల రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ గౌరవం ఉందని కేటీఆర్ చెప్పారు.

### రంధ్రాన్వేషణ మానుకోవాలి..

పాలమూరు-రంగారెడ్డి విషయంలో రంధ్రాన్వేషణ మానుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ హితవు పలికారు. కేసీఆర్ కు మంచి పేరు



వస్తుందనే పాలమూరు-రంగారెడ్డి పనులను ప్రభుత్వం చేయటంలేదని ఆరోపించారు. దీనివల్ల అంతిమంగా రాష్ట్రానికే నష్టమని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ చిత్తశుద్ధిని కాళేశ్వరం విషయంలో చూడాలని అన్నారు. గోదావరిలో నీటి హక్కుల కోసమే కాళేశ్వరం అదనపు టీఎంసీ పనులను కేసీఆర్ చేపట్టారని చెప్పారు. రేవంత్ రెడ్డి దోపిడీని అడుగడుగునా అడ్డుకుంటున్నందుకే నన్ను తిడుతున్నారు.. ఆయన తిట్లే నాకు దీవెనలు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సందరరేగా 'నన్ను తిడితే పడతానేమో కానీ.. కేసీఆర్‌ను అంటే మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ ఊరుకునేది లేదు' అని హెచ్చరించారు.

### పార్టీని వీడిన వారిని మళ్లీ తీసుకోబోం..

అధికారం కోల్పోగానే, ఆదరించిన పార్టీని వీడిన నేతలను తిరిగి పార్టీలోకి ఆహ్వానించకూడదనేది తన అభిప్రాయమని కేటీఆర్ చెప్పారు. బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి వెళ్లిన నేతల నియోజకవర్గాల్లో ఎన్ని సర్పంచ్ స్థానాలు గెలిచారని ప్రశ్నించారు. నేతల బలంలేకున్నా కూడా బీఆర్ఎస్ కార్యకర్తలు సర్పంచ్‌లను గెలిపించుకున్నారని చెప్పారు.

### క్షేత్ర స్థాయిలో పరిస్థితులు మారాయి..

అసెంబ్లీ ఎన్నికల నాటికి ఇప్పటికి పరిస్థితులు మారాయని కేటీఆర్ చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో ఎదురైన వ్యతిరేకతను ద ృష్టిలో పెట్టుకునే కాంగ్రెస్ సర్కారు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టడం లేదని విమర్శించారు. ఫైనాన్స్ కమిషన్ నిధుల కోసం.. అదికూడా తప్పనిసరి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెబుతోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# నవ కోలాహలం

మీరు మీ పుస్తకం గురించి రీల్ చేస్తారు. అది ఇన్‌స్టాలో ప్లే అవుతుంది. ఆ పుస్తకం మార్కెట్‌లోకి వచ్చేలోపు ఇన్‌స్టా ఇన్‌ఫ్లుయెన్సర్ ఒకడు ఆ పుస్తకాన్ని చూపుతూ, అందులో ఏముందో రివ్యూ చేస్తూ రీల్ చేస్తాడు. తళతళమనే కవర్‌పేజ్‌ను చూపుతూ అతడు ఆ పుస్తకం గురించి చెప్పాడంటే అతన్ని ఫాలో అవుతున్న వారందరికీ సమాచారం చేరినట్టే. ఈ రీల్స్/వీడియోల కింద అమెజాన్ లింకులు ఉంటాయి. రీల్ చూసి ఇంప్రెస్ అయ్యి అమెజాన్ లింక్ క్లిక్ చేశామంటే పుస్తకం మన ముంగిట్లో ఉన్నట్టే. అలా అమ్మకాలు సాగుతున్నాయి ఇప్పుడు. అలా అమ్ముతూ రాయల్టీ చెక్కులు పొందుతున్నారు నేటి యువ రచయితలు. యువతరం వలన, యువతరం చేత, యువతరం కొరకు సాగుతున్న రచనా చమత్క ృతి ఇది. 'తెలుగు కాపాడండి మొర్రో' అనేవాళ్లు ప్రతి కాలంలో ఉన్నట్టే ఈ కాలంలోనూ ఉన్నారు. ఈ కుయ్యో మొర్రోల వల్ల తెలుగు నిలబడదు. కుయ్యో మొర్రో అనకపోతే నశించిపోదు. ప్రతి ఊళ్లో ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు, ఊరవతల ఇంజనీరింగ్ కాలేజీ ఉన్న ఈ కాలంలో తెలుగు బాగా మాట్లాడుతూ, చదువుతూ, రాయాలన్న అభిలాష ఉన్న వందల మంది తెలుగు యువతీ యువకులను చూస్తే ఒక మాత ృభాష లేదా జీవభాష ఎలా పదేపదే పునరుత్థానం అవుతూ ఉంటుందా అని ఆశ్చర్యం వేస్తుంది. ఇప్పుడు జరుగుతున్న 'హైదరాబాద్ బుక్‌ఫెయిర్'లో 30 ఏళ్ల లోపు యువతీ యువకులు రాసిన కనీసం 100 తెలుగు పుస్తకాలు ఉన్నాయంటే నమ్ముతారా? ప్రతి సాయంత్రం వారు తూనీగ రెక్కలతో



అక్కడ వాలి, ఆటోగ్రాఫ్‌లు ఇవ్వడం చూస్తున్నారా? కథ, కవిత కాకుండా ఏకంగా మొదలట్టడమే నవల రాసేసి నవలా రచయితలుగా కాలు మీద కాలేసి కూచోవడం గమనిస్తున్నారా? తెలుగు భాషకు వీళు నవ ప్రచారకర్తలు. సాహిత్యానికి అనేక పార్శ్వాలు, లక్ష్యాలు ఉన్నాయి. సాహిత్యాన్ని ఎందుకు సాహిత్యం అంటామో, సాహిత్యం అనడానికి దానికి ఏం అర్హతలు ఉండాలో ప్రపంచవ్యాప్తంగా ప్రమాణాలు స్థిరపడి ఉన్నాయి. అలాగే వీటితో సంబంధం లేని కాలక్షేప సాహిత్యం ఎప్పుడూ చలామణీలో ఉంది. పాశ్చాత్య దేశాలలో ఈ కాలక్షేపాన్ని రాసి కోట్లు గడించినవారు ఉన్నట్టే... తెలుగులోనూ 'కమర్షియల్' నవలలు రాసి, నాటకీయ కల్పనలకు, కొద్దిపాటి తెలివి జోడించి, పామర పాఠకులే లక్ష్యంగా లక్షలు గడించి మేడలు కట్టుకుని స్థిరపడినవారు ఉన్నారు. అన్నిచోట్లా ఉన్నట్టే ఈ 'కమర్షియల్' రచయితలు, 'సీరియస్' రచయితలు ఒక వేదికపై కనిపించడం దుర్లభం. గత కాలపు 'కమర్షియల్' రచయితలకు తామేమి రాశారో, ఆ రచనల అంతస్థు ఏమిటో తెలుసు. అయితే ఇప్పటి ఈ యువ రచయితలు ఏమి రాస్తున్నట్టు? అవి కాలక్షేప రచనల కోవకు వస్తున్నాయా లేదా సాహితీ ప్రమాణాలకు నిలబడగలవా? కొన్ని రచనలు చేసి, సినిమా రంగాన్ని ఆకర్షించి ఆ రంగంలో స్థిరపడాలనుకునే రచయితలు వీరిలో ఉన్నారు. వారి దారి స్పష్టం. కేవలం అమ్మకాల ఆధారంగా డబ్బు సంపాదించాలనుకునేవారు ఉన్నారు. వారి దారీ స్పష్టం. అలా కాకుండా 'మంచి రచనలు' చేసి, సమకాలీన జీవనాలను ప్రతిబింబించి, సీరియస్ సాహిత్యకారులుగా ప్రయాణం సాగించాలనుకునేవారు

## అనారోగ్యంతో వీరభద్రేశ్వర ఆలయ మాజీ చైర్మన్ మృతి



**అక్షరవిజేత,రాయికోడ్:** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పంపాడ్ గ్రామానికి చెందిన మొగసరి సంగమేశ్వర్ పాటిల్ (వీరభద్రేశ్వర ఆలయ మాజీ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు) అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందడం జరిగింది,అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ వుండే సంగమేశ్వర్ పాటిల్ మృతిచెందడం బాధాకరమని మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు,ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యం

మైలారం దేవరంపల్లి గ్రామంలో త్రాగు నీటి సమస్య పరిష్కారం

మైలారం దేవరంపల్లి సర్పంచ్ కొమ్మని అనంతయ్య





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మండల పరిధిలోని మైలారం దేవరంపల్లి గ్రామంలో వేసవి కాలం దృష్టలొ ఉంచుకొని గ్రామంలో ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే వెంటనే చర్యలు తీసుకొని సమస్య పరిష్కరిస్తామని మైలార్ డెవరం పల్లి గ్రామ సర్పంచ్ కె. అనంతయ్య అన్నారు. 9వ వార్డులో బోర్ మోటార్ రిపేర్ అయిందని వార్డ్ సభ్యుడు ఎస్.అశోక్ ద్వారా తన దృష్టికి రాగానే వెంటనే బాగు చేయించి సమస్యను పరిష్కరించడం జరిగిందనీ ఆయన తెలిపారు. సర్పంచ్ వెంట 9వ వార్డు సభ్యులు ఎస్ అశోక్,గ్రామస్తులు రాములు.రాజక్ మియా, మజీద్ తదితరులు ఉన్నారు.

## ముందస్తుగా సర్పంచ్లను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు చర్య..!



**అక్షర విజేత: హహన్మకొండ/ :** నడికూడజి అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సర్పంచ్లను ముందస్తుగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటు చర్య అని మాజీ సర్పంచి తిప్పర్తి సాంబశివరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఈ చర్య రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ పాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన మాజీ గ్రామ పాలకులను నేరస్తుల్లా వ్యవహరించడం ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడి అని విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి, వాటికి సంబంధించిన బిల్లులు అడిగితే పోలీసు బలంతో గొంతు నొక్కడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరిపై అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య ప్రభుత్వ లక్షణం కాదని స్పష్టం చేశారు. వెంటనే ముందస్తుగా అరెస్ట్ చేసిన మాజీ సర్పంచుల రాయపర్తి సర్పంచ్ రావుల సరిత రాజి రెడ్డి, కామారెడ్డి సర్పంచ్ పల్లి బుచ్చి,రాజయ్య పోచారం సర్పంచ్ పెండ్ల బాపు రెడ్డి, విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ఈ అహంకార ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## చేవెళ్ల మున్సిపల్ కేంద్రం లోని హౌసింగ్ బోర్డుకాలనీలో ఆరు నెలలుగా బాగు చేయని మ్యానువల్

ప్రమాదకరంగా మారిన రోడ్డు

ఎన్ని సార్లు విన్నవించినా నిద్ర మత్తులో మున్సిపల్ అధికారులు

పైసలు ఇస్తే కానీ ముందుకు కదలని పనులు

అయోమయంలో కాలనీ వాసులు



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో మ్యానువల్ ను అసంపూర్తిగా పూర్తిచేసి దాని చుట్టూ గ్రానైట్ రాళ్లు పెట్టి గాలికి వదిలేశారు గత ఆరు నెలలుగా ఎన్నోసార్లు మున్సిపల్ కమిషనర్ గారికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు ప్రమాద కారంగా మారిన ఈ రోడ్డు గుండా నిత్యం వాహనాలు స్కూల్ బస్సులు నిత్యం వెళుతూ ఉంటాయని ఇంత చిన్న పనికి ఎందుకు అంత సమయం తీసుకుంటున్నారు అని అడిగితే దానికోసం ఇంజనీరు రావాలి దానికి ప్లాన్ చేయాలి దానికి డబ్బులు రిలీజ్ కావాలి అని కాకమ్మ కథలు చెబుతూనే ఉన్నాడు కాలనీలో ఇంటి పనులు మాత్రం ముక్కు పిండి వసూల్ చేస్తున్నారు ఒకవేళ పన్ను కట్టడం లేటు ఐతే అసలు పన్నుకు మిత్తి వేసి వసూలు చేస్తున్నారని వాపోయారు అతి త్వరలో ఈ మ్యానువల్ రోడ్డు పనులు సకాలంలో చేయకపోతే కాలనీ వాసులు అందరూ కలిసి మునిసిపల్ ఆఫీసును ముట్టడిస్తామని ఈ సందర్భంగా తెలిపారు

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణికి 75 ఫిర్యాదులు

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 75 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సుదీర్, ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి ( రెవెన్యూ )డి ఆర్ ఓ మంగి లాల్ , ఆర్ డి ఓ వాసు చంద్ర, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా లో అరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ పాటశాలలో చదివే విద్యార్ధి విద్యార్థులకు జిల్లా ఆరోగ్య వైద్య శాఖా అధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బి సి, ఎస్సి, అన్ని ప్రభుత్వ హాస్టల్స్, కే జి బి వి ల లో ఉండే విద్యార్థులు ఉచిత కంటి పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. కంటి సమస్యలు ఉన్న వారికీ సరి అయిన చికిత్స , కళ్ళ అద్దాలు, మందులు ఇవ్వడం జరుగుతుందని , ఫిబ్రవరి 15 వరకు ఈ పరీక్షలు నిర్వహించబడతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చైనీస్ మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గాలిపటాలు ఎగురావేయడానికి చైనిస్ మాంజా ను ఉపయోగించవద్దు అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపినారు. చైనీస్ మాంజా (నైలాన్/సింథటిక్ దారం) విక్రయించడం, నిల్వ చేయడం వాడటంపై ప్రభుత్వం నిషేధం విధించిందని, పర్యావరణానికి, పక్షులకు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న ఈ ప్రమాదకరమైన మాంజాను విక్రయించడం చట్టరీత్యా నేరమని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ దారం గాలిపటాలు ఎగురవేసే సమయంలో మెడకు లేదా శరీర భాగాలకు తగిలితే తీవ్రమైన గాయాలు కావడమే కాకుండా ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని, గతంలో ఇలాంటి ఘటనలు ఎన్నో చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు.జిల్లాలోని ఫ్యాన్సీ షాపులు, గాలిపటాల విక్రయ కేంద్రాలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని, ఎక్కడైనా నిషేధిత చైనీస్ మాంజా కనిపిస్తే వెంటనే వాటిని సీజ్ చేయడమే కాకుండా సంబంధిత విక్రేతలపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని అమె హెచ్చరించారు. కేవలం వ్యాపార లాభాల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని ఆమె వ్యాపారులకు సూచించారు. పర్యావరణ హితమైన, సురక్షితమైన నూలు (కాటన్) దారాలను మాత్రమే విక్రయించాలని కొనుగోలు చేయాలని ఎస్పీ కోరారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల ఇట్టి విషయం పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఎక్కడైనా ఎవరైనా రహస్యంగా చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డైల్ 100 కు సమాచారం అందించాలని ఎస్పీ జిల్లా ప్రజలను కోరారు.

## ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం





**అక్షర విజేత మెదక్ :** ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకం, నిల్వలు, రవాణా జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. మెదక్ జిల్లాలో ఎక్కడైనా ఇల్లీగల్ మైనింగ్ జరుగుతున్నట్టు తేలితే సంబంధిత వ్యక్తులతో పాటు నిర్లక్ష్యం చేసిన అధికారులపైనా కఠిన చర్యలు తప్పవని మెదక్ జిల్లా కలెక్టర్ తేల్చిచెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక కార్యాచరణను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమ మైనింగ్ ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ సీసీటీవీ కెమెరాల ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక తరలింపులు జరగకుండా పోలీస్ శాఖ సమన్వయంతో నిఘా మరింత బలోపేతం చేయాలని చెప్పారు. అవసరమైతే డ్రోన్ సర్వేల ద్వారా కూడా పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, టీఎస్ఎండిసి, ఫారెస్ట్, పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్న సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. వివిధ శాఖలకు అవసరమైన ఇసుక పరిమాణాన్ని స్పష్టంగా నిర్ధారించుకుని, అవసరానికి తగ్గట్టుగా ప్రొఫార్మా రూపంలో వివరాలు సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అవసరం లేని చోట అదనపు ఇసుక అనుమతులు తీసుకుని దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమంగా ఇసుక తవ్వకం వల్ల నదీ పరివాహక ప్రాంతాలకు, పర్యావరణానికి కలిగే నష్టాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇసుక మాఫియా చర్యలతో గ్రామీణ రహదారులు దెబ్బతింటున్నాయని, ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రతి మండల స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇసుక రవాణాపై రోజువారీ నివేదికలు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అక్రమ మైనింగ్పై ఫిర్యాదులు అందిన వెంటనే తక్షణ చర్యలు తీసుకుని వాహనాలను సీజ్ చేయాలని, కేసులు నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో చట్టవిరుద్ధ ఇసుక వ్యాపారానికి ఇకపై చోటు ఉండదని జిల్లా కలెక్టర్ చేసిన హెచ్చరికలు అక్రమ మైనింగ్ చేస్తున్న వర్గాల్లో గుబులు రేపుతున్నాయి. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ ఎల్లయ్య డిఆర్ఓ భుజంగరావు ఆర్డీవో రమాదేవి నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి డిఆర్డిఓ శ్రీనివాసరావు ఈడి మైండ్స్ సంజయ్ కుమార్ డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆరే లక్ష్మీనారాయణ మున్సిపల్ కమిషనర్లు రెవెన్యూ పోలీస్ అధికారులు పాల్గొన్నారు

## భూతాయి కే గ్రామ శివరంలో కాలువ పగిలిన సాగునీరు వృథా







తక్షణమే మరమ్మత్తులు

చేపట్టాలని రైతుల డిమాండ్.

**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన భూతాయి కే గ్రామ శివరంలో ఈ సంవత్సరం కురిసిన అధిక వర్షపాతం కారణంగా సాగునీటి కాలువ తీవ్రంగా దెబ్బతిన్నది. భారీగా ప్రవహించిన వర్షపు నీటికి కాలువ ఒకచోట పగిలిపోవడంతో, కాలువలోకి వచ్చే నీరు పొలాలకు చేరకుండా వృథాగా బయటకు వెళ్లిపోతున్న పరిస్థితి నెలకొంది. ఈ కాలువపై ఆధారపడి భూతాయి కే గ్రామంతో పాటు సమీప ప్రాంత రైతులు తమ పంటల సాగు కొనసాగిస్తున్నారు. అయితే కాలువ పగిలిన కారణంగా నీరు పొలాలకు అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాగునీరు సక్రమంగా అందకపోతే రబీ పంటలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల మాటల ప్రకారం, గత కొన్ని రోజులుగా కాలువ పగిలిన విషయాన్ని గ్రామపంచాయతీ అధికారులకు, సంబంధిత ఇరిగేషన్ అధికారులకు తెలియజేసినా ఇప్పటివరకు శాశ్వత మరమ్మత్తు పనులు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాత్కాలికంగా మట్టి వేసి అడ్డుకోవడం వల్ల ప్రయోజనం లేకుండా, మళ్లీ నీటి ప్రవాహంతో కాలువ తెరుచుకుంటోందని తెలిపారు. కాలువ ద్వారా వచ్చే నీరు వృథాగా పోవడంతో పాటు, కొన్నిచోట్ల పొలాలు నీటమునిగి పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం కూడా ఉందని రైతులు చెబుతున్నారు. వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న ఈ ప్రాంతంలో కాలువ సమస్య పరిష్కారం కాకపోతే రైతులు ఆర్థికంగా తీవ్ర నష్టాన్ని ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, కాలువను వెంటనే పరిశీలించి శాశ్వతంగా మరమ్మత్తులు చేయాలని, నీరు వృథాగా పోకుండా పటిష్టమైన కాంక్రీట్ నిర్మాణం చేపట్టాలని, ఇరిగేషన్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలువ మరమ్మత్తులు చేపట్టి రైతులకు న్యాయం చేయాలని గ్రామ రైతులు కోరుతున్నారు.

## కేసీఆర్ 'మెరుపు' పర్యటన



ఆశలపై నీళ్లు చల్లిన గులాబీ బాస్!

**అక్షరవిజేత,తరిగొప్పుల/ హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారనే వార్త గత కొద్దిరోజులుగా బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. గులాబీ దళపతి సభలోకి వస్తే, అధికార పక్షంపై పదునైన విమర్శలతో విరుచుకుపడతారని, పార్టీకి పూర్వ వైభవం తెచ్చేలా ప్రసంగం ఉంటుందని కార్యకర్తలు ఎంతో ఆశగా ఎదురుచూశారు. కానీ, సోమవారం నాటి ఆయన పర్యటన లి'మూడు నిమిషాల ముచ్చట'లిగా ముగియడంతో క్యాడర్లో తీవ్ర నిరాశ వ్యక్తమవుతోంది.

**హైప్ ఒకచోట.. వాస్తవం ఇంకోచోట**

కేసీఆర్ అసెంబ్లీకి వస్తున్నారన్న సమాచారంతో సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ హైప్ క్రియేట్ చేశారు. "సింహం వస్తోంది.. అసెంబ్లీ దద్దరిల్లాల్సిందే" అంటూ పోస్టులతో హోరెత్తించారు. సభ వెలుపల కూడా నేతలు, కార్యకర్తలు భారీగా మోహరించి తమ నేతకు స్వాగతం పలికారు. అయితే, లోపలికి వెళ్లిన కేసీఆర్ కనీసం సీటులో కూడా కూర్చోకుండా, కేవలం రిజిస్టర్పై సంతకం చేసి వెనుదిరగడం అందరినీ విస్మయానికి గురిచేసింది.

**మౌనమే సమాధానమా?**

ప్రజా సమస్యలపై గళం విప్పడానికి అసెంబ్లీ ఒక వేదిక. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ నుంచి కార్యకర్తలు ఆశిస్తున్నది కేవలం ఆయన ఉనికిని మాత్రమే కాదు, ఆయన గళాన్ని.

1. కేవలం 3 నిమిషాలు మాత్రమే సభలో ఉండటం.
2. సహచర ఎమ్మెల్యేలతో కూడా పెద్దగా మాట్లాడకపోవడం.
3. మీడియా వైపు కనీసం కన్నెత్తి చూడకుండా వెళ్ళిపోవడం.

ఈ పరిణామాలు క్షేత్రస్థాయి నేతల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అధినేత ముందుండి నడిపిస్తారని భావించిన ద్వితీయ శ్రేణి నాయకత్వానికి, ఈ 'సైలెంట్ ఎగ్జిట్' మింగుడు పడటం లేదు.

**నిరాశలో గులాబీ శ్రేణులు**

"సార్ వస్తే పార్టీలో జోష్ వస్తుందనుకున్నాం, కానీ ఇలా వచ్చి అలా వెళ్ళిపోతే ప్రత్యర్థి పార్టీలకు మనం అవకాశం ఇచ్చినట్టు అవుతుంది" అని ఒక బీఆర్ఎస్ కార్యకర్త ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో చర్చలు జరుగుతున్న వేళ, వ్యూహాత్మక మౌనం కంటే చురుకైన పాత్ర పోషించడమే పార్టీకి మేలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.రాజకీయాల్లో టైమింగ్ ముఖ్యం. కేసీఆర్ రాకపై జరిగిన హడావిడికి, ఆయన వెళ్ళిపోయిన తీరుకు పొంతన లేకపోవడంతో బీఆర్ఎస్ శిబిరంలో నిశ్శబ్దం ఆవరించింది. మరి ఈ మౌనం వెనుక ఏదైనా బలమైన వ్యూహం ఉందా లేక ఇది కేవలం ప్రాథమిక అవసరాల కోసమే చేసిన పర్యటనా? అనేది రానున్న రోజుల్లో తేలాల్సి ఉంది.

# పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి







ప్రజల సమస్యలను ఓపికగా విని తక్షణమే స్పందించాలి

ధరూర్ సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సోమవారం ధరూర్ సర్కిల్ పరిధిలోని ధరూర్, బంట్వారం, కోట్ పల్లి పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ స్టేషన్లలోని రికార్డులను, క్రైమ్ రిజిస్టర్లను, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలను పర్యవేక్షించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడుతూ కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా స్టేషన్‌లో ఎలాంటి ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకూడదని, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూరేలా చూడాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని తక్షణమే స్పందించాలని ఆదేశించారు. ప్రజలతో మమేకమై పనిచేస్తూ, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేలా ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధరూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రఘు రాములు, బట్వారం ఎస్ఐ పి. విమల,కోట్ పల్లి ఎస్ఐ శైలజ లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వార్షిక నివేదిక-2025 వెల్లడించిన పోలీస్ కమిషనర్ ఖమ్మం









పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం

తగ్గిన దోపిడీలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్, హత్యలు.

9శాతం పెరిగిన రికవరీ (2.45 కోట్ల రూపాయల విలువ గల చోరీ సొత్తు రికవరీ.)

సైబర్ నేరగాళ్లు దోచుకున్న 4.5 కోట్ల రూపాయలు బాధితుల ఖాతాలో జమ.మరో 1.5 కోట్ల రూపాయలు హెూల్డ్.

ప్రాసిక్యూషన్, పోలీస్ అధికారుల సమన్వయంతో పెరిగిన దోషులకు శిక్ష శాతం.11 కేసుల్లో జీవితఖైదు.

గంజాయి సేవించే వారిపై కేసులు నమోదు చేయడంతో గంజాయి సరఫరా కట్టడి.

స్వల్పంగా పెరిగిన రోడ్డు ప్రమాదాలు.928 ప్రమాదాలలో 332 మంది మృతి.

లోక్ ఆధాలాత్ ద్వారా 36,709 కేసుల పరిస్కారం.

ఈ ఏడాదిలో 9792 కేసులు నమోదు.

**అక్షర విజేత ఖమ్మం:** పోలీస్ యంత్రాంగం సమిష్టి కృషితో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాలు నియంత్రణలో వున్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ వార్షిక నివేదిక 2025 ను పోలీస్ కమిషనర్ వెల్లడించారు. సమర్థవంతమైన పోలీసింగ్‌తో ఈ ఏడాది దోపిడీలు, ఇంటి దొంగతనాలు, చైన్ స్నాచింగ్, హత్యలు, హత్యాయత్నాలు వంటి ప్రధాన నేరాలు గణనీయంగా తగ్గాయన్నారు. గత ఏడాదితో పోలిస్తే చోరీ సొత్తు రికవరీ 9 శాతం, నేరాలను ఛేదించడం 11 శాతం పెరిగిందన్నారు. సైబర్ నెరగాళ్లు దోచుకున్న సుమారు 4.5 కోట్ల నగదును భాదితుల అకౌంట్లలోకి తిరిగి జమా అయ్యేలా చేయడంతో పాటు మరో 1.5 కోట్ల రూపాయలు హెూల్డ్ చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. లోక్ ఆధాలాత్ ద్వారా 36,709 కేసుల పరిస్కారం లభించిందన్నారు. ప్రాసిక్యూషన్ అధికారులు, పోలీసుల సమన్వయంతో దోషులకు శిక్ష శాతం పెరిగిందన్నారు. ఈ ఏడాది జరిగిన 928 రోడ్డు ప్రమాదాలలో 332 మంది మృతి చెందారని, మరో 809 మంది గాయపడ్డారని తెలిపారు. గంజాయి సేవించే వారిపైన కేసులు నమోదు చేయడంతో గంజాయి సరఫరా కట్టడి చేశామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో నేరాల నియంత్రణకు విజుబుల్ పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని, నేరాలు జరిగే చోటుకు ఉన్నతాధికారులు పరిశీలనకు వెళ్లడం ద్వారా వాటి పరిష్కారంతో పాటు నేరాల కట్టడికి చర్యలు చేపట్టామన్నారు. పోలీస్ పెట్రోలింగ్, ఆకస్మిక వాహనాల తనిఖీ, కమ్యూనిటీ కాంటాక్టు కార్యక్రమాలు, ప్రజలతో సమన్వయం, ప్రధాన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టామన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో అధికారులు, సిబ్బందికి శిక్షణ నిప్పించడం ద్వారా ఫింగర్ ప్రింట్స్, ఇతర ఆధారాల సేకరణ ద్వారా చోరీ సొత్తును రికవరీ చేయడంలో గణనీయమైన పురోగతిని సాధించామన్నారు. చోరీ కేసుల్లో నిందితులను త్వరగా గుర్తించడం, వారి కదలికలపై నిఘా పెట్టడం, జైలు నుంచి విడుదలైన నేరస్థులపై నిఘా వేయడం ద్వారా ఘటనలను కట్టడి చేశామన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని, ప్రతి కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా బ్లాక్ స్పాట్ గా గుర్తించిన ప్రదేశాల్లో లోపాలను సరిదిద్ది సిగ్నల్ లైట్లు, బారికేడ్ల వినియోగం, రేడియం స్టిక్కర్లతో సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేశారు. విద్యా సంస్థల్లో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు, రామానుజం, ఏసీపీలు వసుంధర యాదవ్, రమణమూర్తి, తిరుపతిరెడ్డి, మహేష్, సర్వర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# గిర్జయి గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్ లకు సన్మానం



**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని గిర్జయి గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లను మండల కేంద్రంలోని ఎంఆర్ఓ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఎంఆర్ఓ, ఆర్ఐ (రెవెన్యూ ఇన్‌స్పెక్టర్) మరియు డిటీ (డిప్యూటీ తహసీల్దార్)లను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించినందుకు రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గిర్జయి గ్రామ సర్పంచ్ పెందుర్ అరవింద్, ఉప సర్పంచ్‌తో పాటు గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెందుర్ అరవింద్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా పనిచేస్తామని తెలిపారు. త్రాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్, పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. ఎంఆర్ఓ మాట్లాడుతూ నూతన ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. రెవెన్యూ శాఖ సహకారం ఎప్పటికీ గ్రామాభివృద్ధికి అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.

# జనవరి 4 న పెన్షనర్ల సదస్సు

డైరీ ఆవిష్కరణ, సీనియర్ పెన్షనర్లకు సన్మానం.




**అక్షర విజేత ఖమ్మం:-** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు గురించి చర్చించేదుకై జనవరి 4 న పెన్షనర్ల సదస్సు నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)రాష్ట్ర కార్యదర్శి వి మేరిఏసుపాదం, జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు. సోమవారం ఉదయం క ృషిభవన్ లొజిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అధ్యక్షతన జరిగిన కార్యనిర్వహకవర్గ సమావేశంలో మేరిఏసుపాదం మాట్లాడూతూ పెన్షనర్ల బకాయిలు చెల్లింపులు సకాలంలో చేయనందుకు పెన్షనర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లింపులు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జనవరి4 న జరిగే పెన్షనర్ల సదస్సులో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జాతీయ నాయకులు, రాష్ట్ర భాధ్యులు పాల్గొంటున్నారని, ఈ సదస్సు లో పెన్షనర్ల సమస్యలు చర్చిస్తామని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు. పెన్షనర్ల సదస్సు అనంతరం ఎస్జిపిఏటి 2026 డైరి ఆవిష్కరణ తో పాటు సీనియర్ పెన్షనర్లకు సన్మానం చేస్తామని పరిశపుల్లయ్య చెప్పారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్, ఆర్థిక కార్యదర్శి గుర్రాల శ్రీనివాసరావు, సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పెదమళ్ళసత్యనారాయణ,జల్లావెంకటేశ్వర్లు, బోజెడ్లక ృష?కుమారి, తాడిఅంజలి,బెల్లం రాధాక ృష? మూర్తి, పివిఆర్కేవిప్రసాదరావు, జిమధుకర్ రెడ్డి, కనపర్తి నాగప్రసాద్, చాపలమడుగు సుధాకర్ యంవెంకటరామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశంకు హాజరైన కలెక్టర్ కె. హైమావతి




**అక్షరవిజేత, సిద్దిపేట ప్రతినిధి:** డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యువత కి ఉద్యోగ ఉపాధి అందించడం కోసం పరిశ్రమలు స్థాపన ముఖ్యమైనదని. టీజీ - ఐ పాస్ లో వివిధ పరిశ్రమలు నెలకొల్పడానికి దరఖాస్తు పెట్టుకున్న అన్ని ఆయా డిపార్ట్మెంట్ వారిగా వెరిఫై చెయ్యాలని ఒకవేళ యూనిట్ నెలకొల్పడానికి సుముఖంగా లేనియెడల డిలీట్ చెయ్యాలని తెలిపారు. అలాగే అన్ని పరిశ్రమల్లో కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించాలనీ అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ లో ప్రతి డిపార్ట్మెంట్ వారిగా అన్ని శాఖల అధికారులు తనిఖీలు చెయ్యాలని ఆదేశించారు. ఎక్కువ మంది కూలీలు పని చేసే పరిశ్రమల్లో సేఫ్టీ మెథడ్స్ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఈ కమిటీలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణేష్ రామ్, ఎల్డిఎం హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పది సిమెంట్ బెంచిలను కొల్లారి గ్రామానికి అందజేసిన సోగల సుధాకర్

(మానవ సేవయే..మాధవ సేవా)





**అక్షర విజేత ఆదిలాబాద్ :**గుడిహత్నూర్, మండలంలోని, కొల్హారి, కోలారి గూడ (ఇన్కర్ గూడ) గ్రామాలకు సోగల సుధాకర్ ఆర్థిక సహకరంతో తల్లిదండ్రులు సోగల బుచ్చన్న, లక్ష్మిబాయి ల జ్ఞాపకార్థం 40,000 రూపాయల విలువైన 10 సిమెంట్ బెంచిలను కోల్హారి సర్పంచ్ అల్లూరి శివాజీ, ఉప సర్పంచ్ కిరణ్ లకు అందజేసి ఉదహరత చాటినాడు. సోగల సుధాకర్ మాట్లాడుతు తల్లిదండ్రులు దేవుళ్ళతో సమానం అని అన్నారు. వారి జ్ఞాపకార్థము నాలుబై వేల రూపాయల విలువైన సిమెంట్ బెంచిలను గ్రామ కూడలి లలో పెట్టించనాని అన్నారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థము మరిన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. గతంలో కూడా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, విద్యా సామాగ్రి అందజేమని అన్నారు. మా ఉన్నతమైన స్థాయికి, సేవ భావానికి తల్లిదండ్రులే కారణం అని అన్నారు. ఈ సేవ కార్యక్రమాలు మానసికంగా ఏంతో త ృప్తిని ఇస్తాయని అన్నారు.కార్యక్రమంలో భాగంగా కోల్హారి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబెర్స్ లను, కారోబార్, పంచాయతీ కార్యదర్శి లను ఘనంగా సన్మానం చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణ పంచాయతీ రాజ్ ఏ ఈ,జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటపర్తి ఊశన్న, మాజీ సర్పంచ్ సోగల లక్ష్మణ్, మార్కెటింగ్ రిటైర్డ్ గ్రేడ్ 1 కార్యదర్శి మధుకర్ కాంబ్లే, పంచాయతీ కార్యదర్శి అంజలి, అనితా, కారోబార్ మారుతీ, ముంచినిల లింగన్న, టెకుమెట్ల లింగన్న, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా (గాలిపటాలు )

విక్రయించిన వినియోగించిన చర్యలు: పోలీస్ కమిషనర్

పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం ఖమ్మం.




**అక్షర విజేత ఖమ్మం:-** పక్షులతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించిన, వినియోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది.ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# మాజీ మంత్రి హరీష్ రావు కలిసిన మాజీ మున్సిపల్ చైర్మన్



**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి:** సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ హైదరాబాద్ లోని కోకాపేటలో గల తననివాసంలోమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమయంలో ఆయన వెంట స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# వీరభద్రేశ్వర ఆలయ మాజీ చైర్మన్ అంత్యక్రియల్లో పాల్గొని పాడేమోసిన మాజీ ఎమ్మెల్యే





**అక్షరవిజేత,రాయికోడ్:** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పంపాడ్ గ్రామానికి చెందిన మొగసరి సంగమేశ్వర్ పాటిల్ (వీరభద్రేశ్వర ఆలయ మాజీ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు) అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న అందోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చంటిక్రాంతికిరణ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి,మఠం భిక్షపతి తదితరులు సంగమేశ్వర్ పాటిల్ మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు, అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని పాడేమోశారు.

# డ్రైనేజ్ మట్టితీత పనులను పరిశీలించిన కార్పొరేటర్

డాక్టర్ హేమ సామల



**అక్షరవిజేత సికింద్రాబాద్ :** మధుర నగర్ లోని సోమవారం డ్రైనేజీ మట్టితీత పనులను స్థానిక కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానికుల నుండి డ్రైనేజీ ఓవర్ ఫ్లో వస్తుందని ఆమె దృష్టికి తీసుకురాగా డ్రైనేజీ ఓవర్ ఫ్లో కాకుండా మట్టితీత పనులు చేపట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకి మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ నాయకులు జాకీర్,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

# క్రీడాకారులకు అండగా ఎమ్మెల్యే జిఎంఆర్..

జాతీయస్థాయి కోకో క్రీడలలో పాల్గొంటున్న

తెలంగాణ జూనియర్ జట్టుకు సొంత నిధులచే ట్రాక్ సూట్ల పంపిణీ





**పటాన్చెరు అక్షర విజేత :** క్రీడాకారులకు అండగా నిలుస్తూ క్రీడలపై తనకున్న మమకారాన్ని చాటుకుంటున్నారు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. త్వరలో కరా?టక రాజధాని బెంగళూరు కేంద్రంగా జరగనున్న జాతీయస్థాయి కోకో జూనియర్స్ పోటీలకు హాజరవుతున్న తెలంగాణ జట్టుకు లక్ష రూపాయలు సొంత నిధులచే 30 ట్రాక్ సూట్లను అందించారు. సోమవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులకు ట్రాక్ సూట్లను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోకో జూనియర్స్ జట్టులో ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల నుండి మెరుగైన ప్రదర్శనలతో జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడల అభివ ృద్ధికి ప్రణాళికాబద్ధంగా క ృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ క్రీడలకు కేంద్రంగా పటాన్చెరుని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కోకో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క ృష?మూర్తి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు హరి కిషన్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ఎస్సై విద్యా చరణ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్



**అక్షర విజేత ఖమ్మం:-** నేలకొండపల్లి మండలం భైరవుని పల్లి గ్రామానికి చెందిన కనక బండి నారాయణ యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం నాడు జరిగిన వారి దశదినకర్మ కార్యక్రమాల్లో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 1992-93 లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఏర్పడిన గొర్రెల సంఘాల నేపథ్యంలోనే మురళీక ృష? గొర్రెల పెంపకం దారుల సంఘం భైరవునిపల్లి ఏర్పడిందని, సంఘం ఏర్పాటుకు కనక బండి నారాయణ గారు చేసిన క ృషి మరువలేనిదని మల్లి బాబు యాదవ్ గుర్తు చేశారు. నేను చిన్నవాడిని అయినప్పటికీ ఇలాంటి పెద్దలంతా సహకరించడం వల్లనే ఆరోజున నేను జిల్లా అంతటా తిరిగి సంఘాల అభివ ృద్ధి కొరకు పాటుపడటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో కనక బండి వెంకటేశ్వర్లు కనక బండి రమేష్, రెడ్డి బోయిన సత్యనారాయణ, మల్లె బోయిన ఉపేందర్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, బుర్ర క ృష? మల్లెబోయిన శ్రీనివాస్, మన్నె కృష? తెలగొర్ల లింగస్వామి, రాసాల కనకయ్య, కనక బండి కనకరాజు, చంద్రకాని మధు నూక చిన్న నాగయ్య, మల్లె బోయిన గోవిందరావు, మరియు తదితర యాదవ బంధువులు మిత్రులు పాల్గొన్నారు.

## కంభంపాటి రామ్మోహన్ రావు మాతృమూర్తికి నివాళులర్పించిన ఖమ్మం టిడిపి నాయకులు





**అక్షర విజేత ఖమ్మం:-** తెలుగుదేశం పార్టీ తెలంగాణ అబ్జర్వర్ మాజీ రాజ్యసభ సభ్యులు కంభం పాటి రామ్ మోహన్ రావు మాత ృమూర్తి ఇటీవల మరణించిన సందర్భంగా వారి కర్మకాండలకు విజయవాడ గన్నవరం వారి స్వగ ృహానికి హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు పార్లమెంట్ ఆడ హక్కు కమిటీ సభ్యులు కేతినేని హరీష్ గుత్త సీతయ్య గుండె పిన్ని నాగేశ్వరరావు మందపల్లి కోటేశ్వరరావు తదితరులు కార్యక్రమానికి హాజరై ఆమె కి నివాళులర్పించడం జరిగింది.


## చైనా మాంజా విక్రయించినా వినియోగించినా జైలు శిక్ష తప్పనిసరి

### జిల్లా ఎస్పీ శబరీష్



**అక్షరవిజేత మహబూబాబాద్ :** జిల్లా పరిధిలో నిషేధిత చైనా మాంజా విక్రయం,వినియోగం పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శబరీష్ స్పష్టం చేశారు.సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో గాలిపటాల ఎగరవేతకు యువత సిద్ధమవుతున్న తరుణంలో,ప్రమాదకరమైన చైనా మాంజా వినియోగం పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.చైనా మాంజా సింథటిక్ దారం,గాజు పొడి కలిపిన దారం వినియోగం వల్ల పక్షుల మెడలు,రెక్కలు కోసుకుపోవడం,ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడటం,ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని ఎస్పీ తెలిపారు.ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారిన ఈ మాంజాను ఎవరైనా విక్రయించినా లేదా వినియోగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చైనా మాంజా విక్రయం లేదా వినియోగంలో పాల్గొన్నవారికి ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని,ఇది చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు.నిషేధిత మాంజా నిల్వలు,విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రజలు చైనా మాంజాను పూర్తిగా నివారించి,ప్రభుత్వ అనుమతితో ఉన్న కాటన్ దారాలతో మాత్రమే గాలిపటాలు ఎగరవేయాలని సూచించారు.ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్నట్లు లేదా వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

## కోయడ లక్ష్మి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్





**అక్షర విజేత ఖమ్మం:-** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని వరంగల్ క్రాస్ రోడ్డు 30 వ వార్డు కి చెందిన కోయడ లక్ష్మి భర్త మల్లయ్య(లేటు) నిన్న రాత్రి అనారోగ్య కారణం తో అకాల మరణం చెందారు. అట్టి విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ధ్వారా తెలుసుకొని వారి స్వగ ృహం వరంగల్ క్రాస్ రోడ్డు లెప్రసీ కాలనీ నందు మ ృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వారి ఆత్మ కి శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థించారు. అలాగే వారి కుటుంబాన్ని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. నిరుపేద కుటుంబం కావటం తో అత్యక్రియలు నిమిత్తం తన సొంత నిధుల నుండి 10,000/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు.అలాగే వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వెళలా అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ,ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కేసిరెడ్డి.సురేష్ రెడ్డి,భద్ర చారి, కాలనీ నాయకులు దాసరి ఇమాన్యూల్, దైదా జేమ్స్, అంతడప్పుల విజయ్, కాశిం, శాంతి కుమార్, దేవసహాయం తదితరులు పాల్గొన్నారు.

## అఖండ 2 అద్భుతమైన సినిమా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** ప్రతి ఒక్క హిందువు భారతీయుడు తప్పక చూడాల్సిన మూవీ ధర్మం దారి తప్పిన వాళ్లకు ఈ సినిమా ఓ గుణపాఠం. సనాతన ధర్మ రక్షణ అవసరాన్ని నొక్కి చెప్పిన సినిమా ఇలాంటి సినిమాలు భవిష్యత్తులో మరిన్ని రావాలి. ఇప్పటికైనా హిందూ ధర్మమనే గొడుగు కిందకు రావాలని కోరుతున్నా సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు నరేంద్రమోదీ. మోదీ పాలనలో కరోనా వ్యాక్సిన్ ను ప్రపంచానికి అందించగలిగాం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి. దర్శకుడు బోయపాటితో కలిసి అఖండ 2 సినిమాను వీక్షించిన కేంద్ర మంత్రి. ప్రతి ఒక్క హిందువుతోపాటు ప్రతీ భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా అఖండ 2 అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అని అన్నారు. ధర్మాన్ని దారి తప్పిన వాళ్లకు ఈ సినిమా ఓ గుణపాఠమని చెప్పారు. సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు నరేంద్రమోదీ ఈ దేశాన్ని పాలిస్తున్నారు కాబట్టే కరోనా వంటి మహమ్మారికి విరుగుడుగా వ్యాక్సిన్ ను కనుగొని ప్రపంచానికి అందించగలిగామని తెలిపారు. హైదరాబాద్ లోని బంజారాహిల్స్ ప్రసాద్ ల్యాబ్స్ లో ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీనుతో కలిసి అఖండ 2 తాండవం సినిమాను బండి సంజయ్ వీక్షించారు. బీజేప రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్, అధికార ప్రతినిధి జె.సంగప్పసహా పలువురు బీజేపీ రాష్ట్ర నాయకులు బండి సంజయ్ తో కలిసి ఈ సినిమాను చూశారు. సినిమా అనంతరం బోయపాటితో కలిసి బండి సంజయ్ ఏమన్నారంటే: అఖండ 2 సినిమా చూడటం చాలా సంతోషంగా ఉంది. సంచలనాలకు మారుపేరు బోయపాటి శ్రీను. సమాజానికి ఉపయోగపడే సినిమాలు తీస్తున్నారు. పరమేశ్వరుడు ఆవహించడంతో ఈ సినిమా చేసినట్లున్నారు. కమర్షియల్ హంగులకు అద్భుతమైన సందేశాన్ని ఇస్తూ తీసిన సినిమా. సనాతన ధర్మం గురించి సినిమా చేయాలంటే చాలా ధైర్యముండాలి. ఈ దేశంపైన, సనాతన ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలపై దాడులు జరుగుతున్నా తట్టుకుని నిలబడిదంటే, దానికి కారణం మనం నమ్ముకున్న సనాతన ధర్మమే. ఆ నిరంతర చరిత్రను అద్భుతంగా సినిమా అఖండ తాండవం. దేశ సరిహద్దులను సైనికులు రక్షిస్తే..ధర్మాన్ని సమాజం రక్షించుకోవాలి. అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉండటం కూడా తప్పే. అన్యాయాన్ని ఎదురించి సమాజాన్ని రక్షించేవాడే గొప్ప. సనాతన ధర్మం గొప్పతనం వినడం కంటే అఖండ తాండవం సినిమా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువుపై, భారతీయుడిపై ఉంది. మిగిలిన ఈ జీవితాన్ని ధర్మం, దేశం కోసం అర్పించాలనే సినిమా అఖండ. భారత్ ఎప్పటికీ ప్రపంచంలోనే శక్తివంతమైన దేశం. కోవిడ్ తరుణంలో ప్రపంచమంతా దిక్కులు చూస్తుంటే..సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు ఈ దేశాన్ని పాలిస్తున్న సందర్భంలో కోవిడ్ వస్తే,ఏ విధంగా ఎదుర్కొన్నారో, ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన ద్రుశ్యాలను మనం కళ్లారా చూశాం. అంతటి యోధుడు నరేంద్రుడు భారత్ ను పాలిస్తున్నాడు కాబట్టే వ్యాక్సిన్ ను అందించగలిగినం. సైంటిస్టులను ప్రోత్సహించినం. కరోనా వ్యాక్సిన్ అందించిన భారత్ బయోటెక్ హైదరాబాద్ లో ఉంది. మోదీ స్వయంగా ఇక్కడికి వచ్చి వ్యాక్సిన్ ను పరీక్షించాడు. అఖండ తాండవం సినిమాను ప్రతి హిందువు, భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా. బోయపాటి శ్రీనివాస్ దర్శకత్వంలో బాలక్రిష? అద్భుతంగా నటించారు. బాలయ్య సినిమాల కోసం విద్యార్థులు, కాలేజీలు, యువకులు బెట్టింగులు పెట్టి మరీ వెళుతున్నారు. ఎన్టీఆర్ రూపంలో బాలయ్యను చూస్తున్నాం. అఖండ సినిమాలో బాలయ్యను చూస్తే శివుడే మన ముందు కన్పించినట్లుంది. అఖండ సినిమాను లీనమై చూశాం. ఎక్కడా రాజీపడకుండా అఖండ 2 సినిమా చూసిన బోయపాటి శ్రీనుకు ప్రత్యేక అభినందనలు. ఈ సినిమాను అందరం ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. సనాతన ధర్మాన్ని కాపాడేలా మరిన్ని సినిమాలు రావాలి. ఈ దేశంలో అంతర్గతంగా జరుగుతున్న దాడులను, పరిస్థితులను ఆసరాగా చేసుకుని సినిమాలు తీసి ప్రజలను మేల్కోల్పాల్సిన అవసరం ఉంది. కొంత మంది ధర్మం విషయంలో దారి తప్పుతున్నారు. దేవుడు లేడు, హిందూ సనాతన ధర్మం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వారందరికీ అఖండ 2 సినిమా గుణపాఠం. అటు ఇటు దారి తప్పిన వాళ్లంతా హిందూ ధర్మమనే గొడుగు కిందకు రావాలని కోరుతున్నా.

## జాతీయ పురుషుల కమిషన్ బిల్లు 2025 ను వెంటనే ఆమోదించాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన న్యాయం, గౌరవంతో జీవించే హక్కును కల్పించింది. రాజ్యాంగ ఆత్మకు అనుగుణంగానే జాతీయ పురుషుల కమిషన్ బిల్లు 2025 ను వెంటనే ఆమోదించాల్సిన అవసరం ఉందని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు. రాజ్యాంగ బద్ధమైన ఆధారాలు ఆర్టికల్ 14-చట్టం ముందు సమానత్వం దేశంలోని ప్రతి పౌరుడికి చట్టం ముందు సమానత్వం ఉండాలని ఈ ఆర్టికల్ స్పష్టం చేస్తుంది. మహిళల కోసం ప్రత్యేక కమిషన్ ఉన్నట్లే, పురుషుల హక్కుల పరిరక్షణకు కమిషన్ ఏర్పాటు చేయడం సమానత్వ సూత్రానికి అనుగుణమే. ఆర్టికల్ 15-వివక్ష నిషేధం లింగ ఆధారంగా వివక్ష చూపకూడదని రాజ్యాంగం స్పష్టం చేసింది. పురుషుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం కూడా ఒక రకమైన వివక్షే.. అందుకే పురుషుల కోసం ప్రత్యేక చట్టబద్ధ వ్యవస్థ అవసరం. ఆర్టికల్ 19-స్వేఛ్చాోహక్కులు

**ప్రతి పౌరుడికి:**

స్వేఛగా జీవించే హక్కు గౌరవంతో సమాజంలో ఉండే హక్కు.. తప్పుడు కేసుల వల్ల పురుషుల స్వేఛాోదెబ్బతింటున్న పరిస్థితుల్లో, ఈ హక్కుల రక్షణ కోసం కమిషన్ అవసరం. ఆర్టికల్ 21-జీవన హక్కు జీవితం అంటే కేవలం శ్వాస తీసుకోవడం కాదు,గౌరవంతో, మానసిక శాంతితో జీవించే హక్కు కూడా ఇందులో భాగమే. పురుషుల మానసిక ఆరోగ్యం, ఆత్మహత్యల పెరుగుదల వంటి అంశాలు ఈ ఆర్టికల్ ఉల్లంఘనకు దారి తీస్తున్నాయి. ఆర్టికల్ 38-సామాజిక న్యాయం రాష్ట్రం సామాజిక, ఆర్థిక న్యాయం కల్పించే విధానాలు రూపొందించాలని రాజ్యాంగం ఆదేశిస్తుంది. జాతీయ పురుషుల కమిషన్ ద్వారా సామాజిక న్యాయ సమతుల్యత సాధ్యమవుతుంది. ఆర్టికల్ 39-సమాన న్యాయం పౌరులందరికీ సమాన న్యాయం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. లింగ నిరపేక్ష చట్టాల దిశగా అడుగు వేయాలంటే ఈ బిల్లు అవసరం. ప్రభుత్వానికి మా రాజ్యాంగబద్ధమైన విజ్ఞప్తి

**కేంద్ర ప్రభుత్వం:**

రాజ్యాంగ ఆర్టికల్స్ 14,15,19, 21,38,39లకు అనుగుణంగా జాతీయ పురుషుల కమిషన్ బిల్లు-2025 ను తక్షణమే పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలి. న్యాయం లింగ ఆధారంగా కాకుండా, రాజ్యాంగ ఆధారంగా అమలవ్వాలి. ఈ బిల్లు ఆమోదం పొందితే భారత న్యాయవ్యవస్థ మరింత బలో పేతమవుతుందని.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.



## జిల్లా ఎస్పీని కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు







### కాంగ్రెస్ నాయకుల్లాగ వ్యవహరిస్తున్న పోలీసులకు భవిష్యత్ లో వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం

### బి ఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ నాయకుల్లాగా వ్యవహరిస్తున్న పోలీసులకు భవిష్యత్తులో వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా నీ తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి బ ృందంతో మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ కలిశారు. సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులపైన వరుసగా జరుగుతున్న అక్రమాలను ఎస్పీ ద ృష్టికి తీసుకువెళ్లామని అన్నారు.సానుకూలంగా స్పందించిన ఎస్పీ ఎక్కడ తప్పు జరగకుండా చూసుకుంటామని, ఎవరైనా తప్పుగా వ్యవహరిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని తెలిపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపైన కేసులు పెట్టడం మానాలని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇలాంటివి జరగకుండా చూసుకున్నామని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూకబ్జాలకు పాల్పడుతున్న ఆధారాలు మా దగ్గర ఉన్నాయని అన్నారు. రాబోవు రోజుల్లో ఖచ్చితమైన సమయంలో ఆధారాలతో సహా అన్ని బయట పెడతామని కాంగ్రెస్ పార్టీ నాయకులకు హెచ్చరించారు. శివారెడ్డి పేట్ చెరువు కబ్జాకు గురి కాబోతుందన్న సమాచారం ఉందని త్వరలో శివారెడ్డి పెట్ చెరువును కూడా సందర్శిస్తామని అన్నారు. కబ్జా వెనుకాల ఎవరి హస్తాలున్నాయి అనేది ఆధారాలతో సహా బయట పెడతామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకటి గుర్తుంచుకోవాలి రాజకీయంలో స్నేహపూర్వక, సోదరభావాన్ని పెంపొందించుకొని ముందుకుసాగాలనీ హితవు పలికారు. కూడదు అని అతి చేస్తే భవిష్యత్తులో రాబోయేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే అని గుర్తుపెట్టుకోండనీ, రాబోయే రోజుల్లో వడ్డీతో సహా మీకు తిరిగి చెల్లిస్తామని ఘాటుగా స్పందించారు. కొంతమంది పోలీసులు కాంగ్రెస్ నాయకుల్లాగ వ్యవహరిస్తున్నారనీ,వారికి నేను హెచ్చరించేదొక్కటే భవిష్యత్తులో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని,అప్పుడు మీరు ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు అన్యాయం చేసిన వారిని బయటకు లాగి మరి వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

**అక్షరవిజేత మహబూబాబాద్ :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.సోమవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ కె అనిల్ కుమార్,అన్ని విభాగాల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని,లేనిపక్షంలో సంబంధిత విభాగాల కు పంపి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.సోమవారం వివిధ విభాగాలకు చెందిన మొత్తం86ప్రజావాణి దరఖాస్తులు వచ్చాయన్నారు.డోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన తోట బిందు తనకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరారు.మహబూబాబాద్ కు చెందిన ఏం రాజేష్,జిల్లాలో ఎస్సారెస్పీ కెనాల్,కాలువల ప్రక్కన ప్రభుత్వ భూములు కబ్జా గురి అవుతున్నాయని అట్టి భూములను సంరక్షించాలని దరఖాస్తు చేశారు,నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన తూళ్ళ సురేష్ తన తండ్రి పేరు మీద గల ఒక ఎకరం భూమిని అక్రమంగా టి రవి కుమార్ అను వ్యక్తి రిజిస్ట్రేషన్ చేసుకొని వారి తండ్రి పేరు మీద వచ్చిన ఇందిరమ్మ ఇల్లుని అట్టి స్థలంలో అక్రమంగా నిర్మించుకున్నందున అట్టి నిర్మాణాన్ని నిలుపాలని కోరారు.కేసముద్రం మండలం రంగాపురం గ్రామపంచాయతీ సింగిలాల్ తండాకు చెందిన దారావత్ బాల్ సింగ్ తనకున్న9ఎకరాలలో మొక్క జొన్న పంట వేసియున్నానని అందుకు సరిపడా యూరియా ఇప్పించాలని కోరారు.మహబూబాబాద్ పట్టణానికి చెందిన పోతుగంటి వెంకటేశ్వర్లు గుండ్రాతి మడుగు గ్రామ రెవెన్యు పరిధిలోని సర్వే నెంబర్లలో తనకున్న ఎకరం25గుంటలకు సర్వే కోసం రెవెన్యు అధికారికి పలు పర్యాయాలు దరఖాస్తు పెట్టుకున్న పట్టిచ్చుకోవట్లేదని అట్టి భూమిని సర్వే చేపించి ఇవ్వగలరని కోరారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జి.మరియన్న,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు,దేశి రామ్ నాయక్, శ్రీనివాసరావు, శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్, ఎల్డిఎం యాదగిరి, వెలోరే అధికారిని సబిత,గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్,జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్,మెప్మా ప్రాజెక్ట్ అధికారిని విజయ,పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, సివిల్ సప్లై క ృష?వేణి,డీఎస్ఓ రమేష్,అన్ని విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## డిప్యూటీ సీఎంఓను కలిసిన హెచ్ ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్

**అక్షర విజేత బెల్లంపల్లి :** మందమర్రి మండలం రామక ృషా?పూర్ ఏరియా హాస్పిటల్ లో డిప్యూటీ సీఎంఓ మధుకుమార్ ని హెచ్ఎంఎస్ ఏరియా నూతన వైస్ ప్రెసిడెంట్ బెడ్డల విజయ్ కుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంఓ ను శాలువాతో సన్మానించారు. విజయ్ మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రిలో కార్మికులకు నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, బెల్లంపల్లి రీజియన్ ఇంచార్జ్ వెల్ది సుదర్శన్, నాయకులు పుల్లూరి మహేష్, బిరుదుల ప్రదీప్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇంటి నెంబర్లు కేటాయించాలి కరెంట్ మీటర్లు బిగించాలి

**పువ్వాడ ఉదయ్ నగర్ వాసుల గోడు**

**వీర నారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో**

**జాయింట్ కలెక్టర్ కు వినతి.**





**అక్షర విజేత ఖమ్మం:** తమకు ఇంటి నెంబర్లను కేటాయించాలని అదేవిధంగా కరెంట్ మీటర్లు బిగించాలని రఘునాథపలెం మండలంలోని పువ్వాడ ఉదయ్ నగర్ వాసులు తమ గోడు వినిపించారు. వీరనరీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం జాయింట్ కలెక్టర్ శ్రీజకు వినతిపత్రం సమర్పించారు. పువ్వాడ ఉదయ నగర్ వాసులు వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి కు తమ గోడు వినిపించ గా, ఆమె జాయింట్ కలెక్టర్ శ్రీజకు వినతి పత్రాన్ని సమర్పించి , అనంతరం ఉపేంద్ర బాయి మాట్లాడారు. ఓర్సు రంగమ్మ కాసా బోయిన అలివేలు మంగమ్మ బత్తుల నాగేంద్ర భూక్య శ్రీకాంత్ భూక్య నాగేంద్ర తేనె యమునా అమరారపు సరోజిని కందునూరి రేణుక మునిగాల వనజ లకు ప్లాట్ల కి నెంబర్లు ఉన్నాయని , వీరంతా ఇల్లు కట్టుకుని గత పది సంవత్సరాలుగా నివసిస్తున్నారని తెలిపారు. వీరికి ఇంటి నెంబర్లు రాకపోవడం కొందరికి కరెంట్ మీటర్లు బిగించకపోవడం ఫలితంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు దక్కటం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి ఎన్నోసార్లు వెళ్లిన , విన్నతులు చేసిన పంచాయతీ కార్యదర్శి డబ్బులు డిమాండ్ చేస్తూ వీరికి ఇంటి నెంబర్లు కేటాయించడం లేదని ఆరోపించారు. డబ్బులు ఇచ్చినవారికి కేవలం ప్లాట్లు ఉండి ఎలాంటి ఇంటి నిర్మాణం లేకపోయినా వారికి మాత్రం ఇంటి నెంబర్ కేటాయిస్తున్నారని విమర్శించారు. ప్రస్తుత సర్పంచ్ సిద్దిక్ తాలూకు బంధువు సలీమా, మరో మహిళ జలగం రాజేశ్వరి లతోపాటు ఖమ్మంలో నివసించే వందనపు రత్నకుమారికి కూడా కేవలం ప్లాట్ కు ఇంటి నెంబరు కేటాయించారని తెలిపారు. తమకు ఓట్లు వేయలేదని కక్షతో సర్పంచ్ సిద్దిక్ ఇలా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు.అర్హులైన వారికి ఇంటి నెంబర్లు కేటాయించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో సదురు వందనపు రత్నకుమారి కు , పైన పేర్కొన్న లబ్ధిదారులతోపాటు కాకపోతే ప్రభుత్వ సర్వే నెంబర్ 192 లో 75 చదరపు గజముల ప్లాటు ఉందని , ఇంటి నిర్మాణం లేదని అయినప్పటికీ అసెస్మెంట్ నెంబర్ 601 , ఇంటి నెంబరు 4బి 155 కేటాయించారని పేర్కొన్నారు . ఇదంతా సర్పంచ్ , గ్రామ కార్యదర్శి మహేష్ లు కలిసి చేస్తున్నారని ఆరోపించారు. కొంతమంది లబ్ధిదారులకు జీవో 58 ప్రకారం క్రమబద్ధీకరించాల్సి ఉందని , వీరంతా దరఖాస్తులు సమర్పించుకున్నారని చెప్పారు. కాగా సదరు రత్నకుమారి తన లాయర్ ద్వారా 192 సర్వేలో ఇల్లు నిర్మించుకొని, గత పది సంవత్సరాల నుండి నివసిస్తున్న వారికి ఇది తన భూమిగా ప్రకటిస్తూ నోటీసులు పంపించిందని అన్నారు . గతంలోని ఇది ప్రభుత్వ భూమిగా స్పష్టం చేసిన అధికారులు ఈ అంశంపై స్పందించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ , గ్రామ కార్యదర్శి , వందనపు రత్నకుమారి ల పై చట్టపరమైన , శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు యమునా ,వనజ, నీలా ,నాగేంద్ర ,రంగమ్మ, అలివేలు, సుభద్ర ,సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించాలి







**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి సమావేశం**

**నిర్వహించిన అదనపు కలెక్టర్.**

**అక్షర విజేత ఖమ్మం:-** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు ద ృష్టి సారించాలని వాటిని విజయవంతం చేసేందుకు సహకరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లో బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ**

రెండవ త్రైమాసికం ముగిసే నాటికి ఖమ్మం జిల్లాలో ప్రాధాన్యత రంగం నందు నిర్దేశించుకున్న రుణ పంపిణీ లక్ష్యంలో 54.15 శాతం పూర్తి చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 97 కోట్ల రూపాయల విద్య రుణాలు అందించాలని లక్ష్యం పెట్టుకున్నప్పటికీ ఇప్పటి వరకు కేవలం 14.31 కోట్ల రూపాయలు మాత్రమే అందజేయడం జరిగిందని, యువతకు, విద్యార్థులకు విద్య రుణాల పట్ల అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. పంట రుణాల పంపిణీలో బ్యాంకర్లు మంచి పురోగతి సాధించారని, వ్యవసాయ ఇన్ ఫ్రా రుణాలకు సంబంధించి కేవలం 19 శాతం మాత్రమే పంపిణీ చేయడానికి గల కారణాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ ఇన్ ఫ్రా పెంపుదలకు బ్యాంకులు ఎటువంటి రుణాలు మంజూరు చేస్తాయి, వాటిని ఎలా రైతులు వినియోగించుకోవాలో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. ఎం.ఎస్.ఎం.ఈ. లకు 2025-26 లో 2968 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా సెప్టెంబర్ చివరి నాటికి 1503 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. 9 వేల 113 స్వశక్తి సంఘాలకు 994 కోట్ల 48 లక్షలు బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం రవి ప్రసాద్, ఈడి. ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, బ్యాంకు అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం ఆనందంగా మొదలవ్వాలి నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదు కాగజ్ నగర్ డి.ఎస్.పి వాహిదుద్దీన్

**వేడుకల పేరుతో ప్రజా**

**జీవనానికి భంగం కలిగిస్తే ఉపేక్షించం**

**కాగజ్ నగర్ డివిజన్ వ్యాప్తంగా పటిష్ట పోలీస్**

**బందోబస్త్, పెట్రోలింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం పక్కా కార్యాచరణతో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు కాగజనగర్ డీఎస్పీ వాహిదుద్దీన్ తెలిపారు పిల్లలు పెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలి గానీ నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదు అని పేర్కొన్నారు నూతన సంవత్సర వేడుకల ద ృష్ట్యా డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండిన పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్‌తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు పోలీసుల అనుమతి లేకుండా ఎక్కడా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు

**పోలీసుల సూచనలు నిబంధనలు....**

1. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు ప్రజ జీవనానికి భంగం కలిగించే విదంగా ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటా0
2. టపాసులు మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజే లు నిషేధం వినియోగిస్తే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం
3. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది
4. ఇల్లు ప్రవేట్ ఆస్తులపై వీధి దీపాల పై రాళ్లు వేయడం అద్దాలను పగలగొట్టడం మహిళలను ఇబ్బంది పెట్టిన అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం
5. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్ త్రిబుల్ రైడింగ్ సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం
6. న్యూ ఇయర్ వేడుకలలో నిషేధిత డ్రగ్స్ గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది
7. మద్యం దుకాణాలను నిరీ?త సమయంలో క్లోజ్ చేయాలి మైనర్లకు మద్యం అమ్మకూడదు
8. బహిరంగ ప్రదేశాల్లో ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం
9. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం
10. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి

పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన ఉల్లంఘించినట్లుగా ప్రజల ద ృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని శాంతి భద్రతల పరిరక్షణ ద ృష్ట్యా పోలీస్ శాఖ కు ప్రజలు సహకరించాలని కోరారు 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

# అనురాగ్ యూనివర్సిటీ తో సూర్తీ ఆర్గనైజేషన్ అవగాహన ఒప్పందం

**సూర్తీ ఆర్గనైజన్ వ్యవస్థాపకుడు కుంటోళ యాదయ్య**





**అక్షర విజేత మహేశ్వరం :** అనురాగ్ యూనివర్సిటీ సామాజిక శ్రేయస్సు కోసం స్వఛ్ఛంద సంస్థల పరస్పర సహకార సంబంధాలతో ముందుకు సాగుతుందని యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ వి.విజయ్ కుమార్ అన్నారు. ఘట్కేసర్ సర్కిల్ పరిధి వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ తో సూర్తీ ఆర్గనైజేషన్ పరస్పర అవగాహన ఒప్పంద పత్రాలను ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య, డీన్ డాక్టర్ వి. విజయ్ కుమార్ లు సోమవారం మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్తీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న శాస్త్రీయ ఆలోచనతో.. సామాజిక... మార్పు కోసం మనం కార్యక్రమం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలలో అనురాగ్ యూనివర్సిటీ భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. స్వఛ్ఛంద సంస్థలు సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల పరిష్కారం దిశగా క ృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనురాగ్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ . మల్లేష్, ప్రొఫెసర్ డి. నరేందర్ సింగ్, ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి కంది సత్యనారాయణ, సభ్యులు పరుశురాం, కె. సాయి సూరజ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేకుండా పూర్తి స్థాయిలో చర్యలు

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీమ్ జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా కొరత లేకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు 2025- 26 యాసంగి సీజన్ లో 50 వేల 216 ఎకరాల సాగు విస్తీర?o కొరకు 88 వేల 120 బస్తాలలో 3 వేల 965 మెట్రిక్ టన్నుల యూరియా కావలసి ఉండగా 90 వేల 968 బస్తాలలో 4 వేల 94 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు జిల్లాలోని డీలర్లు సహకార సంఘాలు మార్క్ ఫెడ్ గోదాములలో యూరియా నిల్వ ఉందని, జిల్లాలో సాగుకు అనుగుణంగా ప్రతిరోజు రైతులకు యూరియా పంపిణీ కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి యూరియా పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు రైతుల సౌకర్యం కోసం విక్రయ కేంద్రాల వద్ద షామియానా త్రాగునీటి సౌకర్యాలను కల్పించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి విక్రయ కేంద్రంలో కనీసం 3 కౌంటర్లు ఏర్పాటు చేసే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు పట్టాదారు పాసుపుస్తకాల ఆధారంగా ఈ పాస్ మిషన్ ద్వారా యూరియాను రైతులకు అందజేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు

# మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వారి సతీమణి

**వసంత లక్ష్మి కిజన్మదిన శుభాకాంక్షలు**

**బీఆర్ఎస్ ఖమ్మం నగర పార్టీ తరపున పగడాల నాగరాజు.**




**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం నియోజకవర్గంలో పువ్వాడ అజయ్ కుమార్ రెండు సార్లు ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించడంలోఆయనకు అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు, నాయకులకుప్రత్యక్షంగా%--%పరోక్షంగా నిరంతర సహకారం అందించిన వ్యక్తి పువ్వాడ వసంత లక్ష్మి . ప్రజలతో మమేకమై,ఎన్నికల సమయంలోనూ, కష్టకాలంలోనూ అజయ్ గారికి బలమైన వెన్నుదన్నుగా నిలిచి ఆ విజయాలకు మౌన ప్రేరణగా నిలిచిన వారి సేవలుప్రశంసనీయం. ఈ జన్మదిన సందర్భంగా వారు ఆయురారోగ్యాలతో, కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో ఇంకా ఎన్నో జన్మదినాలు జరుపుకోవాలని మనసూార్తిగా ఆకాంక్షిస్తున్నాము.

# శ్రీశ్రీశ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో ఉచిత అన్నప్రసాదం



**అక్షర విజేత దేవరకద్ర : -** శ్రీశ్రీశ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవాలయంలో ఉచిత అన్న ప్రసాద కార్యక్రమంలో దేవరకద్ర పట్టణానికి చెందిన రేణిగుంట్ల శ్రీనివాస్ ధర్మపత్ని ఉషారాణి, రేణిగుంట్ల ప్రణయ్ ధర్మపత్ని రవళి, రేణిగుంట్ల వినయ్ ధర్మపత్ని ప్రత్యూష, ఆలంపల్లి అనసూయమ్మ, ఆలంపల్లి రమేష్, రమేష్ ధర్మపత్ని అనూష, కళ్యాణ్, ధర్మపత్ని జయ, దంపతులు సోమవారం అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఈ అన్నప్రసాద కార్యక్రమంలో కమిటీ చైర్మన్ బిస్ నరసింహారెడ్డి, ఆలయ అర్చకులు నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు, ఈఓ కోమల్, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# బుక్, పెన్, పెన్సిల్ లతో నూతన సంవత్సర శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**బోకేలు, శాలువాలకు బదులుగా నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ తీసుకుని రావాలి.**



**అక్షర విజేత ఖమ్మం :** బుక్స్, పెన్స్, పెన్సిల్స్ లతో నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కు 2026 నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, ఇతర ప్రజా ప్రతినిధులు ప్రజలు బోకేలు, శాలువాలకు బదులుగా నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మాజీ సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు హౌజ్ అరెస్ట్ విడుదల....



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల నడుమ మాజీ సర్పంచ్‌ల డిమాండ్లు మరోసారి హాట్‌టాపిక్‌గా మారాయి పెండింగ్ బిల్లులపై తమ గొంతు వినిపించేందుకు అసెంబ్లీ ముట్టడి చేపట్టాలని జిల్లా వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లు సిద్ధపడుతున్నారన్న సమాచారం నేపథ్యంలో తిర్యాణి పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలకు దిగారు గడలపల్లి మాజీ సర్పంచ్ సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి గుణవంత్‌రావును సోమవారం ఉదయం పోలీస్ లు హౌజ్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి అనంతరం విడుదల చేశారు. అసెంబ్లీ సమావేశాలు ప్రశాంతంగా సాగాలన్న ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్టు పోలీసుల వర్గాలు చెబుతున్నాయి అయితే తమ నిజమైన సమస్యలపై ప్రభుత్వం స్పందించకుండా నిరసనలను అణచివేయాలని చూస్తోందని గుణవంత్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు పెండింగ్ బిల్లులు ఇచ్చే బదులు మా ఆవేదన వెలిబుచ్చే హక్కును కట్టడి చేస్తున్నారని పోలీసులను ఉపయోగించి మా ఉద్యమాన్ని ఆపాలని ప్రభుత్వం చూడడం తగదని గుణవంత్‌రావు మండిపడ్డారు ఉద్యమాన్ని అడ్డుకునే చర్యలపై జిల్లాలోని ఇతర మాజీ సర్పంచ్‌లు కూడా అసంత ృప్తి వ్యక్తం చేస్తున్నారు ఈ పరిణామాలతో అసెంబ్లీ అంచులకు ముందు ఉద్రిక్తతలు నెలకొనే అవకాశం ఉన్నట్లు సమాచారం

# దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘ సమావేశం



**అక్షరవిజేత, దేవరకొండ :** స్థానిక కోదండ రామాలయం నందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సురభి క ృష?మూర్తి మాట్లాడుతూ త్వరితగతిన సంఘ భవనాన్ని నిర్మించి మా కోరిక నెరవేర్చాలని కోరారు కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కుర్మేటి రవి ప్రసాద్ మాట్లాడుతూ బ్రాహ్మణ బంధువులకు చిన్నచిన్న కార్యక్రమాలు చేయించుకోవడానికి ఎక్కడ స్థలం లేనందున భవన నిర్మాణం గనక జరిగినట్లయితే అందులో కార్యక్రమాలు చేసుకునే అవకాశం ఉంది కనుక త్వరితగతిన భవనం నిర్మించాలని కోరారు సంఘం కన్వీనర్ కుర్మేటి వంశీ క ృష? శర్మ మాట్లాడుతూ తప్పనిసరిగా శాసనసభ్యుల ద్వారా భవన నిర్మాణానికి సహకరిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ శర్మ కార్య నిర్వాహక అధ్యక్షులు గారపాటి భాస్కర్ శర్మ ఉపాధ్యక్షులు బహుగానం చంద్రశేఖర్ శర్మ మీడియా కార్యదర్శి గాదె గిరిధర్ రావు సహాయ కార్యదర్శి గంప ప్రవీణ్ కుమార్ కార్యవర్గ సభ్యులు సురభి ప్రభాకర్ శర్మ వెంకట్రావు నర హరి రావు సమన్వయకర్త వైద్యుల క ృష?మూర్తి తదితరులు పాల్గొన్నారు

### ఎంపీడీవో ను మర్యాదపూర్వకంగా

## కలిసిన సర్పంచ్ దంపతులు



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండలం ఎంపీడీవో ఎల్ భాస్కర్ ను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో గణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం సర్పంచ్ రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో తమకు సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధిలో కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, సేవలు అందించేందుకు తన వంతుగా సహకరిస్తానని అన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశంతో కౌకుంట్ల నూతన జిపి భవనం పనులకి శంకుస్థాపన





**కోకుంట్ల మండల సర్పంచ్ నరేష్ కుమార్ :** అక్షర విజేత దేవరకద్ర : - దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ భవనంకు శంకుస్థాపన చేశారు. దేవరకద్ర నియోజకవర్గం లోని కౌకుంట్ల మండల కేంద్రంలో గ్రామంలో ప్రజలకు మెరుగైన పాలన, సౌకర్యాల కల్పనే లక్ష్యంగా దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశం మేరకు సోమవారం నూతన గ్రామపంచాయతీ భవనం పనులకు సర్పంచ్ నరేష్ కుమార్, ఉప సర్పంచ్ లక్ష్మీ కాంతారావు, శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు. గ్రామ పరిపాలన మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువగా ఉండేలా ఈ నూతన భవనం ఉపయోగపడనుందని సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీకాంత్ రావ్, మాజీ సర్పంచ్ సప్నకిషన్ రావ్, ఎంపీడీవో శివకుమార్, పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ రాజ్ ఏఈ, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం వేడుకలకు పోలీసుల ఆంక్షలు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ డివిజన్ పరిధిలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పటిష్ట పోలీస్ బందోబస్తు, నిరంతర పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ వాహిదుద్దీన్ తెలిపారు. డిసెంబర్ 31 సాయంత్రం 6 గంటల నుంచి పోలీసులు అప్రమత్తంగా ఉంటారని, అనుమతి లేకుండా వేడుకలు నిర్వహించరాదని, డీజేలు, అధిక శబ్దాలు, ర్యాష్ డ్రైవింగ్, మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని హెచ్చరించారు. నిషేధిత మత్తు పదార్థాలు, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు పోలీసులకు సహకరించి శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలని కోరారు.

### అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో 44వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికను ఆవిష్కరణ





**అక్షరవిజేత, దేవరకొండ :** ఏబీవీపీ దేవరకొండ నగర కార్యదర్శి పగిళ్ల విక్రమ్ మాట్లాడుతూ నిరంతర ఉద్యమాలతో విద్యార్థుల సమస్యలపై గళమెత్తుతున్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని అన్నారు.జనవరి 3,4,5 తేదీలలో శంషాబాద్ లో రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ మహాసభల్లో దాదాపు 800మంది విద్యార్థి నాయకులు, ప్రొఫెసర్లు, ప్రముఖులు, రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థి నాయకులు హాజరవుతారని తెలిపారు. విద్యారంగ సమస్యలపైన, విద్యారంగస్థితి, రాష్ట్ర సమస్యలు, పర్యావరణ పరిరక్షణ, డ్రగ్స్ మహమ్మారి నిర్మూలన తదితర అంశాలపై తీర్మాణాలు చేయనున్నట్లు ప్రకటించారు. జిల్లాలోని విద్యార్థి నాయకులు మహాసభలకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్, నగర సంయుక్త కార్యదర్శి యలమల హేమ సుందర్, శంకర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మేరా యువభారత్ క్రీడా పోటీలు



క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతుల ప్రధానం







**అక్షర విజేత, గణపురం:** గణపురం మండలం కేంద్ర ప్రభుత్వం మేరా యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపురం, మొగుళ్లపల్లి, మలహర్రావు మండలాల బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కి 15 నుంచి 29 సంవత్సరాల యువతి, యువకులు ఆయా మండలాల యువజన సంఘాలు తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాల లో రెండు రోజుల క్రీడా పోటీలు నిర్వహించి విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రజిత హాజరైవిద్యార్థిని విద్యార్థులకు క్రీడలు ఆడడం వల్ల మేధాశక్తిని పెంచుకోవడం మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడంఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని తెలియజేస్తూ ఈ క్రీడల్లోగెలుపొందిన క్రీడాకారులకు కబడ్డీ బాయ్స్ , గణపురం క్రీడాకారులు ప్రధమ బహుమతి గెలుపొందారు.టగ్ ఆఫర్ తెలంగాణ మోడల్ జూనియర్ కాలేజ,అథ్లెటిక్స్, బ్యాట్మింటన్ ప్రధమ బహుమతి గణపురం యువజన సంఘం క్రీడాకారులు గెలుపొందారు. రన్నింగ్ పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్, మెడల్స్ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాల నుండి పీడీలు సరిత, సాంబరాజు, గఫూర్, మమత,రమేష్ మేరా యువభారత్ వాలంటీర్ వెల్దండ సురేష్ విద్యార్థిని, విద్యార్థులు క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

## ఆశా వర్కర్ల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం



ఆశా వర్కర్ల యూనియన్ మండలఅధ్యక్షురాలు, కార్యదర్శి సొల్లు శాంత, తడుకపెల్లి అరుణ

**అక్షర విజేత ఇల్లంతకుంట:** ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా ప్రభుత్వ ఆరోగ్య శాఖలో అనునిత్యం పనిచేస్తున్న ఆశా వర్కర్లను అవస్థలు పెట్టడం కాదు వారి సమస్యలను పరిష్కరించండి. ఆశా వర్కర్లకు సంబంధించి సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి చలో హైదరాబాద్ , అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం లేనప్పటికీ సోమవారం నుండి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అవుతున్నందున ఆశాలు చలో అసెంబ్లీకి వెళుతున్నారనే తప్పుడు సమాచారంతో జిల్లాలో ఆశాలను అవస్థలకు గురి చేస్తున్న పోలీసులు,పైనుండి ఆదేశాలు వచ్చాయనే పేరుతో నిన్నటి నుండి నుండే మండలంలోని పోలీస్ స్టేషన్ల నుండి ఆశా వర్కర్లకు ఫోన్లు చేసిన , ఇండ్ల వద్దకు వెళ్లిన సందర్భంగా రేపు ఎలాంటి కార్యక్రమాలు లేవని చెప్పినప్పటికీ వినకుండా ఇబ్బందులకు గురిచేయడం కొంతమంది ఆశాలను ఆదివారం సాయంత్రం పోలీస్ స్టేషన్ కు కూడా తీసుకొచ్చి సంతకాలు పెట్టించుకుని సోమవారం ఉదయం కూడా అందరూ పోలీస్ స్టేషన్లకు వచ్చి సంతకాలు పెట్టాలని ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం , అధికారులు వెంటనే స్పందించి ఆశాలను ఇబ్బందులకు గురి చేయడం మానుకోవాలని ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు సొల్లు శాంత, కార్యదర్శి తడుకపెల్లి అరుణ మరియు సావనపెల్లి లక్ష్మీ, మంజులు, లక్ష్మీ, శ్యామల, పద్మ, మమత, భారతి,వివిధ గ్రామాల ఆశావర్కర్లు ఉన్నారు.

## దగడపల్లి గ్రామ నూతన సర్పంచ్ కు ఘన సన్మానం

**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని చిన్నదగడ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా గెలుపొందిన కొమ్ము గంగాధర్ సునీత లకు ప్రజలు ఉద్యోగాల రీత్యా హైదరాబాద్ లో ఉంటున్న దగడపల్లి కుటుంబాల ఆధ్వర్యంలో దగడపల్లి గ్రామం నూతన సర్పంచ్ కొమ్ము గంగాధర్ సునీత దంపతుల కు సన్మాన కార్యక్రమం బోరబండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు భారీ కేక్ ను కట్ చేశారు. దంపతులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, ప్రత్యేక అభినందనలు తెలియాజేశారు. సర్పంచ్ కు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్, రామాభాయి అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే దంపతుల ఫోటోల ఫ్రేమ్ లను గిఫ్ట్ గా ఇచ్చారు. సర్పంచ్ గా కొమ్ము గంగాధర్ గెలిచిన తీరును, ఆయన దగడపల్లికి చేసిన సేవను , ఆయన తో నిలబడిన ఓటర్ల అందరి మనసు గురించి చాలా గొప్పగా చెప్పారు. సర్పంచ్ తన కుటుంబం తో హైద్రాబాద్ కు వచ్చి



కుటుంబాల తో ఒక రోజు మీతో గడిపినందుకు మేము చాలా సంతోషిస్తున్నాం అని ఆయన అన్నారు.సర్పంచ్ గ్రామానికి మరింత



సేవ చేయాలని సర్పంచ్ గా గెలిపించినందుకు కొమ్ము గంగాధర్ దంపతులు కూడా దగడపల్లి ప్రజలకు, ఓటర్లకు, తన వెంట నడిచిన ప్రతి ఒక్కరికీ, తనకు అండగా నిలబడిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.

## వైకుంఠ ఏకాదశికి ముస్తాబైన దస్తగిరి వెంకటేశ్వర దేవాలయం

### భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు

**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ సమీపంలోని దస్తగిరి పేట లో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. నేడు ఏకాదశి ఎంతో విశిష్ట దాయి ఉంది శ్రీ మహా విష?వు ముక్కోటి దేవతలతో కలిసి భక్తుని దర్శనం ఇస్తారని పురాణాలు చెబుతున్నాయి వైకుంఠ ఏకాదశి రోజు ఉత్తర ద్వారం గూడా శ్రీ శ్రీవారిని దర్శించుకుంటే చేసిన పాపాలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు. అంతటి విశిష్టత కలిగిన వైకుంఠ ఏకాదశి కోసం నేడు తాండూరు మండలం అంతారం అనుబంధ గ్రామం దస్తగిరి(చంద్రగిరి)పేట్లో వెలసిన శ్రీదేవి, భూదేవి, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాట్లు చేశారు. ప్రతి యేడాది మాదిరిగానే



దేవాలయంలో భక్తులకు ఉత్తరద్వారా దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. అదేవిధంగా వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని దేవాలయంలో స్వామి వార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉదయం 4-30లకు స్వామి వార్లకు మేలుకొలుపు 5 గంటల నుంచి ఉత్తర ద్వారా దర్శనంకు ఏర్పాట్లు చేశారు. దీంతో పాటు 31న ముక్కోటి ద్వాదశి కూడా నిర్వహిస్తున్నారు. అదేరోజు ఉదయం 4-30గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ప్రత్యేక పూజా, తీర్థ ప్రసాద వితరణలు చేయడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త, అర్చకులు, కమిటి సభ్యులు తెలిపారు.

## సబితా ఇంద్రారెడ్డి మంత్రిగా ఎమ్మెల్యేగా ఉండి గ్రామాని అభివృద్ధి చేసింది ఏమీ లేదు

### సిరిగిరి పురం గ్రామ శాఖ అధ్యక్షుడు చిట్టి మల్లేష్, మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గణేష్,

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం సిరిగిరి పురం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ సబితా ఇంద్రారెడ్డి గత 15 సంవత్సరాలగా మా సిరిగిరి పురం గ్రామానికి పెద్దగా అభివృద్ధి కార్యక్రమాలు ఏమీ లేవు అంటూ ఎమ్మెల్యేగా మంత్రిగా పదవి బాధ్యతలు చేసిన. ప్రస్తుతం మహేశ్వరం ఎమ్మెల్యేగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి హయంలో మా సిరిగిరి పురం గ్రామానికి ఒక బి టి రోడ్డు నిర్మించిన పాపను పోలేదని పైగా గ్రామంలో కొన్ని కాలనీలలో సిసి రోడ్డు నిర్మించలేదని. కేవలం రాజకీయ ప్రయోజనం కోసం గ్రామంలో కులాల మధ్యన విభేదాలు చూపించి గ్రామంలో ఉద్రేకతలకు ప్రయత్నం చేస్తుంది తప్ప గ్రామానికి ఆమె చేసిన అభివృద్ధి పనులు ఏమీ లేవు చేసిన అభివృద్ధి పనులు ఏమిటో చూపించాలని సిరిగిరి పురం గ్రామం కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు గత శాసనసభ ఎన్నికల్లో మహేశ్వరం మండలాన్ని సిరిగిరి పురం గ్రామాన్ని సింగపూర్ గా చేస్తానని చెప్పడం జరిగింది ఇది సిగ్గుచేటని ఇంకా అధికారంలో లేకున్నా మీరే అధికారంలో ఉన్నామని తప్పుడు వాగ్దానాలు చేస్తూ ప్రజలకు మభ్యపెడుతూ మోసం చేస్తుంది సబితా ఇంద్ర రెడ్డి తక్షణమే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని సిరిగిరి పురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాల్ చేశారు. ఇంకా కొంతమంది బి ఆర్ఎస్ నాయకులమని భూ కబ్జాలు. అక్రమ దందాలు. మట్టి తవ్వకాలు చేస్తున్నారని సిరిగిరి పురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు చిట్టా మల్లేష్. మండల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ చిట్టా గణేష్. సిరిగిరి పురం ఇంద్రమ్మ కమిటీ చైర్మన్ ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్. సీనియర్ నాయకులు. ఐ నరసింహ గౌడ్. కొమురయ్య. జి శీను. టి శ్రీనివాస్.



పి శీను. టి నర్సింగ్. ఐ రాఘవేందర్. పి శ్యామ్. ఏ శీను. తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ నిబంధనల ప్రకారం కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని పీఎం శ్రీ ఉన్నత పాఠశాలల్లో నిబంధనల మేరకు కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు సోమవారం కలెక్టరేట్లో మండల విద్యాధికారులు 18 పీఎం శ్రీ పాఠశాలల ఉపాధ్యాయులతో నిర్వహించిన సమీక్షలో ఆయన ఈ సూచనలు చేశారు 10వ తరగతిలో ఉత్తమ ఫలితాల కోసం శతశాతం సాధన 2.0 కార్యచరణ ప్రణాళికను జనవరి 9 2026 నాటికి పూర్తి చేయాలని సాయంత్రం తరగతులు హాజరు పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు

## నూతన పాలకవర్గం పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధికి పాటు పడాలి..

### పరకాల మాజీ యంపీడీఓ పెద్ది ఆంజనేయులు



**అక్షర విజేత: హనుమకొండ/ మల్లక్కపేట :** పరకాల మండల పరిధిలోని పోచారం మల్లక్కపేట గ్రామాలలో ప్రత్యేక అధికారిగా పని చేసిన పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు ఆ గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులకు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఘట్టం ముగిసి నూతన పాలకవర్గం ఏర్పడినందున పార్టీలకతీతంగా అందరూ కలిసికట్టుగా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు ఈ కార్యక్రమంలో పోచారం మల్లక్కపేట గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులతో పాటు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్ సుమలత గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# హరి హర క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం



**అక్షరవిజేత,పాపన్నపేట** పాపన్నపేట మండల పరిధిలోని మల్లంపేటలోని హరి హర క్షేత్రంలో నేడు మంగళవారం ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వ దినాన్ని సందరరేగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 05:00 గంటల నుండి పూజ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ప్రప్రథమంగా గణపతికి అభిషేకం అలంకరణ నైవేద్యం మంగళహరతి,ఉదయం 06:00 ఉత్తర ద్వారపాలక పూజ ఉత్తర ద్వారం ప్రారంభం అవుతుందన్నారు. అందరు దేవతా మూర్తులకు పంచామృత అభిషేకం, అలంకరణ మహా నైవేద్యం సమర్పిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 01:00 శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం (పూజ), రాత్రి 08:00 సమయం లో భజన కార్యక్రమం ఉంటుందన్నారు.భక్తులు పెద్దఎత్తున భగవత్ కార్యక్రమములో పాల్గొని ఉత్తర ద్వారం నుండి స్వామి వారిని దర్శించి, తీర్థ ప్రసాదం స్వీకరించి తరించాలని విజ్ఞప్తి చేశారు.

# మాట ఇచ్చి నిలబెట్టుకున్న నూతన సర్పంచ్

### బషీరాబాద్ గ్రామపంచాయతీలో నీటి సమస్య పరిష్కారం









**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ మండలం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ ఎస్, వెంకటేష్ మహారాజ్ మాట ఇచ్చి తన మాట నిలుపుకొని ప్రజల నీటి సమస్యను తీర్చారు సోమవారం గ్రామపంచాయతీలోని 2వ 3వ వార్డులో గత కొన్ని సంవత్సరాలనుండి నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతుండేవారు దీంతో గమనించిన నూతన సర్పంచ్ ఎస్, మహారాజ్ గతంలో ఎన్నికల ప్రతి వాడులోని నీటి సమస్య తీర్చే బాధ్యత నాదే అని హామీ ఇచ్చారు దీంతో నేడు ఆ ప్రాంతంలో నీటి సమస్య పరిష్కారం కోసం తన సొంత నిధులతో కొత్త బోరు మోటర్ వేయించారు దీంతో కాలనీవాసులు వర్షం వ్యక్తం చేశారు ఈ సందరరేగా వెంకటేష్ మారాజు మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ అభివ ృద్ధి తన లక్ష్యమని ఏ సమస్య ఉన్న తన ద ృష్టికి తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజాక్ వాడి నెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందరరేగా ఎస్ మహారాజ్ కు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

# చట్టం చుట్టమౌతుందా??..డబ్బుంటే..

### అభాగ్యురాలికి దొరకని పోలీస్ ప్రొటెక్షన్..
### మధ్యాహ్నం 1:30 గంటలకు పోలీస్ స్టేషన్ కు స్పందించని రక్షణా వ్యవస్థా..
### 4:30 గంటలకు తీసుకొన్నా ఫిర్యాదు.. తిరిగి ఇవ్వని ఫిర్యాదు రసీదు..
### నాగారం నాయకులు, కాలనీ మహిళలు,యువకులే, మహిళలకు ఆధారం..








**అక్షర విజేత మేడ్చల్, నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ లో రవీంద్ర నాగర్ కాలనీ లో వీరన్న నాయక్ ఎన్ ఎఫ్ సీ లో వ ృతి. భార్య అమల బాయి ప్లాట్ నెంబర్ 7లో గత పది సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. వీరికి ఒక కూతురు , ఒక కొడుకు. వీరన్న నాయక్ అక్రమ సంబంధం కలిగి ఉన్నాడు అని భార్య అమల బాయి, కూతురు తెలిపింది. అమల బాయి రోదిస్తూ.గత నాలుగు సంవత్సరాలు గా అక్రమ సంబంధం , విడాకుల కేస్,మెయింటనెన్స్, ఇంటి పై హైకోర్టు లో కేసు నడుస్తుంది. ఇదే తరుణం లో ఎవరికి తెలియకుండా ప్లాట్ నెంబర్ 7 గోపి క్రిష? కాలనీ ఇంటిని వీరన్న నాయక్ అమ్మకం జరిపాడు. ఈ ఇంటి నుంచి బార్య ను ఎలాగైనా పంపించాలన్న నెపం తో గతం లో కొంతమంది నీ తీసుకొని వచ్చి ఇబ్బందులకు గురిచేసారు అని అమల బాయి రోదిస్తూ తన ఒక్క కూతురితో మీడియాకు మొర పెట్టుకొన్నారు. సోమవారం మధ్యాహ్నం అమల బాయి వ ృత్తి రీత్యా పని కి వెళ్ళిన తరుణం లో భర్త వీరన్న నాయక్ కొంత మంది అధిక సంఖ్యలో ఆడవాళ్లను తీసుకొచ్చి ఇంట్లో నుండి వంట, బట్టలు , సామాన్లు బయట పడేశారు. ఇలాంటి దారుణం అయినా ఘటన ఎక్కడ చూడలేదు అని కాలనీ చుట్టుపక్కల వాసులు తెలిపారు. ఒక 18,19, సంవత్సరాల అమ్మాయిని, హ్యాండీ క్యాప్డ్ అబ్బాయి నీ బయటికి గెంటేసే అధికారం ఎక్కడిది అని కాలనీ వాసులు, నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మల్లేష్ యాదవ్, సాయి నాథ్ గౌడ్, రవీందర్ రెడ్డి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన పై నాగారం మొత్తం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటన యెక్కడ చూడలేదు అని కాలనీ వాసులు మొత్తం అమల బాయి కి సపోర్ట్ గా నిలబడి పెద్ద ఎత్తున యువకులు,నాయకులు కాలనీ వాసులు వచ్చి ఇంటి నీ ఆక్రమించిన వారిని బయటికి పంపించి, సామాన్లు, నాయకుల, మహిళల యువకుల సహాయం తో ఇంటిలో పెట్టించారు.

# మీరు యజమానా? వాచ్ మ్యానా?

దైనందిన జీవితంలో సత్యం అనిపించిన ఎన్నో విషయాలు ఆర్థిక సూత్రాల్లో అంతగా ఇమడవు! ఓ మధ్యతరగతి మనిషికి పొదుపు అంటే%ొా% ఖర్చులు తగ్గించుకోవడం వరకే ఆలోచిస్తాడు. మదుపు అంటే ప్రైవేటుగా చిట్స్ వేసి.. ధర్మవడ్డీకి తిప్పడమనే తెలుసు!! ముచ్చటపడి కట్టుకున్న ఇంట్లో మురిపెంగా ఉండాలని ఉన్నా.. ఇంకేదో ఆశిస్తాడు. రూపాయి, రూపాయి కూడబెట్టి ఇల్లు మీద ఇల్లు కట్టి.. యజమానిగా చెలామణీ కావాలని ఆశిస్తాడు. ఈ రకంగా ఆలోచించిన ఎందరో.. యజమానులుగా కన్నా, జీతం భత్యం లేని వాచ్‌మెన్లుగా మిగిలిపోతున్నారు. ఏ పెట్టుబడి అయినా మనల్ని ఉన్నస్థితి నుంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేదై ఉండాలి. కానీ, ఆ పెట్టుబడే గుదిబండగా మారితే.. ఆశించిన లాభాలు రావు సరికదా, తలకు మించిన భారంగా పరిణమిస్తుంది. నడివయసులోనే సొంతింటి కలను నిజం చేసుకున్న వారు నిజంగా అదృష్టవంతులే! దానికి తృప్తిచెంది.. ఇతర పెట్టుబడుల గురించి ఆలోచిస్తే మేలైన జీవితాన్ని సొంతం చేసుకోవచ్చు. కానీ, చాలామంది మూసపద్ధతికి అలవాటుపడినవాళ్లే ఉంటారు. వాళ్లు చేసే తప్పులు ఎలా ఉంటాయో పరశురామ్ కథ చదివితే అర్థమవుతుంది. పరశురామ్ ప్రైవేట్ ఉద్యోగి. మంచి జీతం వస్తుంది. ఊళ్లో కొద్దోగొప్పో ఆస్తి ఉంది. భార్య, ఇద్దరు పిల్లలు. జీవితం ఉన్నంతలో రిచ్‌గానే సాగిపోతుంది. పిల్లలు బడి వయసు దాటి కాలేజీలోకి ప్రవేశించారు.

# పేరులోనే అంతా ఉంది






మార్పు శాశ్వతం అనే చమత్కారాన్ని మనం తరచూ వింటూనే ఉంటాం. తెలుగు సాహిత్యంలో ఈ మార్పును కవులు బాగానే ఒంటపట్టించుకున్నారు. ముఖ్యంగా తమ కవిత్వ సంకలనాల శీర్షికల విషయంలో ఈ మార్పు కనిపిస్తుంది. ఇంతకుముందు అంటే రెండు, మూడు దశాబ్దాల క్రితం అన్నమాట.. కవిత్వ సంకలనాలకు మూస టైటిళ్లు ఉండేవి. తాము రాసిన కవితల్లో ఓ కవిత పేరే సంకలనానికి పెట్టేవారు. ఇది ఇప్పుడూ కొనసాగుతోంది కానీ, ఆ కవితకు పెడుతున్న శీర్షికే కొత్తగా, ఆకర్షణీయంగా ఉంటోంది. ముఖ్యంగా ఓ దశాబ్దం నుంచి కవుల్లో ఈ మార్పు చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ఇదే మార్పు కోరిన తరంగా కనిపిస్తోంది. ‘ఒక వెళ్లిపోతాను’ అని ఎం.ఎస్.నాయుడు తన కవిత్వ సంకలనానికి అందులోని ఒక పద్యం పేరే పెడితే తెలుగు సాహిత్య లోకమంతా చాలా ఆశ్చర్య పోయింది. ఆ కవిత్వ సంకలనాన్ని ఆవిష్కరించిన ప్రముఖ కవయిత్రి విమల అయితే, ఆ పేరు చూసి కవిత్వంలో ఎన్ని మార్పులు వస్తున్నాయో అని ఆశ్చర్యచకితులయ్యారు. ఆ సభలోనే విమల మాట్లా డుతూ ఒక్క లైనులోనే ఓ కవితను చెబుతున్న వారూ ఉన్నారన్నారు. ఇదీ నేటి కవిత్వ భాష. ఇక ప్రసేన్ అయితే తన మూడు కవిత్వ సంకలనాలకు పెట్టిన పేర్లు చూసి ఆ కవిత్వం చదవాలనిపిస్తుంది. (కొనాలనిపించదు. కొట్టేసి చదవాలనిపిస్తుంది). ప్రసేన్‌కు జర్నలిస్టుగా అనుభవం ఎక్కువే కాబట్టి, అక్కడ హెడ్డిం గులు పెట్టినట్టే తన కవిత్వ సంకలనాలకు కొత్తకొత్త పేర్లు పెట్టి పాఠకులను తన వైపు తిప్పుకునేలా చేస్తున్నారా యన. అంటూ కార్పొరేట్ ప్రకటనలు వస్తున్నాయి కానీ, తెలుగు కవిత్వాన్ని మాత్రం ఆ కవర్ పేజీ, ముఖ్యంగా ఆ సంకలనానికి పెట్టిన పేరుని బట్టే చదువుతున్నారు. అంతేకాదు.. పుస్తక ప్రదర్శనల్లో కొంటున్నారు కూడా. ప్రసేన్ తన కవిత్వ సంకలనాలకు పెట్టిన పేర్లు కొందరికి కొత్తగా అనిపిస్తే%ొా% ఇంకొందరికి మాత్రం గమ్మత్తుగా అనిపించాయి. నాకు భలే నచ్చాయి ఆ పేర్లు. ప్రసేన్ రాసిన ఓ కవిత్వ సంకలనం పేరు ‘ఇంకా వుంది’. సృజనకారులకు ఎందులోనూ ముగింపు ఉండదు. కవి అనండి, రచయిత్రి కానివ్వండి ఏది రాసినా అంతా అసంపూర్ణమే. వాళ్లు చెప్పేందుకు ఇంకా చాలానే ఉం టుంది. బహుశా అందుకు సంకేతమే ఈ ‘ఇంకా వుంది’. ఇలాంటి తాత్వికతే మరో రెండు సంకలనాల టైటిళ్లలోనూ కనిపిస్తుంది. అందులో ఒకటి ‘ఎవరికి వర్తిస్తే వారికి’. ఈ కవిత్వం చదవడానికి కాసింత ధైర్యం కావాలనిపిస్తుంది. ఆ సంకలనం తెరిస్తే ‘మన గురించి, మనల్ని ఉద్దేశించి ఏమైనా రాశారా, మనల్ని మన అద్దం లో చూపించారా!? లేదా తన అద్దంలో చూపిం చారా!?’ అనే సంశయం ప్రారంభమవుతుంది. ఏది కనిపించినా అది ఎవరికి వర్తిస్తే వారికి అలా సీనియర్ కవిగా గుర్తింపు పొందిన జూకంటి జగన్నా థం తన కవిత్వ సంకలనాలకు పెట్టిన పేర్లు కూడా భలే గమ్మత్తుగా ఉంటాయి, బాగుం టాయి. ఈ మధ్య ఖమ్మం ఈస్థటిక్స్‌వారు ఉత్తమ కవిత్వ సంకలనంగా జూకంటి రాసిన ‘ఒక కప్పు చాయ్ నాలుగు మెస్సేజ్ లు’కే ప్రకటించారు. ఈ సంకలనానికి అవార్డు ప్రకటించారని తెలియగానే తొలు త ఆశ్చర్యపోయాను. జూకంటి ఇప్పటి కవి కాదు. ఇంతకుముందు కూడా తన కవిత్వ సంపుటాలకు ‘ఇండియా ప్రైవేట్ లిమిటెడ్’ అని, ‘వాస్కో డిగామా డాట్‌కామ్’ అని సరికొత్త పేర్లు పెట్టారాయన. అంటే నేటి తరంతో నాటి జూకంటి అప్‌డేట్ అవుతు న్నారనిపించింది. ఊరికే పేరేనా లోపల విషయం ఉందా అని చూస్తే చాలానే ఉందనిపిస్తుంది. ఈ కప్పు చాయ్ పద్యం ‘వన్నెల వెన్నెలని చూడలేదు/ ఉదార హృదయాన్ని కనలేదు’ అంటూ ప్రారంభమై మధ్యలో ‘ఏమరుపాటుగా కుర్చీలో కూర్చుని/ ఒక కప్పు చాయ్ సిప్ చేస్తూ/ సెల్‌లో ఎంగిలి మెసేజ్‌లు చదువుతూ/ కొత్త ప్రపంచంలోకి ప్రవేశం/ కాకిలగ్గం డేటింగ్ చాటింగ్ చేస్తుంటాడు’ అంటారు. ఎంత గొప్పగా వెటకరించారు సెల్‌ఫోన్‌లే లోకంగా బతుకుతున్న నేటితరాన్ని. కవులే కాదు.. కవయిత్రులు కూడా తమ సంకలనాలకు సరికొత్త పేర్లు పెడుతూ పాఠకులకు చేరువవుతున్నారు. తోట సుభాషిణి ‘ఒకటి ఒకటి పదకొండు’, మందరపు హైమావతి ‘రాతిచెయ్యి’ కవిత్వ సంకలనాలు తీసుకొచ్చారు. తన కవిత్వ సంకల నాలకు ‘లోహనది’, ‘మరో దశ’ వంటి సీరియస్ పేర్లు పెట్టిన వసీరా మూడో సంకలనానికి మాత్రం ‘సెల్ఫీ’ అని నామకరణం చేశారు. ఇది తన మూడు దశాబ్దాల కవిత్వ ప్రయాణంలో తానే తీసుకున్న సెల్ఫీ. ఎప్పుడూ అచ్చమైన కవిత్వం రాసే పసునూరి శ్రీధర్‌బాబు ‘నిద్రపోని మెలకువ చెప్పిన కల’ అంటూ పొయెటిక్ సంకల్పం చెప్పుకొన్నారు తన కొత్త కవిత్వానికి. తెలుగు సాహిత్యంలో చాలామందికి గురుస్థానంలోకి వచ్చిన సీనియర్ కవి శివారెడ్డి అయితే పొసగనివన్నీ కలిపి ఓ కవిత్వ సంకలనం వేశారు. అది కూడా దశాబ్దంన్నర క్రితమే. అలాగే ‘పక్కకు వొత్తిగిల్లితే’ ఏం జరుగుతుందో కూడా శివారెడ్డే చెప్పారు. ఎనిమిది పదుల వయసులోకి వచ్చాక అసలు సిసలు ప్రేమని కనుగొని దానికి ‘%ూాంవ ుశీ ాశీజవ% అను ప్రేమగీతం’ పాడారు. ఇంకా చాలామంది తమ కొత్త శీర్షికలు, కవిత్వ సంకలనాల పేర్లతో తెలుగు కవిత్వాన్ని వినిపిస్తున్నారు. ‘పేరులోన ఏముంది’ అన్నమాట కాదు నేడు వినిపిస్తున్నది.. ‘పేరులోనే అంతా ఉంది’ అన్నదే నేడు వినిపిస్తున్న కవిత్వం.

# ఆత్మ నివేదన

గత 127 వారాలుగా ‘కాశీమజిలీ కథలు’ అనుసృజనను ఆదరించిన పాఠకులకు ధన్యవాదాలు. 1930వ దశకంలో 12 భాగాలుగా మధిర సుబ్బన్న దీక్షితులు రచించిన కాశీమజిలీ కథల విశిష్టతను గురించి, ఈ అనుసృజనలో ఆ కథలను చెప్పేందుకు అనుసరించిన నిబంధనలను గురించి క్లుప్తంగా తెలియచేస్తూ.. ఈ శీర్షికను ఇంతటితో ముగిస్తున్నాం. తెలుగులో కాశీమజిలీ కథలకున్న ప్రాచుర్యం మరి దేనికీ లేదు. సంసార వ్యామోహాన్ని విడిచిపెట్టి సన్యాసం స్వీకరించిన మణిసిద్ధుడు అనే యతి.. కాశీయాత్ర చేయాలని నిశ్చయించుకుంటాడు. అయితే యాత్రలకు ఒంటరిగా వెళ్లరాదనే నియమాన్ని పురస్కరించుకుని, తనకు తోడుగా రమ్మని ఒక గోపాలకుణ్ని కోరుతాడు. కథలంటే మక్కువ కలిగిన ఆ గోపాలకుడు.. ‘దారిలో కనిపించే విశేషాలన్నిటినీ నాకు విడమరిచి చెబితేనే మీతో వస్తా!’ అని షరతు పెట్టాడు. మణిసిద్ధుని వద్ద ఒక అపురూపమైన మణి ఉంది. దాని సాయంతో దారిలో కనిపించిన ప్రతి విశేషాన్ని తెలుసుకుని, ఎప్పటికప్పుడు మణిసిద్ధుడు ఆ గోపాలకుడికి కథలు కథలుగా చెబుతాడు. అవే కాశీ మజిలీ కథలు. 1930వ దశకంలో మధిర సుబ్బన్న దీక్షిత కవి రచించిన కాశీమజిలీ కథలు తెలుగు పాఠకలోకాన్ని ఉర్రూతలూగించాయి. చిన్నా పెద్దా తేడాలేకుండా, పండిత పామరులనే భేదం లేకుండా.. ఒకప్పుడు తెలుగు వారందరూ కాశీమజిలీ కథలను ఆస్వాదించినవారే! పూర్తి జానపద శైలితో సాగినప్పటికీ, సామాన్యులకు అంతగా రుచించని వేదాంత, వ్యాకరణాది అంశాలను పరమార్థ బోధారూపంగా అందించిన అద్వితీయ రచన కాశీమజిలీ కథలు. మధిర సుబ్బన్న దీక్షితులు ఈ కథలను రచించేనాటికి తెలుగులో నవలలు లేవు. చిన్నవైనా, పెద్దవైనా కథలు మాత్రమే! కాశీమజిలీ కథల్లో 359 మజిలీలు ఉంటాయి. ఆ మజిలీలన్నిటిలో ‘కథ’ అనే పేరు కనిపిస్తుంది. లెక్కకు మిక్కిలిగా కథలుంటాయి. ఉదాహరణకు మొదటి సంపుటంలో వరప్రసాదుల కథ ఉంటుంది. ఇది అయిదుగురు స్నేహితుల కథ. ప్రధాన కథ ఇదే అయినప్పటికీ.. వేర్వేరు శీర్షికలకు కూడా కథ అనే పేరుతోనే పేర్కొన్నారు. ఈ అనుసృజనలో ప్రతిభాగానికీ వేర్వేరు శీర్షికలను ఉంచినప్పటికీ ప్రధాన కథ ప్రారంభాన్ని, ముగింపునీ తప్పనిసరిగా తెలియచేశాం. ఆవిధంగా చూస్తే ఇప్పటివరకు 28 కథలను మీరు చదివారు. ఇంకా మిగిలిన కథలేమయ్యాయి?! వాటిని ఎందుకు చెప్పలేదు!? అనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా స్మరించాల్సి ఉంది. కాశీమజిలీల్లో ప్రధాన కథ ఎప్పుడూ మణిసిద్ధుడనే యతి.. గోపాలకుడనే సహాయకుడికి బోధించినట్లుగా మొదలవుతుంది. కథలో చర్చించబోయే విషయాన్ని నాటకఫక్కీలో ముందుగా వారిద్దరి మాటల్లో చర్చించారు. అయితే ఈ అనుసృజనలో వారిద్దరి పాత్రలనూ పక్కన పెట్టినప్పటికీ అసలు స్మరించకుండా ఉండలేదు. ఇక, వరప్రసాదుల కథలోనే కృష్ణదేవరాయల వృత్తాంతం ఇమిడి ఉంటుంది. కృష్ణరాయని కథను కమనీయ కావ్యంగా తీర్చిదిద్దిన రచయిత, అందులోనే తిమ్మరుసు కథ, గజపతులతో సంబంధం వగైరా కథలను హేతుబద్ధంగానూ, చరిత్రకు అందే విధంగానూ రచించారు. అయినప్పటికీ ఈ అనుసృజనలో చారిత్రక పురుషులపై వచ్చిన కథలను తప్పించడం జరిగింది. కాశీమజిలీ కథలను మధిర సుబ్బన్న దీక్షితులు.. 1. జానపద ఇతివృత్తాలు, 2. చారిత్రక ఇతివృత్తాలు, 3. కావ్యకథలు, 4. పౌరాణిక కథలు అనే విభాగాల నుంచి స్వీకరించి రచించారు. ఇందులో ఇప్పటివరకు మనం జానపద ఇతివృత్తాలను మాత్రమే చదువుకున్నాం. కృష్ణరాయని కథతో పాటుగా.. జగన్నాథ పండితరాయలు, తెనాలి రామలింగడు వంటి చారిత్రక పురుషుల కథలను అప్పటి పండిత పామరులను రంజింపచేసే విధంగా సుబ్బన్న దీక్షితులు రచించారు. అవి ప్రాచీన తెలుగు సాహిత్యాన్ని అధ్యయనం చేసేవారికి బాగుంటాయి. జనబాహుళ్యాన్ని కాస్త తికమక పెడతాయి. కనుకనే వాటిని విడిచిపెట్టడం జరిగింది. రెండో సంపుటంలో పూరీ జగన్నాథుని అవతార నేపథ్యానికి సంబంధించిన ఇంద్రద్యుమ్న మహారాజు వృత్తాంతాన్ని యధాతథంగా వర్ణించాం. 8వ సంపుటిలోని పౌరాణికమైన మదాలస కథను చెప్పాం. పురాణ పాత్రల నేపథ్యాలతో వచ్చిన మరికొన్ని కథలనూ చెప్పాం. విక్రమార్కుడు ఉట్టికోసిన కథ, భేతాళుని వశం చేసుకున్న కథ ఒక క్రమపద్ధతిలో లేవు. అవన్నీ ఇతరత్ర బహుళ ప్రాచుర్యంలో ఉన్నవే. కాశీమజిలీల్లోనివే అయిన విక్రమార్కుని మనుమని కథను చదువుకున్నాం. కానీ, అతను పాతాళానికి వెళ్లి విభీషణుడు మొదలైన రాక్షసులను కలుసుకోవడం వగైరా కథలను నేటితరం వారికి ఓ పట్టాన కొరుకుడు పడవు కనుక, విడిచిపెట్టాం. వీణావిద్వాంసుని కథ చాలా చిన్నదే కానీ, మజా కలిగించే కథ కాదు. నాలుగు కులాలకు చెందిన నలుగురు కన్యలు ఒకే వరుణ్ని వరించిన కథను కూడా ఈ శీర్షికలో చెప్పలేదు. 5వ సంపుటిలోని శంకరవిజయాన్ని ఈ అనుసృజనకారుడు గతంలో నవలగా రచించారు. కనుక ఇక్కడ మళ్లీ చెప్పలేదు. అలాగే అదే సంపుటిలోని కాదంబరి అనే కావ్యకథను కూడా విడిచిపెట్టాం. ఈ అనుసృజనలో మూలంలోని వర్ణనాసౌందర్యాన్ని చెడగొట్టలేదు. ఏ ముఖ్యవిషయాలు చెప్పడం ద్వారా పాఠకుల స్థాయి పెరిగేలా మూలకర్త వాటిని రచించారో.. వాటిని చెప్పకుండా వదిలి పెట్టలేదు. కాశీమజిలీ కథలకు రెండో మూడో సరళ అనువాదాలు వచ్చాయి. ఇందులోని అనేక కథలను విఠలాచార్య వంటివారు పలు సినిమాల్లో ఉపయోగించుకున్నారు. జగదేకవీరుని కథ, చిక్కడు దొరకడు.. వంటి హిట్ సినిమాలు కాశీమజిలీల్లోని ముఖ్యమైన థాట్‌ని ఉపయోగించుకుని చేసిన కథలే. కాశీమజిలీలను రూపొందించడంలో మధిర సుబ్బన్న దీక్షితకవి చూపించిన రచనా నైపుణ్యం అనితర సాధ్యం. అయినప్పటికీ ప్రతికథకూ ప్రాచీన సాహిత్యపు మూలాలు కూడా కొన్ని ఉన్నాయి. ప్రధానంగా కథాసరిత్సాగరం కనిపిస్తుంది. అలాగే సంస్కృత కావ్యాలలోని కథలను తనదైన భాషలోకి మలుచుకుని, గమ్మత్తయిన మలుపులతో మధిర సుబ్బన్న దీక్షితులు ఆరోజుల్లో ఆబాలగోపాలాన్ని అలరించారు. నేటికీ ఈ కథలు వీటికివే సాటి అని చెప్పుకోవాలి. ఈ అనుసృజనకు ఇది చివరి భాగం. కాశీమజిలీల్లోని తొలిభాగం మణిసిద్ధుడనే యతికి, గోపాలకుడికి మధ్య సంభాషణతో మొదలు అవుతుంది. 12వ సంపుటిలో కాశీమాహాత్మ్య గాథలుంటాయి. అవన్నీ మన పౌరాణికాలను పరమార్థ బోధారూపంగా చెప్పినవి. కాశీఖండం నుంచి స్వీకరించిన దివోదాసు కథ ప్రత్యేకంగా ఇందులో వర్ణించారు. ఈ కథ పద్మకల్పంలోని స్వాయంభువ మనువు కాలానికి చెందినది. అప్పట్లో అరవై ఏళ్లపాటు భూమిపై అనావృష్టి సంభవించింది. పాడిపంటలు నశించాయి. ప్రజలు విశూచి, మశూచి మొదలైన దారుణ రోగాలపాలయ్యారు. ప్రజలు కోటానుకోట్లుగా మరణిస్తుండగా, యమధర్మరాజు విసిగిపోసాగాడు. యజ్ఞయాగాదులు ఆగిపోయాయి. మానవులకు జరుగుతున్న అన్యాయానికి ఇంద్రాదులను నిలదీసి అడిగేవారే కరువయ్యారు. ఈ విశేషాలన్నీ నారదుడి వల్ల విన్న బ్రహ్మదేవుడు.. స్వాయంభువ మనువు వంశంలో పుట్టిన రిపుంజయుణ్ణి ధరణీచక్రాన్ని పాలించవలసిందిగా నియమించాడు. రిపుంజయుని పేరును దివోదాసుగా మార్చాడు. అయితే దివోదాసు ఒక షరతు పెట్టాడు. “దేవతలకు స్వర్గం, నాగులకు పాతాళం ఉండగా.. వారు ఈ భూమిమీద ఎందుకు సంచరించాలి? వాళ్లు భూమి వదిలిపోవాలి. నేను కాశీని రాజధానిగా చేసుకుంటాను. కనుక శివుడు కూడా అక్కడినుంచి వెళ్లిపోవాలి” అన్నాడు. బ్రహ్మదేవుడు అతని కోరికను శివుడికి విన్నవించాడు. “బ్రహ్మా! నీవు చేసిన నిర్ణయానికి కట్టుబడి.. నేను మందర పర్వతానికి వెళ్తాను. నేను తిరిగి వచ్చేదాకా ఈ ధరణీచక్రాన్ని దివోదాసుడే ఏలనీ” అన్నాడు. దివోదాసు అధికారం చేపట్టగానే నేలపై పాతాళవాసులను తరిమికొట్టాడు. తన బలంతో వర్షదేవతలను శాసించి వర్షాలు కురిపించాడు. దాంతో భూమి సస్యశ్యామలమైంది. నేలపై ధర్మం నాలుగు పాదాలతో నడవ సాగింది. కొంతకాలం జరిగిన పిమ్మట దివోదాసు రాజ్యంలో పుట్టలోని పాముపల్ల పుత్రుణ్ణి పోగొట్టుకున్న ఆటవికులు న్యాయంకోసం అతని వద్దకు వచ్చారు. వారికి ఆ పుత్రుణ్ణి తిరిగి ఇచ్చే నిమిత్తం.. దివోదాసు కథంతా చిత్రవిచిత్రాలతో సుబ్బన్న దీక్షితులవారి శైలిలో సుందరంగా సాగుతుంది. ఆ కథలో భాగంగా రసాతలం నుంచి నాగులు, యక్షులు మొదలైనవారంతా భూమిపై నివసించడానికి తగిన అనుమతిని దివోదాసు మంజూరు చేశాడు. కానీ, దేవతలను మాత్రం రానివ్వలేదు. కాశీని విడిచి ఉండటం ఇష్టంలేని దేవతలు బృహస్పతికి మొరపెట్టుకున్నారు. ఆయన సూచన మేరకు భూలోకంలో అగ్నిదేవుడు తన తత్వాన్ని ఉపసంహరించాడు. వాయువు స్తంభించాడు. వరుణుడు వర్షించడం మానేశాడు. దేవతల కపటం గ్రహించిన దివోదాసు, తన యోగవిద్యాబలంతో తానే సర్వదేవతామయునిగా మారిపోయాడు. రాజ్యాన్ని ఎప్పటిలా పాలించసాగాడు. కాశీనగరం శివుని నివాసభూమి. ఆయన కాశీవియోగాన్ని సహించలేక ముందుగా అరవైనాలుగు మంది యోగినీస్త్రీలను కాశీకి పంపాడు. వారు కాశీలో స్థిరపడిపోయారు. ఆలస్యం భరించలేక, శివుడు తరువాత సూర్యుడిని పిలిచాడు. “దివోదాసును ఏదోవిధంగా ధర్మవిముఖుడిని చేయి” అని కోరాడు. కానీ ఆ పని సూర్యుడివల్ల కూడా కాలేదు. అటుపై ఈశ్వరుని ఆజ్ఞపై బ్రహ్మ బ్రాహ్మణ వేషంలో కాశీకి వెళ్లి.. దశాశ్వమేధ యాగాలతో ఈశ్వరుడిని ప్రతిష్ఠించి.. గంగానదికి పడమటి తీరంలో ఉండసాగాడు. కానీ, కాశీని విడిచిపెట్టి వెనక్కు రాలేకపోయాడు. ఆ తరువాత ప్రమధులు కూడా వెళ్లి.. ఆ క్షేత్రంలోని అద్భుతానందాన్ని అనుభవిస్తూ అక్కడే ఉండిపోయారు. అప్పుడు డుంఠి భట్టారకుడై గణపతి వెళ్లాడు. అతడు కాశీవాసులకు అనేక దుశ్శకునాలు కల్పిస్తూ, వాటికి శాంతులు కూడా తెలియచేయసాగాడు. ఒకనాడు డుంఠి భట్టారకుని దర్శనానికి దివోదాసు వెళ్లాడు. “కాశీ ప్రజలకు ఉత్పాతాలు రావడానికి కారణం ఏమిటి?” అని ప్రశ్నించాడు. అప్పుడు భట్టారకుడు.. “ఇటుపైన ఇంకా ఉత్పాతాలు రావడానికి అవకాశముంది. వాటిని నేను ఉపశమింప చేయగలను. కానీ, నువ్వు ఇక్కడ ఉండటం మంచిదికాదు. నేటికి పద్దెనిమిదో రోజున నీకోసం ఒక బ్రాహ్మణుడు వస్తాడు. అతడు చెప్పినట్లుగా చేయి” అని సూచించాడు. ఆయన చెప్పినట్లుగానే ఆ పద్దెనిమిది రోజులలో చాలా వింతలు జరిగాయి. విష్ణువే లక్ష్మీ గరుడ సమేతంగా దిగివచ్చాడు. వాళ్ల బోధలతో అధర్మం పెచ్చుపెరిగి పోయింది. పద్దెనిమిదో రోజున మధుసూదనుడు బ్రాహ్మణ వేషంలో దివోదాసుని కలుసుకున్నాడు. అప్పుడు విఘ్నేశ్వరుడు రాజు హృదయాన్ని ఆవేశించి ఉన్నాడు. “ఇన్నాళ్లూ నా రాజ్యంలో అకాల మరణాలు, వ్యాధులు, దారిద్ర్యం, ముసలితనం లేవు. ఎందుకో అవన్నీ ఇప్పుడు కలుగుతున్నాయి. నేను దేవతలను తృణీకరించిన అపరాధం తప్ప మరే దోషమూ ఎరుగను. ఇదంతా దేవతలు కల్పించిన నాటకంలా కనిపిస్తున్నది. ఏదేమైనా నేను చాలాకాలం రాజ్యం చేశాను. నా ఇంద్రియాలు విశ్రాంతి కోరుతున్నాయి. నేను మోక్షం కోరుకుంటున్నాను. ఏం చేయాలో సెలవియ్యండి” అని కోరాడు దివోదాసుడు. ఆపైన మధుసూదనుడు చెప్పినట్లుగా, కాశీలో లింగప్రతిష్ఠ చేశాడు. తన కొడుక్కి పట్టాభిషేకం చేసి, దైవభక్తిని ఉపదేశించాడు. తాను తపోవనానికి వెళ్లిపోయాడు. దివోదాసు వారణాసి వదిలేసి వెళ్లాడన్న వార్త విష్ణువు ద్వారా తెలుసుకున్న ఈశ్వరుడు తిరిగి వచ్చాడు. ఆయనతోపాటు సర్వదేవతలూ కాశీ చేరుకున్నారు. ఆనాటినుంచి ఈ భూమండలాన్ని దేవతలే పాలిస్తారని విశ్వేశ్వరుడు ప్రకటించాడు. దివోదాసు కథ తరువాత, కాశీమజిలీ కథల్లోని 12వ సంపుటిలో.. పుండరీకుని కథను వర్ణించారు. ఈ కథ మనందరం ఎరిగిన పాండురంగ మహత్యాన్ని చాటే పుండరీకుని కథ కాదు. వైకుంఠ సభలో ఈశ్వరుడి చేత శపించబడిన ఇంద్ర, చంద్రులు.. పుండరీక, కుమారకేసరులుగా జన్మించారు. పార్వతీదేవి శాపం వల్ల అహల్య, తార పాతాళంలో ఉదయసుందరి, తారావళులుగా పుట్టి, భూలోకంలో అనేక కష్టాలు పడ్డారు. పుండరీక, కుమారకేసరులను పెళ్లాడారు. వాళ్లే తరువాతి జన్మలో గంధర్వలోకంలో హంసుడికి మహాశ్వేతగా, చిత్రరథుడికి



కాదంబరిగా.. ఈశ్వరుడి వరం వల్ల జన్మించారు. ఇంద్రచంద్రుల మరో రూపాలైన చంద్రాపీడ, పుండరీకులని వివాహమాడి సంతానం పొందగానే వారి శాపం తొలగిపోయింది. చంద్రుడి భార్య అయిన రోహిణి కూడా అతణ్ని మూడు జన్మలలోనూ అనుసరించింది. కాశీమజిలీల్లో అటుపైన వైశ్వానర, నిర్రృతి, వరుణుడు మొదలైన దిక్పతుల పూర్వగాథలు ఉంటాయి. చివరిగా మణిసిద్ధుడు, గోపాలుడు కాశీపుర ప్రవేశం చేసి, అక్కడే స్థిరపడడంతో పన్నెండో భాగం పరిసమాప్తమైంది.

## ఈవీ స్కూటర్ ధరలు తగ్గించేలా హీరో సూపర్ ప్లాన్.. సరికొత్త కాన్సెప్ట్‌తో నయా ఈవీ విడుదల



ఇటీవల ఈవీ స్కూటర్ల జోరు దేశంలో బాగా పెరిగింది. ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలు ఈవీ స్కూటర్ల వాడకాన్ని ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో అన్ని కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ ఈవీ స్కూటర్లను లాంచ్ చేస్తున్నాయి. తాజాగా ఈవీ స్కూటర్ల ధరలు తగ్గించేలా హీరో కంపెనీ సూపర్ ప్లాన్ వేసింది. ఆ ప్లాన్‌కు అనుగుణంగా కొత్త ఈవీను కూడా మార్కెట్‌లో లాంచ్ చేయనుంది. హీరో మోటోకార్ప్ కంపెనీకు చెందిన విడా జూలై 1, 2025న తన తదుపరి ఎలక్ట్రిక్ స్కూటర్ విడా వీఎక్స్‌ను లాంచ్ చేయనున్నట్లు తెలిపింది. భారతీయులకు తక్కువ ధరకు ఈవీ అందించాలనే ఉద్దేశంతో కంపెనీ ఓ కొత్త ప్రణాళిక వేసింది. హీరో తీసుకొచ్చిన ఈ ప్రణాళికతో భవిష్యత్‌తో ఈవీ వాహన రంగంలో పెను సంచలనాలకు కారణం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం అందరూ బ్యాటరీతో సహా ఈవీను కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఈవీ స్కూటర్ ధర అమాంతం పెరుగుతుంది. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టేలా సబ్‌స్క్రిప్షన్ బ్యాటరీ విధానంతో హీరో ఈవీ కొత్త ప్రణాళికను పరి చేసింది. వీఎక్స్2 ఈవీ బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ (బీఏఏఎస్) ప్లాన్‌తో లాంచ్ చేసింది. వినియోగదారులు స్కూటర్‌ను మాత్రమే కొనుగోలు చేసి దాని బ్యాటరీకు మాత్రం సబ్‌స్క్రిప్షన్‌ను చెల్లించాల్సి ఉంటుంది. హీరో తీసుకొచ్చిన ఈ కొత్త ప్రణాళికతో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల ముందస్తు ధరలు భారీగా తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ మోడల్ కింద, వినియోగదారులు సౌకర్యవంతమైన సబ్స్క్రిప్షన్ ప్లాన్స్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. బ్యాటరీ నిర్వహణతో పాటు భర్తీ విషయానికి వస్తే ఆ బాధ్యతలు సబ్‌స్క్రిప్షన్ విధానంలో ఉంటాయి కాబట్టి ధర భారీగా తగ్గుతుంది. హీరో విడా వీఎక్స్2 ఈవీ స్కూటర్ హై-ఎండ్ విడా వీ2 స్కూటర్‌కు బడ్జెట్- ఫ్రెండ్లీ ప్రత్యామ్నాయమని ఆ కంపెనీ ప్రతినిధులు చెబుతున్నా. ఈ రెండు స్కూటర్లు కొంత అంతర్గత హార్డ్‌వేర్‌లు ఒకే మాదిరిగా ఉంటాయి. వీఎక్స్-2 సరళమైన మరింత ఆచరణాత్మక డిజైన్‌తో ఆకర్షిస్తుంది. డిస్క్ కు బదులుగా డ్రమ్ బ్రేక్లు, చిన్న టీఎఫ్‌టీ డిస్‌ప్లేతో పాటు సింగిల్ సీట్ సెటప్‌తో వస్తుంది. అందువల్ల ఈ స్కూటర్ బజాజ్ చేతక్ 3001, ఏథర్ 450ఎక్స్‌కు గట్టి పోటీనిస్తుంది.

## మొబైల్ రీఛార్జ్ ప్లాన్స్ 28 రోజులే ఎందుకు ఉంటాయి? బిజినెస్ మైండ్ అంటే ఇదే..



సాధారణంగా మొబైల్ రీఛార్జ్ చేసుకోవాలంటే 30 రోజుల వ్యాలిడిటీ కాకుండా 28 రోజులే ఉంటాయి. మరి నెల మొత్తం కాకుండా కేవలం 28 రోజులో ఎందుకు ఉంటాయోనని మీరెప్పుడైనా ఆలోచించారా? దీన్ని బట్టి చూస్తే కంపెనీ బిజినెస్ మైండ్ ఎలాంటి ఉంటుందో అర్థమైపోతుంటుంది.. భారతదేశంలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ప్రముఖ టెలికాం కంపెనీలు కస్టమర్లను ఆకర్షించడానికి వివిధ రకాల ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను ప్రవేశపెడుతున్నాయి. చాలా కంపెనీల రీఛార్జ్ ప్లాన్‌లలో చాలా వరకు 28 రోజులకు సంబంధించినవి. కంపెనీలు నెల కూడా పూర్తి చేయకుండా 28 రోజుల ప్లాన్‌లను ప్రవేశపెట్టడం వెనుక ఒక పెద్ద వ్యాపార వ్యూహం ఉంది. ప్రారంభంలో కొన్ని కంపెనీలు మాత్రమే 28 రోజుల ప్లాన్‌లను ప్రవేశపెట్టాయి. కానీ ఇప్పుడు చాలా కంపెనీలు ఈ పద్ధతిని అనుసరిస్తున్నాయి. వారు ప్రతి నెలా ప్లాన్‌లను ప్రవేశపెడితే, వినియోగదారులు సంవత్సరంలో 12 సార్లు మాత్రమే రీఛార్జ్ చేసుకోవాలి. కానీ వాస్తవం ఏమిటంటే 28 రోజుల ప్లాన్‌లతో వినియోగదారులు సంవత్సరంలో 13 సార్లు రీఛార్జ్ చేసుకోవాలి. 28 రోజుల ప్లాన్‌లను ఉపయోగించడం ద్వారా మీరు 30 రోజుల నెలల్లో 2 రోజులు తక్కువ, 31 రోజుల నెలల్లో 3 రోజులు తక్కువ పొందుతారు. దీని వలన దాదాపు ఒక నెల అదనంగా వస్తుంది. అందుకే సంవత్సరానికి 12 రీఛార్జ్‌లకు బదులుగా, మీరు 13 రీఛార్జ్‌లు చేయాలి. ఫిబ్రవరిలో 29 రోజులు ఉన్న సంవత్సరాల్లో ఆ విధంగా ఒక అదనపు రోజు కూడా అందుబాటులో ఉంటుంది. ఈ వ్యూహం ద్వారా టెలికాం కంపెనీలు ప్రతి సంవత్సరం ఒక అదనపు నెల రీఛార్జ్ ప్రయోజనాన్ని పొందుతాయి. అయితే ఇటీవల కోర్టు ఆదేశాలతో కొంత ఎక్కువ రీఛార్జ్ ప్లాన్‌తో 30 రోజుల పాటు వ్యాలిడిటీ కూడా అందిస్తున్నాయి.

## పాలసీదారుడు, నామినీ ఇద్దరు మరణిస్తే డబ్బు ఎవరికి అందిస్తారు? చట్టం ఏం చెబుతోంది?




కొన్ని కంపెనీలు క్లెయిమ్‌ల త్వరిత పరిష్కారం కోసం నిబంధనలు సడలిస్తున్నాయి, ఉదాహరణకు ఈ సందర్భాలలో కోర్టు నుండి ఆర్డర్ కోసం వేచి ఉండటానికి బదులుగా, క్లెయిమ్ సెటిల్‌మెంట్ నుండి వచ్చిన మొత్తాన్ని ఎలా విభజించాలో వారసులు అంగీకరిస్తే.. ఎప్పుడు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగుతుందో చెప్పని పరిస్థితి. ఈరోజుల్లో రకరకాల అనారోగ్య సమస్యలు, రోడ్డు ప్రమాదాలు ఇలా ఎన్నో రకాల ప్రమాదాల కారణంగా చాలా మంది మరణిస్తున్నారు. అందుకే ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ ఉండాలని సూచిస్తుంటారు నిపుణులు. కొన్నిసార్లు మనం ఎప్పుడూ ఊహించని పరిస్థితులు తలెత్తుతాయి. జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా ప్రమాద సంఘటనను తీసుకోండి. ఈ భయంకరమైన ప్రమాదం గురించి ఎవరికైనా కనీసం ఆలోచన ఉందా? ఇప్పుడు ఓ ప్రశ్న తలెత్తుతుంది. బీమా పాలసీలో పాలసీదారుడు, నామినీ ఇద్దరూ మరణిస్తే బీమా డబ్బులు ఎవరికి అందుతాయి?

### విమాన ప్రమాదం తర్వాత అనేక కేసులు తెరపైకి..

పీటీఐ నివేదిక ప్రకారం.. అహ్మదాబాద్ విమాన ప్రమాదం తర్వాత, పాలసీదారుడు, క్లెయిమ్ పొందిన నామినీ ఇద్దరూ ప్రమాదంలో మరణించిన అనేక కేసులు వెలుగులోకి వచ్చాయి. అహ్మదాబాద్ నుండి లండన్ గేట్‌వేకి బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం మెడికల్ ఆస్పత్రి భవనంపై కూలిపోయి 241 మంది ప్రయాణికులు మరణించిన విషయం తెలిసిందే. అలాగే మరణించారు. భవనంలో ఉన్న 35 మంది వరకు మేడికోలు, సిబ్బంది మరణించారు. ఇలాంటి పరిస్థితుల్లో దుఃఖాన్ని ఎదుర్కొంటున్న కుటుంబ సభ్యులు తరువాత ఏమి జరుగుతుందో, బీమాలో వచ్చిన డబ్బును ఎలా క్లెయిమ్ చేసుకోవాలో కూడా ఆలోచించాల్సి ఉంటుంది. పాలసీదారుడు, నామినీ ఇద్దరూ మరణిస్తే బీమా డబ్బు ఎవరికి వస్తుందో తెలుసుకుందాం.

### బీమా పాలసీ జప్తు అవుతుందా?

ముందుగా బీమా మొత్తం ఎప్పుడూ జప్తు కాదని, , కానీ పాలసీదారుడి ఆస్తిలో భాగమవుతుంది. సాధారణంగా పిల్లలు, జీవించి ఉన్న తల్లిదండ్రులు లేదా జీవిత భాగస్వామి వంటి చట్టపరమైన వారసులు దీనిని క్లెయిమ్ చేసుకోవచ్చు. ఎయిర్ ఇండియా ప్రమాదం తర్వాత అనేక బీమా కంపెనీలు ఇలాంటి కేసులను ఎదుర్కొంటున్నాయి. వంటి అనేక బీమా సంస్థలు పాలసీదారు, నామినీ ఇద్దరూ మరణించిన క్లెయిమ్‌లను అందుకున్నాయి. నివేదిక ప్రకారం.. కొన్ని కంపెనీలు క్లెయిమ్‌ల త్వరిత పరిష్కారం కోసం నిబంధనలు సడలిస్తున్నాయి, ఉదాహరణకు %ూ×జ% ఈ సందర్భాలలో కోర్టు నుండి ఆర్డర్ కోసం వేచి ఉండటానికి బదులుగా, క్లెయిమ్ సెటిల్‌మెంట్ నుండి వచ్చిన మొత్తాన్ని ఎలా విభజించాలో వారసులు అంగీకరిస్తే, చట్టపరమైన వారసుల నుండి డిక్లరేషన్, నష్టపరిహార బాండ్లను అంగీకరిస్తున్నట్లు తెలిపింది. సాధారణంగా బీమా కంపెనీలు పత్రాలను తనిఖీ చేసి, పాలసీదారుడు లేదా నామినీతో క్లెయిమ్ చేసే వ్యక్తి సంబంధాన్ని నిర్ధారించిన తర్వాత డబ్బును చెల్లిస్తాయి. ఇప్పుడు రెండవ ప్రశ్న ఏమిటంటే.. ఎక్కువ మంది చట్టపరమైన వారసులు ఉంటే ఈ పరిస్థితిలో కంపెనీ ఏం చేస్తుంది? హిందూ వారసత్వ చట్టంలో చట్టపరమైన వారసులను రెండు వర్గాలుగా విభజించారు. మొదటి వర్గంలో కొడుకు-కుమార్తె, భార్య, తల్లి వంటి క్లాస్ వన్ చట్టపరమైన వారసులు ఉన్నారు. క్లాస్ వన్ చట్టపరమైన వారసులలో ఎవరూ లేకుంటే క్లాస్ 2 పరిగణిస్తారు. ఇందులో తండ్రి, సోదరుడు-సోదరి, మేనల్లుడు-మేనకోడలు ఉన్నారు.

## పసిడి ప్రియులకు అలర్ట్.. తెలుగు రాష్ట్రాల్లో తులం బంగారం ధర ఎంత ఉందో తెలుసా..?



బంగారానికి మళ్లీ రెక్కలు వచ్చేశాయి. ఇరాన్ ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పెట్టుబడులకు సేఫ్ అయిన బంగారం వైపు ఇన్వెస్టర్లు చూస్తున్నారు. దీంతో బంగారం, వెండి ధరలు ఆల్‌టైమ్ గరిష్టంలో ట్రేడ్ అవుతున్నాయి. అంతర్జాతీయంగా ఈక్విటీ మార్కెట్లపై ఒత్తిడి, ముడిచమురు ధరలు పెరగడం వంటి అంశాలు పసిడి ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అటు వెండి ధరలు కూడా గరిష్ట స్థాయిల్లోనే స్థిరంగా కొనసాగుతున్నాయి. వాస్తవానికి పసిడి, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి.. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి.. జూన్ 22 2025 ఆదివారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 1,00,750 ఉండగా.. 22 క్యారెట్ల ధర 92,350 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,10,000లుగా ఉంది.

### ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,00,750 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.92,350 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,20,000లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,750 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.92,350లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,20,000 లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,900, 22 క్యారెట్ల ధర రూ.92,500 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,10,000లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.1,00,750, 22 క్యారెట్ల ధర రూ.92,350 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,10,000లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,00,750 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.92,350 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,20,000 లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,00,750, 22 క్యారెట్ల ధర రూ.92,350 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,10,000 లుగా ఉంది.

గమనిక, ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు.. ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు. పసిడి ప్రియులకు అలర్ట్.. తెలుగు రాష్ట్రాల్లో తులం బంగారం ధర ఎంత ఉందో తెలుసా..?

## క్రెడిట్ స్కోరు 750 దాటినా.. మీరు బ్యాంకు నుంచి రుణం పొందలేరు.. ఎందుకో తెలుసా?












ఇప్పటికే రుణం తీసుకుంటే కొత్త రుణం తీసుకోవడం కష్టమవుతుంది. బహుళ రుణాలు ఒకేసారి నడుస్తుంటే, కొత్త రుణం తీసుకోవడం చాలా కష్టం. ఎందుకంటే ఈ పరిస్థితిలో ఆ వ్యక్తికి రుణం తిరిగి చెల్లించే సామర్థ్యం ఉందా లేదా అని.. కొత్త లోన్ తీసుకునేటప్పుడు లేదా క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు క్రెడిట్ స్కోర్ చాలా ముఖ్యం. అలాగే క్రెడిట్ స్కోర్ 750 కంటే ఎక్కువ ఉంటే, తక్కువ వడ్డీ రేటుకు రుణం పొందడం సులభం అని నిపుణులు అంటున్నారు. కానీ చాలా మంది క్రెడిట్ స్కోర్ 750 కంటే ఎక్కువ ఉండవచ్చు. కానీ వారు లోన్ తీసుకోవడానికి వెళ్ళినప్పుడు బ్యాంక్ దానిని తిరస్కరిస్తుంది. ఎందుకో తెలుసా..?

కానీ ఇలా ఎందుకు జరుగుతుంది? దీనికి అనేక కారణాలు ఉండవచ్చు. కస్టమర్ చాలా త్వరగా ఉద్యోగాలు మారుతున్నట్లు బ్యాంక్ గమనించి ఉండవచ్చు. అలాంటప్పుడు బ్యాంకు రుణం ఇవ్వడానికి నిరాకరించవచ్చు. ఎందుకంటే అలాంటి పరిస్థితిలో, ఆ వ్యక్తి ఆదాయం స్థిరంగా లేదని బ్యాంక్ భావిస్తుంది. ఫలితంగా ఆ వ్యక్తికి రుణం ఇవ్వడం చాలా ప్రమాదకర పని. అంటే వ్యక్తికి ఉద్యోగం స్థిరంగా లేదని, చీటికి మాటికి మారుతుంటాడని గమనిస్తుంది బ్యాంకు. దీని వల్ల ఆర్థిక పరిస్థితులను అంచనా వేసి రుణం ఇచ్చేందుకు వెనుకడుగు వేస్తుంది.




ఇప్పటికే రుణం తీసుకుంటే కొత్త రుణం తీసుకోవడం కష్టమవుతుంది. బహుళ రుణాలు ఒకేసారి నడుస్తుంటే, కొత్త రుణం తీసుకోవడం చాలా కష్టం. ఎందుకంటే ఈ పరిస్థితిలో ఆ వ్యక్తికి రుణం తిరిగి చెల్లించే సామర్థ్యం ఉందా లేదా అని బ్యాంకు పరిశీలిస్తుంది. ఆ వ్యక్తికి రుణం తిరిగి చెల్లించే సామర్థ్యం లేదని బ్యాంకు భావిస్తే, ఆ వ్యక్తికి మరో రుణం లభించదు.

చాలా రుణాలకు హామీదారుడు అవసరం. హామీదారుడి క్రెడిట్ స్కోరు చెడ్డది అయినప్పటికీ కస్టమర్ తరచుగా రుణం పొందలేరు. ఫలితంగా, మీరు భవిష్యత్తులో రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలనుకుంటే మీరు మీ క్రెడిట్ స్కోరుతో పాటు ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.

ఇలాంటి తప్పులు చేసినట్లయితే మీకు క్రెడిట్ స్కోర్ భారీగా ఉన్నప్పటికీ బ్యాంకు నుంచి రుణం పొందలేరని గుర్తించుకోండి. మీరు రుణం పొందాలంటే క్రెడిట్ స్కోర్‌తో పాటు ఇతర వివరాలు బ్యాంకులు పరిశీలిస్తాయని గుర్తించుకోండి.

## జూలై 1 నుంచి ఈ వాహనాలకు పెట్రోల్, డీజిల్ బంద్.. కొత్త టెక్నాలజీ!




డేటాను పర్యవేక్షించడానికి ఎక్కువగా ఫ్లాగ్ చేయబడిన వాహనాలతో ఇంధన స్టేషన్లను గుర్తించడానికి కఠినమైన నిర్ణయాల అమలుకు ఢిల్లీ రవాణా శాఖ 100 ప్రత్యేక బృందాలను నియమించింది. ఢిల్లీ, పోల్యూషన్‌ను శుభ్రం చేయడానికి పాత బీఎస్ ప్రమాణాల వాహనాలను తొలగించడం.. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా గుర్తించి అన్ని వాహనాల లైఫ్ టైమ్ అయిపోయిన వాహనాలను జూలై 1 నుండి ఢిల్లీలోని పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపడానికి అనుమతించబోమని కమిషన్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ప్రకటించింది.


10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలు, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాల జీవిత కాలం అయిపోయిన వాహనంగా పరిగణిస్తారు. %జూూవీ% ప్రకారం, ఈ నిషేధం నవంబర్ 1 నుండి గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధ నగర్, సోనిపట్‌లకు విస్తరించనున్నారు. అలాగే ఏప్రిల్ 1, 2026 నుండి మిగిలిన ప్రాంతాలను కవర్ చేస్తుంది.

**3.63 కోట్లకు పైగా వాహనాలను తనిఖీ:** ఢిల్లీలోని 500 ఇంధన కేంద్రాలలో కెమెరాలను ఏర్పాటు చేశామని, దీనివల్ల వాహన డేటా రియల్ టైమ్ ట్రాకింగ్ సాధ్యమవుతుందని సభ్యుడు డాక్టర్ వీరేంద్ర శర్మ అన్నారు. ఇప్పటివరకు ఈ వ్యవస్థ 3.63 కోట్లకు పైగా వాహనాలను తనిఖీ చేసిందని, వాటిలో 4.90 లక్షల వాహనాలను లైఫ్ టైమ్ నిలిచిపోయినట్లు గుర్తించామని చెప్పారు. 29.52 లక్షల వాహనాలు తమ కాలుష్య నియంత్రణ ధృవీకరణ పత్రాన్ని పునరుద్ధరించాయని, ఫలితంగా రూ.168 కోట్ల విలువైన చలాన్లు జారీ చేసినట్లు శర్మ చెప్పారు.

**100 ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు:** డేటాను పర్యవేక్షించడానికి ఎక్కువగా ఫ్లాగ్ చేయబడిన వాహనాలతో ఇంధన స్టేషన్లను గుర్తించడానికి కఠినమైన నిర్ణయాల అమలుకు ఢిల్లీ రవాణా శాఖ 100 ప్రత్యేక బృందాలను నియమించింది. ఢిల్లీ, పోల్యూషన్‌ను శుభ్రం చేయడానికి పాత బీఎస్ ప్రమాణాల వాహనాలను తొలగించడం చాలా ముఖ్యం అని శర్మ అన్నారు. వాయు కాలుష్యంలో ఈ వాహనాలు పెద్ద పాత్ర పోషిస్తాయి. ఇప్పుడు పారదర్శకమైన, డిజిటల్, జవాబుదారీ వ్యవస్థ అమలు చేసినందున ఈ వ్యవస్థను మరింత ప్రభావవంతంగా చేయడానికి టోల్ కేంద్రాలలో కూడా దీనిని ఉపయోగిస్తారు. దీని కోసం సుమారు 100 అమలు బృందాలు పని చేస్తాయి. వాహనాలు ఇంధన స్టేషన్ల వద్దకు చేరుకున్నప్పుడు వ్యవస్థ స్వయంచాలకంగా లైసెన్స్ ప్లేట్ నంబర్‌లను స్కాన్ చేస్తాయి.

ఇది వాహన డేటాబేస్‌తో డేటాను క్రాస్-రిఫరెన్స్ చేస్తుంది. ఇది రిజిస్ట్రేషన్ వివరాలు, ఇంధన రకం, వాహనం వయస్సు వంటి సమాచారాన్ని సేకరిస్తుంది. ఒక వాహనం చట్టపరమైన కాలపరిమితికంటే ఎక్కువగా ఉన్నట్లు తేలితే, దానిని ఎండ్ ఆఫ్ లైఫ్‌గా గుర్తిస్తారు. ఫ్లాగ్ చేసిన తర్వాత పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ వేయొద్దని హెచ్చరిక ద్వారా అలర్ట్ చేస్తుంది. దీంతో అలాంటి వాహనాలకు పెట్రోల్ గానీ,డీజిల్ గానీ వేయరు. ఉల్లంఘనను రికార్డ్ చేసి అమలు సంస్థలకు పంపుతుంది. వారు వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం లేదా స్క్రాప్ చేయడం వంటి తదుపరి చర్యలు తీసుకోవచ్చు.

# మానని గాయానికి మందు




వినాశనం, విస్ఫోటనం మధ్య చిక్కుకున్నది మానవ జీవితం. ఇలాంటి పరిస్థితుల్లో ఎలా చిక్కుకున్నామని ఒక్కసారి మనల్ని మనం ప్రశ్నించుకుంటే.. మనుషులకు మధ్య దూరం ఎలా పెరిగిందో సులభంగా అర్థమవుతుంది. మనిషి మూర?త్వ ఆలోచనలే ఇందుకు కారణం. దీనివల్ల ఈ ఆధునిక కాలంలో కూడా కొన్ని సమూహాలు ఇంకా నలిగిపోతూనే ఉన్నాయి. అలాంటి వారి గాయాలకు పసునూరి కథలు మందు రాస్తాయనడంలో సందేహం లేదు. పసునూరి రచనల్లో శ్రమైక జీవన సౌందర్యం ఉన్నది. కథల్లో జీవం ఉన్నది కాబట్టే అతని రచనలు అంత చిక్కగ ఉంటాయి. శ్రమజీవుల నుంచి పుట్టిన ప్రతీ వాక్యం సజీవంగా ఉంటుంది. కొన్నేండ్ల పాటు కాదు, కొన్ని తరాలనే శాసిస్తుంది. అట్లా పసునూరి రచించిన 'కండీషన్స్ అప్లయ్' పుస్తకంలోని కథలు ఆధునిక దళితుల గోసలను కండ్ల ముందుంచుతాయి. 2జీ నుంచి 5జీకి వచ్చినా మారిందేమీ లేదు. జనరేషన్ మారిందే తప్పా.. మనిషిలో ఇసుమంత కూడా మార్పు రాలేదు. ఇక్కడ కులోన్మాదం అనే మాయరోగం కరోనా కంటే వేగంగా విస్తరిస్తోందనే చేదునిజాన్ని చాటుతున్నాయి 'కండీషన్స్ అప్లయ్' పుస్తకంలోని కథలు. పాదం కింద ఒక నినాదం మొలుస్తుందనేది అక్షర సత్యం. ఊరు కాని ఊరు. దేశం కాని దేశం దాటి మనుషులను ముక్కలుగా చేస్తుంది. మనిషికి మనిషికి మధ్య దూరాన్ని పెంచుతోంది. ప్రయోగశాలలు, వైద్యాలయాల్లో కూడా అంటరానితనం ఇంకా అలానే ఉందనడంలో సందేహం లేదు. అద్దె గర్భం ద్వారా పుట్టే బిడ్డను కూడా కులమతాలతో వేరు చేస్తున్నారు ఈ కులోన్మాదులు. అమ్మతనాన్ని సైతం మైక్రోస్కోప్‌తో పరీక్షించే తరహాలో ఉంది నేటి సమాజం. తన కులానికి చెందినవారి ద్వారానే దాన్ని కొనేందుకు ప్రయత్నిస్తుంది కులోన్మాదం. కడుపుకే కనులుంటే కడుపు కోత అనుభవించేదా? అని ప్రశ్నించేదే ఇందులోని 'కండీషన్స్ అప్లయ్' కథ. ఊరిలో అంబేద్కర్ విగ్రహం పెట్టనివ్వకుండా దొర కుట్ర చేస్తే బహుజనులు తిప్పికొట్టిన ఒక ఉద్యమానికి స్ఫూర్తినిచ్చింది 'ధమ్కీ' కథ. ఆకలిని తట్టుకోలేక ఆకులు తిన్న లింగడిని ఆదుకోవాల్సింది పోయి, అతని ఆకలిని దైవత్వంతో పోల్చడం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం. ఇలాంటి సంఘటనను చూపించిందే 'లీఫ్ మ్యాన్' కథ. పల్లె నుంచి పట్నం దాకా, పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు కులోన్మాద విషం ఎంతలా విస్తరించిందో 'ప్యూర్లీ నాన్ వెజిటేరియన్' కథ వివరిస్తుంది. కట్టుకథలు, అసత్య ప్రచారాలతో మతకల్లోలాలు జరుగుతాయని చెప్పేదే 'వాట్సప్ స్టేటస్' కథ. ఇట్లా 'కండీషన్స్ అప్లయ్' పుస్తకంలో మొత్తం 19 కథలున్నాయి. మొదటి కథ 'లీఫ్ మ్యాన్' కాగా, ఆఖరిది 'వెంటాడే పాట'. నిన్ను నువ్వు నిరూపించడానికి సాహసిస్తే, నువ్విక ఒంటరిగా మిగలవంటూ ధైర్యాన్నిస్తాయని చెప్తుందీ పుస్తకం.

# ఇది కదా ఐలమ్మ ఆశయం!



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తికావడంతో ఇటీవల ఘనంగా విజయోత్సవాలు జరుపుకొన్నది. అధికారంలోకి రాగానే చే(ఆరు) గ్యారెంటీల అమలుపై దృష్టిపెట్టిన కాంగ్రెస్ సర్కార్ వాటిలో ఒక్కటి, రెండు మాత్రమే, అవి కూడా అరకొరగా అమలుచేసింది. దీంతో ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. పాలకులం కాదు, సేవకులమని కాంగ్రెస్ నాయకులు మొదటినుంచీ చెప్తున్నారు. తమది ప్రజా పాలన అని చెప్తూ ప్రజాదర్బార్‌లు కూడా నిర్వహించారు. ఇది ప్రజాపాలనకు నిదర్శనమని వందిమాగధులు వంత పాడుతున్నారు. ముఖ్యమంత్రి కూడా ప్రజల్లో కాంగ్రెస్‌ప్రాబల్యం తగ్గకుండా చూసేందుకు ప్రయత్నిస్తున్నా రు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం న్యూయార్క్ వలె మారబో తున్నదని ప్రకటించారు. అంతేకాదు, మన దేశంలోని రాష్ట్రాలతో కాదు, ఇతర దేశాలతో తాము పోటీ పడుతున్నామని కూడా సెలవిచ్చారు. గత ప్రభుత్వం ప్రకటించిన నోటిఫికేషన్ల ద్వారా 55 వేల ఉద్యోగాలు భర్తీచేసి అపాయింట్‌మెంట్ ఆర్డర్లకు ఎల్బీ స్టేడియాన్ని అడ్డాగా మార్చారు. అయితే, మాటలు చెప్పడం సులువే, అమలు, ఆచరణే కష్టం. చాకలి ఐలమ్మ వర్ధంతి సభలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా ఆమె మనమరాలును నియమిస్తున్నామని సీఎం ప్రకటించారు. ప్రతిష్టాత్మక కోఠి మహిళా కళాశాలకు ఐలమ్మ పేరు పెట్టడం ఆమెకు నిజమైన నివాళి అని ముఖ్యమంత్రి చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు ఇది కొంతవరకు ఊరటే. దొరల గడీలను బద్దలుకొట్టి, పెత్తం దారీతనానికి పాడె కట్టిన ధీరవనిత ఐలమ్మ. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ఆమె పోరాడారు. భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించాలనే లక్ష్యంతో పోరు సలిపారు. ఐలమ్మకు కావాల్సింది పేరు కాదు, వట్టి హామీలు, మాటల గారడీతో ఈ వర్గాలను మభ్యపెట్టడం అసలు కానే కాదు, ఆయా వర్గాలకు భూములు పంచి, జీవనోపాధి కల్పించి వారి సామాజిక హోదాను పెంచడమే ఐలమ్మ సంకల్పం. అయితే, ఈ వర్గాల బలహీనతలను సొమ్ము చేసుకొని అసలైన అధికారాన్ని భూస్వాములైన పెట్టుబడిదారులు అనుభవిస్తున్నారు. భూమిని పునఃపంపిణీ చేయడం ద్వారా సామాజిక న్యాయాన్ని సాధించవచ్చు. తద్వారా భూ యాజమాన్యంలో ఉండే అసమానతలను రూపుమాపవచ్చు. అందుకే, 'ఒట్టి మాటలు కట్టిపెట్టవోయి గట్టిమేలు తలపెట్టవోయి' అన్న గురజాడ మాటల సాధన చాకలి ఐలమ్మకు అసలైన నివాళి. అదే ఆమె ఆశయం కూడా. 1948 సెప్టెంబర్‌లో భారత్‌లో తెలంగాణ విలీనమైనప్పటికీ, ఎస్టేట్ల చట్టం రద్దయినప్పటికీ, 1973లో అప్పటి కాంగ్రెస్ సర్కార్ భూ పంపిణీ చట్టాన్ని తీసుకువచ్చి, 1975లో ఆ చట్టాన్ని అమలుచేసింది. ఈ రెండేండ్లలో భూస్వాములందరూ తమ భూములను బినామీ పేర్లపై మార్చుకున్నారు. తద్వారా చట్టాల పరిధిలోకి భూములు రాకుండా తప్పించుకున్నారు. దీనికి అప్పటి అధికార, ఉద్యోగ యంత్రాంగం తోడ్పడింది. ప్రస్తుతం పట్టణ భూ పంపిణీ చట్టాలను పూర్తిగా రద్దుచేశారు. దీంతో కొంతమంది భూస్వాములు వందల ఎకరాలను ఆక్రమించి ఫ్యాక్టరీలు, ఫామ్‌హౌజ్‌లు నిర్మించుకొని భూమిని అట్టిపెట్టుకున్నారు. అదే సమయంలో కార్పొరేట్ సంస్థలు ఉనికిలోకి వచ్చాయి. ఇది పాతకాలం నాటి జమిందారీ వ్యవస్థను తలపిస్తుంది. ధరల నిర్ణయంతో పాటు, భూముల కేంద్రీకరణ అంశం ఈ కార్పొరేటీకరణలో ప్రధానంగా ముందుకువచ్చింది. దీన్ని సమర్థిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు కూడా తీసుకువచ్చాయి. తెలంగాణలో ఎస్సీలు సుమారు 14.28 శాతం మంది ఉన్నారు. బీసీలు 40 శాతానికి పైగా ఉన్నారు. ఇతర బలహీనవర్గాలు 20 శాతం వరకు ఉండవచ్చు. మొత్తంగా ఈ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల జనాభా 75 శాతం వరకు ఉంటుంది. కానీ, వీరిలో 29.97 శాతం మంది చేతుల్లో అసలు భూమే లేదు. అయితే, మిగిలిన 45 శాతం మంది చేతుల్లో 30 శాతం సేద్యపు భూమి మాత్ర మే ఉన్నది. మిగిలిన 70 శాతం సేద్యపు భూమి 25 శాత మే ఉన్న భూస్వాముల చేతుల్లో ఉన్నదని సెస్సు ఒక అధ్యయనంలో వెల్లడించింది. ఇది భూస్వామ్య వ్యవస్థను పరిరక్షించడమే. ప్రపంచంతో పోటీ పడాలంటే దక్షిణ కొరియాలో మాదిరిగా భూ గరిష్ఠ పరిమితిని ఏడున్నర ఎకరాలుగా నిర్ణయించాలి. చైనా వలె 17 రోజుల్లో భూ పంపిణీ చట్టాలను అమలుచేయండి. మన దేశంలో పంచిన మొత్తం భూమిలో ఒక్క పశ్చిమబెంగాల్‌లోనే 20 శాతం పంచా రు. మన రాష్ట్రంలో వామపక్ష సిద్ధాంతాలకు కాలం చెల్లకుండా ఉండాలంటే భూ పంపిణీపై పోరాటం చేయాలి. అదే చాకలి ఐలమ్మకు అసలైన నివాళి. భూ పంపిణీ చేసి సామాజిక తెలంగాణ తేవాలి. అప్పుడే ఐలమ్మ ఆశయం నెరవేరుతుంది.

# వారంపాటు అసెంబ్లీ శీతాకాల సమావేశాలు?

అసెంబ్లీ శీతాకాల సమావేశాలను వారం రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. ఈ నెల 9న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటికీ, సోమవారం వరకు వాయిదా పడిన విషయం తెలిసిందే. సోమవారం ఉదయం సమావేశాలు పునఃప్రారంభమైన తర్వాత తొలుత సభ్యుల మౌఖిక ప్రశ్నోత్తరాలు నిర్వహించనున్నారు. అనంతరం బీఏసీ (బిజినెస్ అడ్వయిజరీ కమిటీ) సమావేశం కానున్నది. సభను ఎన్ని రోజులు నిర్వహించాలి? ఏయే బిల్లులు ప్రవేశపెట్టాలి? వంటి అంశాలపై బీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. సభ సమావేశాలను వారంపాటు నిర్వహించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్టు సమాచారం. పంచాయతీరాజ్, మున్సిపల్ వ్యవహారాలు సహా పలు శాఖల బిల్లులు సభకు వచ్చే అవకాశాలున్నట్టు తెలిసింది. కాగా, గత సోమవారం సమావేశాల ప్రారంభం రోజే తెలంగాణతల్లి నూతన విగ్రహం, రూపురేఖలు వంటి అంశాలపై సభలో చర్చించారు. అయితే, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ సభ్యులను ఉభయసభల్లోకి ఉద్దేశపూర్వకంగానే రాకుండా చేసి, ప్రభుత్వం చర్చ పెట్టిందనే విమర్శలు వినిపించాయి. తెలంగాణ ప్రజలు ఆరాధించిన తల్లిని కాదని, అభయహస్తం తల్లిని ఉద్దేశపూర్వకంగా రుద్దాలనే కుట్రను ప్రభుత్వం చేసిందని, ఆ బండారం అంతా తాము బయటపెడతామనే భయంతోనే తమను ముందస్తుగానే సభకు రాకుండా అరెస్టు చేయించిందని బీఆర్ఎస్ ఆరోపించింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలపై సర్వత్రా ఆసక్తి, ఉత్కంఠ నెలకొన్నది.



### నేడు క్యాబినెట్ భేటీ

రాష్ట్ర మంత్రివర్గం సోమవారం భేటీ కానున్నది. శాసనసభ ప్రాంగణంలోని అసెంబ్లీ కమిటీ హాల్-1లో మధ్యాహ్నం రెండు గంటలకు క్యాబినెట్ సమావేశం కానున్నది. అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న పలు బిల్లులపై క్యాబినెట్‌లో చర్చించి, ఆమోదించనున్నారు.

# మనసూ.. మస్తిష్కాలను మేల్కొల్పే కథ



మనిషి మాటలు నేర్చినప్పుడే కథ పుట్టింది. అక్షరాలతో పెరిగింది. అమ్మ చెప్పింది కథ. ఊహాశక్తికి రెక్కలు తొడిగింది కథ. బతుకుకు అద్దం పట్టింది కథ. ఇంతకూ కథాక్రమం బెట్టిదనిన.. సాహిత్యాన్ని కాలం, రచనా విధానాల ఆధారంగా చూసినప్పుడు అది ప్రాచీన, ఆధునిక సాహిత్యంగా విభజించబడుతుంది. కథా సాహిత్యంపై పూర్తి అవగాహన లేనివారు కథను ఆధునిక సాహిత్యంగానే పరిగణిస్తారు. అలా కథా పరిధిని, సాహిత్యంలో దాని స్థాయిని సరిగా అర్థం చేసుకోలేకపోతున్నారు. ఒక అంశం/ విషయం గురించి వివరించాలంటే దానిగురించి కొంత తెలిస్తే సరిపోతుంది. కానీ, ఒక అంశాన్ని విమర్శించాలంటే మాత్రం దాని పుట్టుక, పరిధి, విస్తృతి గురించి క్షుణ్ణంగా తెలుసుకోగలగాలి. అప్పుడే ఆ విమర్శకు విలువ ఉంటుంది. కథ గురించి పూర్తి అవగాహన రావాలంటే మొదట దాని పుట్టుక గురించి తెలుసుకోవాలి. అందరూ అనుకుంటున్నట్టుగా కథ అనేది ఆధునిక సాహిత్యం కాలంలో పుట్టిన పసిపాప కాదు. సాహిత్యం ఊపిరి పోసుకోవటానికి ముందే పుట్టి, ప్రపంచాన్ని, ప్రజల మనో సామ్రాజ్యాన్ని పాలించిన నిత్యనూతన అమర చక్రవర్తి. కథ గురించిన మొదటి ప్రస్తావన మనకు అగ్ని పురాణంలో కనపడుతుంది. అందులో సహజమనిపించే అసహజమే కథ అని వర్ణించబడింది. దీన్నిబట్టి చూస్తే కథ అనేది లిఖిత పురాణేతిహాస సాహిత్యం కంటే ప్రాచీనమైనదని తెలుస్తుంది. అంతేకాకుండా అందులో కథను ఏడు రకాలుగా వర్గీకరించారు. అవి కథ, ఆఖ్యాయిక, పరికథ, ఖండ కథ, ఉప కథ మొదలైనవి. ఇందులో ఆఖ్యాయిక వాస్తవిక ఇతివృత్తం గలది అని, కథ అంటే కల్పిత ఇతివృత్తం కలది అని వర్ణించబడింది. అక్షరయుత భాష సైతం నేర్వకమునుపే భావప్రసారమే సాధనంగా ఉండే కాలంలో మానవుడు తనలోని కళాత్మకతను వ్యక్తీకరించడానికి ఎన్నుకున్న సాధనమే కథ. తను చూసిన విడివిడి పూసల వంటి సన్నివేశాలు, సంఘటనలకు తనలోని ఊహాశక్తి సూత్రాన్ని జోడించి దాన్ని ఒక మంచి హృదయాకర్షణీయమైన రూపంగా సృష్టించగలిగాడు. ఆ ఊహాశక్తి కథుకుడి ఆలోచనలకు సంతృప్తి ఇచ్చినప్పటికీ, ఎక్కువ కాలం శ్రోతల మనసును ఆకట్టుకోలేకపోయింది. అందువల్ల అతడు కథను మరింత రసవత్తరంగా తీర్చిదిద్దేందుకు అందులో సందర్భోచితంగా అందమైన, మనసును ఆకట్టుకునే అల్లికలను, వర్ణనలను మిళితం చేయసాగాడు. అలా కథకు రూపం ఇచ్చే అల్లికలు 'రచయిత మెదడుకు సానపడుతూ, శ్రోత మనసును మరింతగా ఆకట్టుకోసాగాయి'. కథకు ప్రాణం పోసే వర్ణనలు 'రచయిత మనసులోని అనుభూతులకు ఒక సజీవ రూపాన్ని కల్పిస్తే, శ్రోతను ఊహా లోకంలోకి ఎత్తుకెళ్లి, మధుర జ్ఞాపకాలను అందించసాగాయి.' అంతేకాక కథ ప్రసరణ ముఖ్యంగా ఆశు రూపంలోనే సాగుతుంది. అలా కథ సారాంశాన్ని గుర్తుంచుకొని, తమదైన ఊహల్ని, అనుభూతులను, తమలోని చిలిపి ప్రణయ భావాలను కొత్తగా జత చేస్తూ, దానిని నిరంతరం సరికొత్తగా ముస్తాబు చేస్తుంటారు. అందుకే కథ అనేది 'మనసు (అనుభూతులు) %-% మెదడు (ఆలోచనలు)ల మేలిమలుపుగా' అభివర్ణించబడుతుంది. మొదట్లో వచనం రూపేణా మాత్రమే ప్రసరణ జరిగిన కథ తదనంతర కాలంలో క్రమబద్ధమైన పదవిరుపుల చేత లయను పొంది, మధురమైన గాత్రరూపేణా పాటలుగా తన ఉనికిని మెరుగుపరుచుకుంది. అలా కథ జనాకర్షణకు అవసరమైన మార్పులను అందిపుచ్చుకుంటూ, తన అస్తిత్వాన్ని పదిలపరుచుకున్నది. ఇదంతా అక్షర రూపం పొందని భాషా ప్రయోగం కంటే ముందే జరిగింది. అంటే కథ అనేది లిఖిత సాహిత్యం కంటే ప్రాచీనమైనది, సంఘ మానవుని తొలి కళాభివ్యక్తి రూపంగానూ ప్రసిద్ధమైనది. కథ అంటే వర్ణనలు, కథనం కూర్చటమే కాదు, కాలాతీతంగా మనసులను హత్తుకోగలిగి ఉండాలి. బృహత్కథ, చందమామ, పేదరాశి పెద్దమ్మ, భట్టి విక్రమార్క కథలే అందుకు ఉదాహరణ. నిర్మాణాత్మకత దృష్ట్యా మరికొన్ని కథలు కథకు నిదర్శనంగా గుర్తుండిపోతాయి. అందులో తొలి వరసలో నిలువదగినది బృహత్కథ. తెలుగువాడైన గుణాఢ్యుడు రాసిన బృహత్కథ ప్రపంచ కథా సాహిత్యానికే నడకలు నేర్పిన సూత్రప్రాయ ఉద్గ్రంథం. లిఖిత అక్షర జ్ఞానం పొందిన తర్వాత పురాణేతిహాసాలు కావ్యాదులు వెలువడ్డాయి. పురాణేతిహాసాలలో దైవత్వ అంశాలు, ఆముష్మిక జీవితాంశాలు ప్రధాన ఇతివృత్తాలుగా, కారణజన్ములు, చక్రవర్తుల జీవితాలు, ప్రణయ తత్వాలు ఇతివృత్తాలుగా కావ్యాదులు వెలువడ్డాయి. అంతేకాక ఈ సాహిత్యం జఠిల గ్రాంథిక భాషలో ఉండటం, సామాన్యుల ప్రజల జీవితాలను స్పర్శించకపోవడం వల్ల ఇవి సామాన్య జన బాహుళ్యంపై అంతగా ప్రభావం చూపలేకపోయాయి. దాంతో సామాన్యుల జీవితాలను, వారి సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడానికి, లిఖిత సాహిత్య జ్ఞానాన్ని సామాన్యులకు పరిచయం చేయడానికి సాహిత్యకారులకు కనపడిన ఒకే ఒక్క మార్గం కథ. అలా మొదటగా కథలు కావ్య ప్రక్రియలో ప్రవేశించి, కథా కావ్యాలుగా పరిణతి చెందాయి. ఆ పరంపరలో తొలిసారి కేతన దశ కుమార చరిత్ర అనే కావ్యంను కథా రూపేణా అనువదించారు. కథలను కావ్యాలలో ప్రవేశపెట్టి కథా కావ్యాలుగా మార్చే క్రమంలో ఒక పెద్ద సవాలు ఎదురైంది. అదే అటు లిఖిత సాహిత్యకారులను, ఇటు నిరక్షరాస్యులను ఆకట్టుకోవాల్సి రావటం. అందుకోసం రచనా ప్రకారం అందులో సాహిత్య నియమాలను జొప్పించి అటు శిష్ట సాహిత్యవేత్తలను, ఇతివృత్తంలో సామా న్య జీవన విధానాలను, వారి సంస్కృతి సంప్రదాయాలను మిళితం చేస్తూ, ఇటు జానపదులను మెప్పించటంలో కథా కావ్యాలు మరింత సఫలమయ్యాయనే చెప్పవచ్చు. అందుకు జక్కన రాసిన విక్రమార్క చరిత్రను సజీవసాక్ష్యంగా చూపించవచ్చు. విక్రమార్కుడి జీవితాన్ని అద్భుతమైన వర్ణనలతో వివరిస్తూనే, అతడి సాహస గాథలను, అద్భుతమైన మానవాతీత శక్తులను సామాన్య జీవన విధానం, సంస్కృతులతో సందర్భోచితంగా ముడిపెడుతూ ఎంత గొప్ప కథాకావ్యంగా తీర్చిదిద్దారంటే ఎన్ని శతాబ్దాలు గడిచినప్పటికీ విక్రమార్కుని పేరు తెలియనివారు ఉండరనటం అతిశయోక్తి కాదు అనేంతలా. అలా ప్రజాదరణ కోసం, తమ అస్తిత్వాన్ని పదిలపరుచుకోవడం కోసం అనేక ప్రక్రియలు, రచనలు కథారూపంలోకి మార్చబడినాయి. ఉదాహరణకు రాజశేఖరుడి విద్దసాల భంజిక అనే నాటకం తర్వాతి కాలంలో మంచన కేయూరబాహు చరిత్రగా, భాగవత పురాణం జన వ్యవహారంలో హరికథలుగా మారడమే. తొలినాళ్లలో పురాణేతిహాస కావ్య ప్రబంధాల వలనే కథలో కూడా కొన్ని రసాలు నిబద్ధం చేయబడ్డాయి. అవి ఆది- భయానక, మధ్య-కరుణ, అంత్యంలో అద్భుతం. కానీ, జానపదులు వీటితో పాటు మరో రసం కూడా కథలో చేర్చుకున్నారు. అదే వీర రసం. ఒక రకంగా చెప్పాలంటే అదే వారి కథల్లో ప్రధానాంశం. సమాజంలో ఉన్న అన్యాయాన్ని ఎదిరించినవారిని, మంచి కోసం, సమాజం కోసం, జన్మభూమి కోసం ప్రాణాలు సైతం లెక్కచేయక పోరాడిన వీరులను దేవుళ్లుగా అభివర్ణిస్తూ, వారి సాహసాలను, పోరాటాలను, పూర్తి జీవితాన్ని ఒక కథగా కూర్చుతూ, భవిష్యత్తు తరాలకు ఉగ్గు పాలతో నేర్పిస్తారు. అవే వీరగాథలు. ఉదాహరణకు పండుగ సాయన్న మియ్యాసాబ్ కథలు. వీరు ఆ వీరుల త్యాగాలను, స్ఫూర్తిని మరుగున పడకుండా, వారు చూపిన ధైర్య సాహసాలను భావితరాలు అలవర్చుకోవాలని వాటిని గానం కట్టి పాటలుగా పాడుతారు, అవే వీరగాథ గేయాలు. తర్వాత వాటిని ప్రదర్శన రూపాలుగా మలిచి, రంగస్థలంపై కూడా ప్రదర్శించసాగారు. ఆ వీరగాథ ప్రదర్శన కళారూపమే బుర్రకథ. ప్రాచీనకాలంలో వర్ణన ప్రధానంగా సాగిన సాహిత్యం తర్వాతికాలంలో భావ ప్రధానంగా పరిణామం చెందింది. అలాగే వర్ణన ప్రధానంగా ఉన్న కథ కూడా నవల రూపేణా విషయ ప్రధానంగా మారి, కథానికగా పరిణతి చెందింది. నాటి అద్భుత, వీర సమన్వయ గర్భిత కాలం నుంచి నేటి విషయ వ్యక్తీకరణ కాలం వరకు కథ భౌతిక రూపంలో ఎన్ని మార్పులు వచ్చినప్పటికీ రచన, కూర్పు, వ్యక్తీకరణ, పాఠక ఆకర్షణ మొదలైన అంశాల సఫలత అనేది మనసు (అనుభూతులు)- మెదడు (ఆలోచనలు)లతో పెనవేసుకున్న అవినాభావ సంబంధాన్ని మాత్రం అవిరళంగా కొనసాగిస్తూనే ఉన్నది.

# బతుకమ్మ లేని తల్లిని ఊహించలేం

'ఉద్యమకారులు, కవులు, కళాకారులు, మేధావుల ఏకాభిప్రాయంతో 'తెలంగాణ తల్లి' ఇలా ఉండాలని నిర్ణయించి నాడే ఆ తల్లిని హుందాగా రూపొందించారు. నేడు ఆ ఆకృతిని బోసిపోయినట్టుగా మార్చడం రాష్ట్రానికే సిగ్గుచేటు. కేసీఆర్ ఆనవాళ్లను లేకుండా చేస్తానని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి ఆ దిశగానే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్టుంది' అని తెలంగాణ ఉద్యమకారుడు, నాగర్‌కర్నూల్‌కు చెందిన కవి వనపట్ల సుబ్బయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన 'నమస్తే తెలంగాణ'తో ముచ్చటించారు.

**తెలంగాణ తల్లి మార్పు విషయంలో ఓ కవిగా మీ అభిప్రాయం ఏమిటి?**

వనపట్ల సుబ్బయ్య: బతుకమ్మ లేని తెలంగాణ తల్లిని ఓ అభిమానిగా, ఓ కవిగా ఊహించుకోలేకపోతున్నా. ఓ రాజకీయ పార్టీనో లేక ఓ రాజకీయ నాయకుడో పెట్టింది కాదు బతుకమ్మ. తెలంగాణ లో అనాది నుంచి వారసత్వంగా వస్తున్న సంప్ర దాయం. 50 ఏండ్ల పాటు తెలుగు తల్లిగా ఉన్నటువంటి తెలంగాణలో మనకంటూ ఒక 'తెలంగాణ తల్లి' ఉండాలనే ఆలోచన చేసిన మొట్ట మొదటి వ్యక్తి కేసీఆర్. అలాంటి తెలంగాణ తల్లి విగ్రహంలో నాటి ఉద్యమకారులు బతుకమ్మకు ప్రముఖ స్థానం కల్పించారు. అలాంటి బతుకమ్మను నేటి తెలంగాణ తల్లి నుంచి వేరు చేయడం సిగ్గుచేటు.

**తెలంగాణ తల్లి విగ్రహం ఎప్పుడు వెలుగులోకి వచ్చింది? ఎప్పుడు, ఎక్కడ ఆవిష్కరించారు?**

తన చేతిలో బతుకమ్మ పెట్టుకొని ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం తొలిసారిగా 2006లో కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో ఆవిష్కరింపబడింది. ఆ త ర్వాత తెలంగాణ తల్లి మనకు ఆరాధ్య దైవమైంది. ఏ తల్లయినా బట్టలు చినిగిపోయి ఉండాలని కోరుకోదు. అందుకే నాటినుంచి ఆభరణాలు, కిరీటం చేయించి అమ్మగా కొలుచుకుంటున్నాం.

**తెలంగాణ తల్లి రూపుమార్చాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఎందుకొచ్చిందంటారు.?**

తెలంగాణ తల్లి విగ్రహాన్ని మీరు అధికారంలో ఉండి పెట్టలేకపోయారు. అందుకే, ఇప్పుడు మేము పెడుతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలకు పోతున్నది. కానీ అది వాస్తవానికి విరుద్ధం. 2006లోనే రాష్ట్ర వ్యాప్తంగా వేలకొద్దీ తెలంగాణ తల్లి విగ్రహాలు కొలువుదీరాయి. అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటుచేసిన విగ్రహం కావచ్చు, ప్రపంచ తెలుగు మహాసభలలో ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా పూజలందుకున్న తెలంగాణ తల్లి కావచ్చు.. ఇవన్నీ గతంలో ఏర్పాటుచేసినవే. రాష్ట్రంలో మూలమూలన తెలంగాణ తల్లి విగ్రహాలున్నప్పటికీ మళ్లీ పెట్టాలనే ప్రభుత్వ ఆలోచన వెనుక కేసీఆర్ ఆనవాళ్లను చెరిపివేయాలనే కుట్రలు కనపడుతున్నాయి.

**అంటే సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడమే మంచిదని మీ అభిప్రాయమా?**

నూటికి నూరు శాతం నా అభిప్రాయం అదే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం ఎదురుగా ప్రతిష్ఠించుకుందామనుకొని, అందుకోసం స్థలాన్ని కూడా సేకరించుకొని పెట్టుకున్నది. ఆలోపు అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఆ పనికి ఆగిపోయింది. ఆ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి అవకాశం ఇచ్చారు. ఆ అవకాశాన్ని కాంగ్రెస్ నాయకులు సద్వినియోగం చేసుకోకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. అందుకు ఉదాహరణే సచివాలయం ముందు రాజీవ్‌గాంధీ విగ్రహ



ప్రతిష్ఠాపన. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించాల్సిన చోట, అసలు తెలంగాణకు, తెలంగాణ ఉద్యమానికి ఏ మాత్రం సంబంధంలేని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం తెలంగాణ అస్తిత్వాన్ని అణగదొక్కాలని చూడటమే. దానితోనే ఆగకుండా తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని కూడా మార్చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. తెలంగాణ తల్లి, బతుకమ్మలను వేరు చేయడం ఇంకా విచారకరమైన విషయం.

**కాంగ్రెస్ రూపొందించిన తెలంగాణ తల్లి మీకెందుకు నచ్చడం లేదు?**

సచివాలయంలో పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహం చేతిలో అభయహస్తం ఉంది, అది చేయిగుర్తును పోలినట్టుగా ఉన్నది. ఆ చేతిలో బతుకమ్మ ఉంటే మాకు, తెలంగాణ ప్రజలకు గౌరవంగా ఉంటుంది. బతుకమ్మ లేని తెలంగాణ తల్లిని ఒక కవిగా నేను ఊహించుకోలేకపోతున్నా.

**ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠించిన కొత్త తెలంగాణ తల్లి విగ్రహం వెనుక పరాయి కుట్రలేమైనా దాగున్నాయని మీకు అనిపిస్తున్నదా?**

వంద శాతం అనిపిస్తున్నది. తెలంగాణ ఉద్యమ సమయంలో రెండు కండ్ల సిద్ధాంతాన్ని ప్రదర్శించిన చంద్రబాబు ప్రస్తుతం ఆంధ్రప్రదే శ్‌కు సీఎంగా ఉన్నాడు. ఆయన శిష్యుడు రేవంత్‌రెడ్డి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా ఉన్నారు. గత పదేండ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధి ఆనవాళ్లను ఈ ఇద్దరు కలిసి తుడిచేయాలనే కుట్రలు చేస్తున్నట్టు ప్రస్ఫుటంగా అర్థమవుతున్నది. ఆ కుట్రలో భాగమే ఉద్యమ సమయంలో తయారు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం మార్చివేసి అబాసుపాలవుతు న్నది.

**సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడం మంచి నిర్ణయమేనా?**

సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడమనేది హర్షించదగిన విషయం ఎంతమాత్రమూ కాదు. ఎందుకంటే రాష్ట్రంలోని నలుమూలల నుంచి ప్రజలు నగరానికి వస్తుంటారు, పోతుంటారు. ఆ తల్లి విగ్రహాన్ని చూడాలనుకున్నప్పుడు సచివాలయ పోలీసు సిబ్బంది వారిని లోపలికి అనుమతించే ఆస్కారం ఉండదు.

**అమరజ్యోతి గురించి మీరేమైనా చెప్పదలచుకున్నారా?**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడాలనే కోరిక నాదే కాదు, నాలుగుకోట్ల తెలంగాణ ప్రజలది కూడా. అరువై ఏండ్లు పోరాడినా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించకపోవడంతో, ఇక తెలంగాణ రాష్ట్రం రాదేమోనని, మేము ఆత్మబలిదానాలు చేసుకుంటేనైనా తెలంగాణ ప్రకటిస్తారేమోనన్న ఆశతో కొంతమంది యువకులు ఆత్మహత్య చేసుకున్నారు, అగ్నికి ఆహుతయ్యారు. వారి ఆశయాలకనుగుణంగా ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అలాంటి తెలంగాణ రాష్ట్రంలో బంగారు బాటగా దూసుకెళ్తున్న క్రమంలో పరాయి శక్తులు మళ్లీ తెలంగాణపై పడ్డాయి. అందులో భాగంగానే తెలంగాణ తల్లి విగ్రహ రూపంలో మార్పు, ఆ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేయడమే. ఇది తెలంగాణకు క్షేమదాయకం కాదు. ప్రభుత్వం ఇకనైనా పునరాలోచించుకొని తెలంగాణ తల్లి విగ్రహ మార్పులో వెనక్కి తగ్గాలి. లేకుంటే తెలంగాణ ప్రజలు సహించరు.

# ఒక్కసారిగా కుప్పకూలిన బంగారం ధరలు..
# ఏకంగా రూ.3 వేలు పతనం.. రాత్రికి రాత్రి ధమాల్

సోమవారం బంగారం ధరల్లో ఊహించని భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ఉదయం ఒకలా ఉన్న ధరలు.. సాయంత్రానికి ఒకేసారి రూ.3 వేలు తగ్గాయి. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి ఇది పెద్ద శుభవార్తగా చెప్పవచ్చు. ప్రస్తుతం బంగారం ధరలు ఎంత ఉన్నాయో ఇప్పుడు చూద్దాం. బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి శుభవార్త. బంగారం ధరల పెరుగుదలకు ఒక్కసారిగా బ్రేక్ పడింది. గత వారంలో భారీగా పెరుగుతూ వచ్చిన గోల్డ్ రేట్లు.. ఈ వారం ఒక్కసారిగా పతనమవుతూ వస్తోన్నాయి. వేలకు వేలకు బంగారం ధర తగ్గతూ కొనుగోలుదారులకు ఉపశమనం కల్పిస్తోంది. సోవారం ఉదయం ధరలు ఒకలా ఉండగా.. సాయంత్రం కల్లా ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. న్యూ ఇయర్ వస్తున్న క్రమంలో పసడి ధరలు తగ్గుతున్నాయి. డిసెంబర్ 29న సాయంత్రం ఒక్కసారిగా బంగారం ధరల్లో భారీ మార్పులు చేటుచేసుకున్నాయి.




**ఒకేసారి రూ.3 వేలు తగ్గిన గోల్డ్**

డిసెంబర్ 29న సాయంత్రం బంగారం ధర ఉన్నట్లుండి ఒకేసారి రూ.3 వేలు తగ్గింది. సోమవారం ఉదయం తులం బంగారంపై కేవలం రూ.650 మాత్రమే తగ్గగా.. సాయంత్రానికి ఏకంగా రూ.2900 తగ్గింది. దీంతో ఇవాళ మొత్తం రూ.3170 తగ్గినట్లు అయింది. తగ్గిన తర్వాత ప్రస్తుతం హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ ధర రూ.1,39,250గా ఉంది. నిన్న ఈ ధర రూ.1,42,420 వద్ద స్థిరపడింది. ఇక 22 క్యారెట్ల బంగారం ధరపై నేడు సాయంత్రం రూ.2900 తగ్గడంతో ప్రస్తుతం రూ.1,27,650 వద్ద కొనసాగుతోంది.

**చెన్నైలో ఇలా..**

అటు చెన్నైలో బంగారం రేట్లు ఎక్కువగా తగ్గలేదు. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,42,040గా ఉంది. నిన్న ఈ ధర రూ.1,42,910 వద్ద స్థిరపడింది. అంటే నిన్నటితో పోలిస్తే కేవలం రూ.870 మాత్రమే తగ్గుముఖం పట్టింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,30,200గా ఉంది. ఆదివారం ఈ ధర రూ.1,31,000గా ఉంది. అంటే నిన్నటితో పోలిస్తే రూ.800 తగ్గిందని చెప్పవచ్చు.

# 3 పర్సెంట్ రిటైర్మెంట్ రూల్ గురించి తెలుసా?
# ఒకరి మీద ఆధార పడకుండా చేసే ఆర్థిక మంత్రం!




పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రతకు '3 శాతం రిటైర్‌మెంట్ రూల్' ఒక అద్భుతమైన మార్గం. మీ మొత్తం పదవీ విరమణ పొదుపులో మొదటి సంవత్సరంలో 3% మాత్రమే ఖర్చు చేసి, ద్రవ్యోల్బణం ప్రకారం సర్దుబాటు చేస్తారు. ఇది పొదుపులు వేగంగా తగ్గిపోకుండా కాపాడుతుంది, పెట్టుబడి వృద్ధికి అవకాశం కల్పిస్తుంది. పదవీ విరమణ తర్వాత ఆర్థికంగా బలంగా ఉండాలని చాలా మంది అనుకుంటారు. రిటైర్మెంట్ డబ్బుతో మిగతా జీవితాన్ని హ్యాపీగా లీడ్ చేయాలని భావిస్తారు. అయితే రిటైర్మెంట్ తర్వాత వచ్చే డబ్బును సరైన ప్రణాళిక లేకుండా ఖర్చు చేసి ఇబ్బందుల పాలవుతారు. అయితే రిటైర్మెంట్ తర్వాత కూడా ఆర్థికంగా భద్రతా ఉండాలంటే అది 3 పర్సెంట్ రిటైర్మెంట్ రూల్‌తోనే సాధ్యమవుతుంది. మరి ఆ అద్భుతమైన రూల్ గురించి ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..

**3 శాతం పదవీ విరమణ నియమం**

3 శాతం పదవీ విరమణ నియమం ప్రకారం మీరు పదవీ విరమణ చేసిన మొదటి సంవత్సరంలో మీ మొత్తం పదవీ విరమణ పొదుపులో 3 శాతం మాత్రమే ఖర్చు చేయాలి. ఆ తర్వాత మీ కొనుగోలు శక్తిని నిర్వహించడానికి ద్రవ్యోల్బణం ప్రకారం ఈ మొత్తాన్ని ప్రతి సంవత్సరం కొద్దిగా పెంచవచ్చు. ఉదాహరణకు మీ మొత్తం పదవీ విరమణ మూలధనం రూ.1 కోటి అని అనుకుందాం. మొదటి సంవత్సరంలో మీరు 3 శాతం అంటే రూ.3 లక్షలు విత్‌డ్రా చేసుకోవచ్చు. వచ్చే ఏడాది ద్రవ్యోల్బణం 5 శాతం వద్ద ఉంటే, మీరు దాదాపు రూ.3.15 లక్షలు విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈ విధంగా ఖర్చులు క్రమంగా పెరుగుతాయి, కానీ సేవింగ్స్‌పై ఎలాంటి ఒత్తిడి ఉండదు.

**3 పర్సెంట్ రూల్ ఎందుకు సురక్షితం?**

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లైఫ్ ఇన్సూరెన్స్ నివేదిక ప్రకారం ఈ నియమం అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే ఇది మీ పొదుపులు చాలా త్వరగా తగ్గిపోకుండా నిరోధిస్తుంది. తక్కువ ఉపసంహరణలు మీ డబ్బు పెట్టుబడిగా ఉండటానికి, పెరగడానికి ఎక్కువ సమయం ఇవ్వడానికి అనుమతిస్తాయి. దీనివల్ల అనేక ఇతర ముఖ్యమైన ప్రయోజనాలు ఉన్నాయి. మార్కెట్ హెచ్చుతగ్గులు లేదా ఊహించని ఖర్చులను ఎదుర్కోవడానికి బలమైన పరిపుష్టిని అందిస్తుంది. పదవీ విరమణ నిధి 25-30 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు కొనసాగుతుందనే నమ్మకం ఉంటుంది. ఇది కఠినమైన నియమం కాదు. అవసరమైతే మీరు మీ ఖర్చును పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు.

**అందరికీ సరైనదేనా?**

ఈ రూల్ అందరికీ సరైందేనా అంటే.. కాదు. ప్రతి వ్యక్తి అవసరాలు, పరిస్థితులు భిన్నంగా ఉంటాయి. కాబట్టి ఈ నియమానికి కొన్ని పరిమితులు ఉన్నాయి.తక్కువ ఖర్చుల కారణంగా, పదవీ విరమణ ప్రారంభ సంవత్సరాల్లో జీవనశైలి కొంచెం సరళంగా ఉండవచ్చు. ఈ నియమం చారిత్రక మార్కెట్ డేటాపై ఆధారపడి ఉంటుంది. భవిష్యత్తులో రాబడి అలాగే ఉంటుందని ఎటువంటి హామీ లేదు. 40 లేదా 45 సంవత్సరాల వయస్సులో పదవీ విరమణ చేయాలనుకునే వారికి పెద్ద కార్పస్ లేదా మరింత నియంత్రణతో కూడిన ఖర్చు అవసరం.

## ఉద్యోగం మానేస్తే పీఎఫ్ వడ్డీ నిలిచిపోతుందా..?
## చాలామందికి తెలియని అసలు రూల్స్ ఇవే..



పీఎఫ్ అకౌంట్ గురించి ఇటీవల అనేక అపోహలు వినిపిస్తున్నాయి. పీఎఫ్ అకౌంట్ ఇన్ అపరేటివ్ అయితే వడ్డీ రాదని కొంతమంది అనుమానపడుతున్నారు. అలాగే ఉద్యోగం మానేసినా లేదా వేరే కంపెనీకి మారినా వడ్డీ ఆగిపోతుందని డౌట్ పడుతున్నారు. వీటికి సమాధానాలు ఇందులో చూద్దాం. ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ప్రతీఒక్క ఉద్యోగికి ఈపీఎఫ్ అకౌంట్ అనేది ఉంటుంది. ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన కొత్త లేబర్ కోడ్‌ల ప్రకారం ఏ రంగంలో పనిచేసే ఉద్యోగికైనా పీఎఫ్ అకౌంట్ తప్పనిసరి చేసింది. గిగ్ కార్మికులకు కూడా ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ సదుపాయం కల్పించాలని సూచించింది. ఇక పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి అనేక బెనిఫిట్స్ ఉన్నాయి. పీఎఫ్ అకౌంట్‌లోని బ్యాలెన్స్ నిల్వలపై కేంద్ర ప్రభుత్వం వడ్డీ ప్రకటిస్తూ ఉంటుంది. ప్రతీ ఏడాది వడ్డీ రేట్లు మారుతూ ఉంటాయి. దాదాపు 9 శాతం వరకు బ్యాలెన్స్ మొత్తంపై వడ్డీ ఇస్తూ ఉంటుంది. అయితే ఉద్యోగం మానేసినా లేదా మారినా పీఎఫ్ వడ్డీ ఆగిపోతుందా? అనే అనుమానం చాలామందికి ఉంటుంది.

**నిబంధనలు ఏం చెబుతున్నాయి..?**

ఈపీఎఫ్‌వో నిబంధనల ప్రకారం.. ఉద్యోగం మానేసినా లేదా వేరే ఉద్యోగం మారినా పీఎఫ్ బ్యాలెన్స్‌పై కేంద్రం ఇచ్చే వడ్డీ మాత్రం ఆగదు. మీ పీఎఫ్ బ్యాలెన్స్ ఎంత ఉంటే.. అంత మొత్తంపై యథావిధిగా వడ్డీ జమ అవుతూ ఉంటుంది. మీరు పీఎఫ్ బ్యాలెన్స్ మొత్తం విత్ డ్రా చేసుకునేవరకు వడ్డీ కొనసాగుతూ ఉంటుంది. పీఎఫ్ బ్యాలెన్స్ విత్ డ్రా చేసుకోకపోతే 58 ఏళ్లు నిండేంతవరకు వడ్డీ కొనసాగుతూ ఉంటుంది. ఒకవేళ పీఎఫ్ అకౌంట్‌కు మూడేళ్ల పాటు ఎలాంటి కాంట్రిబ్యూషన్స్‌ను జరగకపోతే అకౌంట్ ఇన్ అపరేటివ్ అయ్యే ఛాన్స్ ఉంది. అలా అయినా మీకు వడ్డీ మాత్రం జమ అవుతుంది.

**వడ్డీ ఎంత..?**

ప్రతీ ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేట్లు మారుతూ ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు వడ్డీ రేట్లను సవరిస్తూ ఉంటుంది. తగ్గించడం లేదా పెంచడం లాంటివి చేస్తూ ఉంటుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతం వడ్డీని నిర్ణయించింది. ఇక 2025-26 సంవత్సరానికి ఇంకా వడ్డీ రేట్లు ప్రకటించలేదు. ఫిబ్రవరిలో కేంద్రం ప్రకటించే అవకాశముందని తెలుస్తోంది. ఈ సారి వడ్డీ రేటును పెంచే ఛాన్స్ ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి శుభపరిణామంగా చెప్పవచ్చు.

## మీ బ్యాంక్ అకౌంట్ పనిచేయకుండా ఇనాక్టివ్ అయిందా..? ఈ సింపుల్ పని చేస్తే క్షణాల్లోనే యాక్టివ్‌లోకి..




ఒక ఏడాది లేదా రెండేళ్ల పాటు బ్యాంక్ అకౌంట్ నుంచి ఎలాంటి ట్రాన్సాక్షన్ చేయకపోతే ఇనాక్టివ్ అవుతుందనే విషయం మనందరికీ తెలిసే ఉంటుంది. ఇలాంటప్పుడు డెబిట్ కార్డు, ఆన్ లైన్ సేవలు కూడా బంద్ అవుతాయి. అప్పుడు మళ్లీ అకౌంట్ వాడాలంటే ఏం చేయాలంటే.. వేర్వేరు అవసరాల దృష్ట్యా ప్రస్తుత కాలంలో ఒకటి కంటే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లను వాడుతున్నారు. శాలరీ రీత్యా ఒక అకౌంట్, వ్యక్తిగత అవసరాల కోసం మరో అకౌంట్ వాడుతూ ఉంటారు. ఇక స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్స్ లాంటి వాటిల్లో పెట్టుబడి పెట్టేవారు అందుకోసం మరో ప్రత్యేక అకౌంట్ ఉపయోగిస్తూ ఉంటారు. ఇక వ్యాపారులు బిజినెస్ లావాదేవీల కోసం కరెంట్ అకౌంట్ లాంటివి ఉపయోగిస్తూ ఉంటారు. ఇలా వేర్వేరు అవసరాల కోసం రెండు లేదా అంతకంటే ఎక్కువ బ్యాంక్ ఖాతాలను వాడేవారి సంఖ్య ఎక్కువగా ఉంది. అవసరం లేని పరిస్థితుల్లో కొన్నిసార్లు ఒకే అకౌంట్‌ను వాడుతూ మిగతా అకౌంట్లను పట్టించుకోవడం మానేస్తారు.

**రెండేళ్లు ఉపయోగించకుండా ఉంటే..?**

రెండేళ్ల పాటు బ్యాంక్ అకౌంట్‌ను ఉపయోగించకుండా లేదా ఎలాంటి ట్రాన్సాక్షన్లు చేయకుండా ఉంటే ఆటోమేటిక్‌గా సిస్టమ్ ఇనాక్టివ్ చేస్తోంది. కొన్ని బ్యాంకులు అయితే ఒక సంవత్సరం ఎలంటి లావాదేవీలు నిర్వహించకపోతే ఇనాక్టివ్‌గా చేస్తున్నాయి. ఆ గడువులోగా అకౌంట్‌లో డబ్బులు డిపాజిట్ చేయడమో లేదా విత్ డ్రా చేయడమో, ఏటీఎం ఉపయోగించడమో లాంటి ఏదోక లావాదేవీ నిర్వహించాలి. లేకపోతే బ్యాంకులు అకౌంట్ పనిచేయకుండా ఇనాక్టివ్ లేదా డార్మాంట్ చేస్తూ ఉంటాయి. ఇలా చేస్తే మీరు అకౌంట్ నుంచి ఎలాంటి ట్రాన్సాక్షన్స్ చేయలేరు. అలాగే డెబిట్ కార్డు కూడా పనిచేయదు. ఆన్‌లైన్ లావాదేవీలు నిలిపివేయడంతో పాటు మినిమం బ్యాలెన్స్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.

**అకౌంట్ ఇనాక్టివ్ అయితే ఏం చేయాలి..?**

అకౌంట్ ఇనాక్టివ్ అయినంత మాత్రాన మీ అకౌంట్ ఎక్కడికి పోదు. మీ అకౌంట్లోని డబ్బులు కూడా అలాగే ఉంటాయి. మీరు బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లి ఆధార్, పాన్ లేదా ఏదైనా గుర్తింపు ధృవీకరణ పత్రం చూపించి ఈకేవైసీ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇలా చేయగానే మీ అకౌంట్ వెంటనే యాక్టివ్ అవుతుంది. ఆ తర్వాత మీరు ఎప్పటిలాగే బ్యాంక్ అకౌంట్‌ను ఉపయోగించుకోవచ్చు. అందులో ఏమైనా డబ్బులు ఉన్నా విత్ డ్రా చేసుకోవచ్చు.

## మీ సొంతింటి కలను నిజం చేసే బ్యాంకులు..!
## తక్కువ వడ్డీకే హోమ్ లోన్ ఇస్తున్న బ్యాంకుల లిస్ట్ ఇదే..




భారతదేశంలో సొంత ఇల్లు కలిగి ఉండటం అనేది ఒక విజయంగా పరిగణించబడుతుంది. గృహ రుణాలు ఈ ఆకాంక్షను నెరవేర్చడంలో కీలకం. వడ్డీ రేట్లు, రుణ మొత్తం, క్రెడిట్ స్కోర్ ఆధారంగా మారుతాయి. భారతీయ గృహ ఫైనాన్సింగ్ పారదర్శకత, రుణగ్రహీతల రక్షణపై దృష్టి సారించి, మరింత పరిణతి చెందిన దశలోకి ప్రవేశిస్తోంది. ం సొంత ఇల్లు లేదా ఫ్లాట్ కొనడం అంటే మన దేశంలో దాన్నో సక్సెస్‌గా భావిస్తారు. కెరీర్ ప్రారంభ దశలోనే ఇల్లు సొంతం చేసుకోవాలనే కోరిక ఎక్కువ మంది భారతీయ పౌరుల్లో పెరుగుతోంది, వ్యక్తులు, కుటుంబాలు నివాస ఆస్తులలో పెట్టుబడి పెట్టడానికి చురుకుగా చూస్తున్నారు. వాటి స్థోమత, లభ్యత, వశ్యత కారణంగా వినియోగదారులు ఇల్లు లేదా ఫ్లాట్ సొంతం చేసుకోవాలనే వారి ఆకాంక్షను నెరవేర్చుకోవడానికి గృహ రుణాలు ఒక ప్రసిద్ధ, ముఖ్యమైన సాధనంగా మారాయి. గృహ రుణంలో పరిగణించవలసిన ప్రధాన అంశం వడ్డీ రేటు. వివిధ రుణదాతలు గృహ రుణాలపై మొత్తం, పరిపక్వత, క్రెడిట్ స్కోరు, రెపో రేటు ఆధారంగా వేర్వేరు వడ్డీ రేట్లను అందిస్తారు. భారతదేశంలో గృహ ఫైనాన్సింగ్ మరింత పరిణతి చెందిన, బాధ్యతాయుతమైన దశలోకి కదులుతోందని, వేగవంతమైన వృద్ధిపై మునుపటి దృష్టి నుండి దూరంగా మారుతోందని %దీూూ×జ% హోమ్ లోన్ %జజుూ% అండ్ సహ వ్యవస్థాపకుడు అతుల్ మోంగా అన్నారు. ఈ రంగం ఇప్పుడు పారదర్శకత, బలమైన పాలన, రుణగ్రహీతల రక్షణపై నిర్మించబడిన క్రమశిక్షణ కలిగిన పర్యావరణ వ్యవస్థగా అభివృద్ధి చెందుతోందని మోంగా అన్నారు. హౌసింగ్ ఫైనాన్స్‌లో స్థిరమైన వృద్ధికి ఈ మార్పు సకాలంలో అవసరమని ఆయన పేర్కొన్నారు.

## అదిరిపోయే న్యూస్.. గంటల్లోనే రూ.20 వేలకు పైగా తగ్గిన వెండి ధర.. అసలు కారణం ఏంటంటే..?




బులియన్ మార్కెట్‌లో వెండి ధరలు అనూహ్యంగా పడిపోయాయి. కేవలం కొన్ని గంటల్లో కిలో వెండి రూ.21,000 క్షీణించి ఇన్వెస్టర్లను షాక్‌కు గురిచేసింది. ఇన్ని రోజులు ఇన్వెస్టర్లకు లాభాలు ఇచ్చిన వెండి ఒక్కసారిగా ఎందుకు పడిపోయింది. దానికి గల కారణాలు ఏంటీ..? అన్నది ఇప్పుడు తెలుసుకుందాం.. అస్థిరతకు మారుపేరుగా మారిన బులియన్ మార్కెట్‌లో సంచలనం నమోదైంది. గత కొంతకాలంగా రికార్డు స్థాయిల్లో దూసుకుపోతున్న వెండి ధరలు అకస్మాత్తుగా కుప్పకూలాయి. కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే కిలో వెండి ధర ఏకంగా రూ.21,000 మేర క్షీణించడంతో ఇన్వెస్టర్లు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో సోమవారం మధ్యాహ్నం సెషన్‌లో వెండి ఫ్యూచర్స్ భారీగా పతనమయ్యాయి. గత సెషన్‌లో కిలో వెండి ధర రూ.2,54,174 వద్ద ట్రేడ్ అయింది. అయితే లాభాల స్వీకరణ దెబ్బకు ధర ఒక్కసారిగా రూ.2,33,120 కనిష్టానికి పడిపోయింది. అత్యంత గరిష్ట స్థాయిలను తాకిన వెంటనే వ్యాపారులు లాభాలను వెనక్కి తీసుకోవడం ప్రారంభించడంతో మార్కెట్ ఈ స్థాయి పతనాన్ని చూసింది.

**అంతర్జాతీయ మార్కెట్ ఒత్తిడి**

ప్రపంచ మార్కెట్‌లో కూడా వెండి అస్థిరంగా మారింది. తొలిసారిగా ఔన్సుకు 80 డాలర్ల మార్కును తాకినప్పటికీ, ఆ స్థాయిని ఎక్కువసేపు నిలబెట్టుకోలేకపోయింది. అగ్రరాజ్యం అమెరికా, ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం దిశగా సానుకూల సంకేతాలు రావడం వెండి ధరలపై తీవ్ర ప్రభావం చూపింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో సురక్షిత పెట్టుబడిగా ఉన్న వెండికి డిమాండ్ తగ్గింది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ఔన్సు ధర 75 డాలర్ల కంటే దిగువకు పడిపోయింది.

**భవిష్యత్తులో ధరలు ఎలా ఉండబోతున్నాయి?**

ప్రస్తుతం ధరలు తగ్గినప్పటికీ దీర్ఘకాలంలో వెండి మెరిసే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో రూ. 2,75,000 చేరుకోవచ్చనే అంచనాలు ఉన్నాయి. జనవరి 1, 2026 నుండి చైనా విధించబోయే ఎగుమతి ఆంక్షలు వెండి సరఫరాపై ప్రభావం చూపుతాయి. వడ్డీ రేట్ల తగ్గింపు సంకేతాలు బంగారం, వెండి ధరలకు బలాన్ని ఇవ్వవచ్చు. గ్లోబల్ ట్రేడ్ వార్స్ మళ్లీ మొదలైతే లోహాల ధరలు పెరిగే ఛాన్స్ ఉంది. బంగారం, వెండి ధరల్లో తీవ్రమైన హెచ్చుతగ్గులు కనిపిస్తున్నందున, పెట్టుబడిదారులు అప్రమత్తంగా ఉండాలని, నిపుణుల సలహాతోనే ముందడుగు వేయాలని మార్కెట్ విశ్లేషకులు సూచిస్తున్నారు.

## స్టాక్ మార్కెట్లో దిగ్గజాలను ఓడిస్తున్న పతంజలి.. ఐదేళ్లలో ఎంత సంపాదించిందంటే..




మార్కెట్లో పతంజలి తనదైన శైలిలో దూసుకుపోతోంది. తన వ్యాపారాన్ని మరింతగా విస్తరించుకుంటూ లాభాలను గడిస్తోంది. పతంజలి ఫుడ్స్ స్టాక్ మార్కెట్లో ప్రవేశించినప్పటి నుంచి తన పెట్టుబడిదారులకు మంచి లాభాలను అందిస్తోంది. గత ఐదు సంవత్సరాలలో చూసి భారీగా సంపాదించుకుంది.. పతంజలి ఫుడ్స్ స్టాక్ మార్కెట్‌లోకి ప్రవేశించినప్పటి నుండి ఇది పెట్టుబడిదారులకు 55% కంటే ఎక్కువ రాబడిని అందించింది. ఈ సంఖ్య గత ఐదు సంవత్సరాలను సూచిస్తుంది. గమనించదగ్గ విషయం ఏమిటంటే హిందూస్తాన్ యూనిలీవర్, నెస్లే, డాబర్‌తో సహా దేశంలోని ప్రముఖ %ఖీవీజ+% కంపెనీలు కూడా అలాంటి రాబడిని అందించలేకపోయాయి. %ఎఖూ%, డాబర్ ఇండియా పెట్టుబడిదారులకు ప్రతికూల రాబడిని అందించగా, నెస్లే ఇండియా ఐదు సంవత్సరాలలో 39% కంటే ఎక్కువ రాబడిని అందించింది. అయితే పతంజలి మాత్ర తన వ్యాపారాన్ని గణనీయంగా విస్తరించింది. పతంజలి ఫుడ్స్ షేర్లు రాబోయే రోజుల్లో మరిన్ని లాభాలను చూడవచ్చు. గత ఐదు సంవత్సరాలలో దేశంలోని ప్రముఖ %ఖీవీజ+% కంపెనీలతో పోలిస్తే స్టాక్ మార్కెట్ ఎలా పనిచేసిందో కూడా తెలుసుకుందాం..

**పతంజలి 5 సంవత్సరాల రాబడి:**

గత ఐదు సంవత్సరాలలో పతంజలి ఫుడ్స్ స్టాక్ పెద్ద కంపెనీలతో పోలిస్తే పెట్టుబడిదారులకు గణనీయమైన రాబడిని అందించింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ డేటా ఆధారంగా, పతంజలి ఫుడ్స్ స్టాక్ పెట్టుబడిదారులకు సుమారు 57% రాబడిని అందించింది. ఐదు సంవత్సరాల క్రితం కంపెనీ స్టాక్ సుమారు రూ.347 వద్ద ట్రేడవుతోంది. అప్పటి నుండి కంపెనీ స్టాక్ రూ.197 కంటే ఎక్కువ లాభపడింది. ప్రస్తుతం కంపెనీ స్టాక్ రూ.544.10 వద్ద ట్రేడవుతోంది. ఇది 52 వారాల కనిష్ట స్థాయి రూ.521 కంటే మెరుగ్గా ఉంది. రాబోయే రోజుల్లో పతంజలి స్టాక్ మరిన్ని లాభాలను చూడవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**హిందూస్తాన్ యూనిలీవర్ షేర్లు పతనం:**

మరోవైపు దేశంలో అతిపెద్ద కంపెనీ అయిన హిందూస్తాన్ యూనిలీవర్ షేర్లు గత ఐదు సంవత్సరాలుగా క్షీణించాయి. గత ఐదు సంవత్సరాలుగా లో కంపెనీ స్టాక్ 4% కంటే ఎక్కువ తగ్గిందని డేటా చూపిస్తుంది. ముఖ్యంగా గత ఐదు సంవత్సరాలుగా కంపెనీ స్టాక్ రూ.2,100 నుండి రూ.2,200 పరిధిలో ట్రేడవుతోంది. సెప్టెంబర్ 2024లో కంపెనీ స్టాక్ రూ.2,900 మార్కును అధిగమించింది. కానీ అప్పటి నుండి తగ్గింది.

**డాబర్ షేర్లు కూడా నష్టాలను చవిచూశాయి:**

మరోవైపు డాబర్ స్టాక్ కూడా పెట్టుబడిదారులకు నష్టాలను తెచ్చిపెట్టింది. గత ఐదు సంవత్సరాలలో కంపెనీ షేర్లు 8 శాతానికి పైగా క్షీణించాయి. డేటాను పరిశీలిస్తే కంపెనీ స్టాక్ ప్రస్తుతం 8 శాతం తగ్గి రూ.490.10 వద్ద ట్రేడవుతోంది. 2024 సెప్టెంబర్‌లో కంపెనీ స్టాక్ రూ.670 వద్ద గరిష్ట స్థాయికి చేరుకోగా, అప్పటి నుండి గణనీయమైన క్షీణత కనిపించింది. ముఖ్యంగా ఐదు సంవత్సరాల క్రితం కంపెనీ షేర్లు రూ.534 కంటే ఎక్కువగా ట్రేడవుతున్నాయి.



# పింక్‌లో అందాల రాశి జోరు

దాంతో బాలీవుడ్ వైపు ఈ అమ్మడు చూస్తుందా అనే టాక్ వినిపిస్తుంది. అందాల రాశి సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. తెలుగు ప్రేక్షకులకు ఊహలు గుసగుసలాడే సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. తక్కువ సమయంలోనే మంచి సినిమాల్లో, యంగ్ స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకున్న ముద్దుగుమ్మ తెలుగుతో పాటు తమిళ్, హిందీ భాషల్లోనూ నటించడం జరిగింది. ఈ మధ్య కాలంలో తెలుగులో కంటే ఎక్కువగా తమిళ్, హిందీ భాషల్లో నటించేందుకు ఆసక్తి చూపిస్తోంది. టాలీవుడ్‌లో ఎన్నాళ్లు చేసినా ఆశించిన స్థాయిలో పెద్ద ఆఫర్లు రావడం లేదు. దాంతో బాలీవుడ్ వైపు ఈ అమ్మడు చూస్తుందా అనే టాక్ వినిపిస్తుంది. అందాల రాశి సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. తాజాగా పిక్ డ్రెస్‌లో తన అందాన్ని చూపించడం ద్వారా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నడుము అందం చూపిస్తూ క్లీ వేజ్ షో తో చూపు తిప్పనివ్వని ఈ అమ్మడి ఫోటోలకు మంచి స్పందన దక్కింది. రెగ్యులర్‌గా రాశి ఖన్నా సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. అయితే ఈసారి అంతకు మించి అందంగా ఈ అమ్మడి అందాలు ఉన్నాయంటూ అభిప్రాయం వ్యక్తం అవుతోంది. నడుము అందం చూపించడం ద్వారా కవ్విస్తున్న రాశి ఖన్నా బాలీవుడ్‌లో మెల్ల మెల్లగా పాతుకు పోయేందుకు ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా షేర్ చేయాల్సిందిగా అభిమానులు కోరుకుంటున్నారు. గత సంవత్సరం బాలీవుడ్ మూవీ యోధతో పాటు తమిళ్ మూవీ అరణ్మయ్ 4 సినిమాలోనూ నటించింది. ఆ సినిమాలో తమన్నాతో సమానంగా అందాల ఆరబోత చేసి ప్రేక్షకులను మెప్పించింది. ఆ తర్వాత మరో హిందీ సినిమాతో ఏడాది చివర్లో వచ్చింది. హిందీలో ఇప్పటి వరకు కమర్షియల్‌గా పెద్ద హిట్ పడకున్నా ఈ ఏడాదిలోనూ రెండు మూడు సినిమాలు చేసే అవకాశాలు వచ్చాయి. అందులో ఒకటి రెండు సినిమాలు ఇప్పటికే షూటింగ్ ప్రారంభం అయ్యిందని తెలుస్తోంది. తెలుగులో ఇంతకు ముందు వరుసగా సినిమాలు చేసిన ఈ అమ్మడు ఈ మధ్య కాలంలో కాస్త తక్కువ సినిమాలు చేస్తుంది. టాలీవుడ్‌లో ప్రస్తుతం ఈ అమ్మడు ఒకే ఒక్క సినిమా చేస్తుంది. ఆ సినిమా షూటింగ్ పూర్తి కావడానికి మరికొంత సమయం పడుతుందని తెలుస్తోంది. ఇదే సమయంలో రాశి ఖన్నా తమిళ్‌తో పాటు హిందీలోనూ బిజీగా ఉంది. ముందు ముందు రాశి ఖన్నా నుంచి తెలుగు సినిమాలు వస్తాయా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతంతో పోల్చితే రాశి ఖన్నాకు టాలీవుడ్‌లో క్రేజ్ తగ్గింది అనిపిస్తుంది. కానీ బాలీవుడ్‌లో వరుసగా ఒకటి రెండు సినిమాలు సక్సెస్ అయితే కచ్చితంగా రాశి ఖన్నాను మళ్లీ తెలుగు ఫిల్మ్ మేకర్స్ సంప్రదిస్తారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తెలుగులో రాశి ఖన్నా మళ్లీ బిజీ కావాలని కోరుకునే వారు చాలా మంది ఉన్నారు.

# చీరకట్టులో అందాల రాక్షసి వయ్యారాలు



వ్వాటే లుక్స్! పీచ్ కలర్ చీరలో మెల్లగా మెరిసిపోతూ కనిపించిన లావణ్య ఫోటోస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'అందాల రాక్షసి' సినిమాతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న లావణ్య, తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆమె కెరీర్ ప్రారంభంలోనే వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించడంలో సక్సెస్ అయ్యారు. ఇక తాజాగా తన ట్రెడిషనల్ లుక్‌తో మళ్లీ సోషల్ మీడియాలో హీటెక్కించిన విధానం వైరల్ అవుతోంది. పీచ్ కలర్ చీరలో మెల్లగా మెరిసిపోతూ కనిపించిన లావణ్య ఫోటోస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చీరకట్టులో ఆమె అందం అభిమానులను ఆకర్షిస్తోంది. ఈ లుక్‌లో సింప్లిసిటీకి గ్లామర్ జోడించి తనదైన స్టైల్‌ను చూపించారు. లావణ్య త్రిపాఠి తన డ్రెస్సింగ్ చాయిస్‌తో ఎల్లప్పుడూ ప్రత్యేకమై నిలుస్తారు, ఈ సారి కూడా అదే ప్రూవ్ అయ్యింది. మెకప్ చాలా సాఫ్ట్‌గా ఉండగా, ఆమె సొగసైన జడ ధరించిన చెవిపోగులు, హుందాతనానికి తార్కాణంగా నిలిచాయి. అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియాలో మాత్రం ఆమె క్రేజ్ తగ్గడం లేదు. ఇన్‌స్టాగ్రామ్‌లో లావణ్య తరచుగా తన అందాలను మెరిపిస్తూ, ఫ్యాన్స్‌ను కనువిందు చేస్తుంటారు. ఇటీవలనే ఆమె మెగా ఫ్యామిలీ కోడలిగా మారి కొత్త జీవితంలో అడుగు పెట్టారు. ప్రొఫెషనల్ లైఫ్‌ను, పర్సనల్ లైఫ్‌ను సమన్వయం చేస్తూ కెరీర్‌లో మరో హిట్ కోసం సిద్ధమవుతున్నారు. ఆమె గత చిత్రాల విషయానికి వస్తే, 'మిస్టర్,' 'సోగ్గాడే చిన్ని నాయన,' 'భలే భలే మగాడివోయ్' వంటి బ్లాక్ బస్టర్స్ ఆమె కెరీర్‌కు మంచి బూస్ట్ ఇచ్చాయి. ప్రస్తుతం 'సతీ లీలావతి' అనే ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్నారు. ఈ సినిమా ఆమెకు మరింత గుర్తింపు తీసుకొస్తుందని సినీ వర్గాలు ఆశిస్తున్నాయి. టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిలబెట్టుకున్న లావణ్య, పలు భాషల్లో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ట్రెడిషనల్ లుక్‌తో అలా మెరిసిపోయిన ఈ ఫోటోలు, మరోసారి ఆమె తన అందాన్ని ఎలా ప్రదర్శించాలో చూపిస్తున్నాయి. 'సతీ లీలావతి'తో మరోసారి ప్రేక్షకులను మెప్పించే పనిలో ఉన్న లావణ్య త్రిపాఠి, ఫ్యాన్స్‌ను మరింతగా ఆకట్టుకుంటారనే ఆశాభావం ఉంది. చూడాలి మరి అమ్మడు ఎంతవరకు సక్సెస్ అందుకుంటుందో.

# ఆంధ్రాలో 15 కోట్లకి థియాట్రికల్ రైట్స్



విక్టరీ వెంకటేష్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీ జనవరి 14న థియేటర్స్ లోకి వస్తోంది. దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మించారు. అనిల్ రావిపూడి ఈ చిత్రాన్ని చాలా వేగంగా కంప్లీట్ చేసేసాడు. అలాగే పెద్దగా వేస్ట్ అవుట్ పుట్ లేకుండా చాలా షార్ప్ గా కంటెంట్ ని తెరకెక్కించాడని రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో దిల్ రాజు క్లారిటీ ఇచ్చాడు. పక్కా ప్లానింగ్ తో వెళ్లడం వలన చాలా తొందరగా ఫినిష్ అయిపోయిందట.ఇదిలా ఉంటే ఈ మూవీ జనవరి 14న థియేటర్స్ లోకి వస్తోంది. అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ కమర్షియల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమా సంక్రాంతి కుటుంబ ప్రేక్షకులకి బాగా చేరువ అవుతుందని అనుకుంటున్నారు. విక్టరీ వెంకటేష్ కూడా చాలా రోజుల తర్వాత పూర్తిస్థాయిలో ఈ సినిమాలో వినోదాన్ని పండించారు. అతనికి తోడు ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి కూడా అదిరిపోయే రేంజ్ లో ఎంటర్టైన్మెంట్ జెనరేట్ చేసినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే ఈ సినిమాపై తెలుగు రాష్ట్రాలలో చాలా తక్కువ బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. నైజాంలో దిల్ రాజు స్వయంగా ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ఇక ఆంధ్రాలో 15 కోట్లకి థియాట్రికల్ రైట్స్ అమ్మేశారు. ఇక సీడెడ్ 5 కోట్లకి సేల్ చేశారు. అంటే 50 కోట్ల కంటే తక్కువ బ్రేక్ ఈవెన్ టార్గెట్ తోనే ఈ చిత్రం థియేటర్స్ లోకి వస్తోంది. ఇప్పటికే మూవీపైన పాజిటివ్ బజ్ నడుస్తోంది. మినిమమ్ బాగుందనే టాక్ వస్తే ఈ సినిమా కమర్షియల్ సక్సెస్ అందుకొని భారీ లాభాలు కొల్లగొట్టడం గ్యారెంటీ అని అనుకుంటున్నారు. విక్టరీ వెంకటేష్ కూడా సాలిడ్ సక్సెస్ కోసం వెయిట్ చేస్తున్నాడు. ఈ మూవీ సక్సెస్ అయితే అతని మార్కెట్ రేంజ్ కూడా పెరుగుతుంది. ఇప్పటికే రాజమౌళి తర్వాత తెలుగులో వరుస హిట్స్ అందుకున్న డైరెక్టర్ గా అనిల్ రావిపూడి ఉన్నారు.ఈ మూవీ సక్సెస్ అందుకుంటే నెక్స్ట్ మెగాస్టార్ చిరంజీవితో అనిల్ రావిపూడి చేయబోయే సినిమాపై అంచనాలు మరింత పెరగడం ఖాయం. అది కూడా అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ ఎంటర్టైనర్ గానే ఉండబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. దిల్ రాజుకి వరుస సక్సెస్ లు ఇచ్చిన అనిల్ రావిపూడి దీంతో మరో హిట్ ని అందిస్తాడో లేదో వేచి చూడాలి.

# గూఢచారి 2: సీక్రెట్ మిషన్ లో టాలెంటెడ్ బ్యూటీ

తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ వామికా గబ్బిని కీలక పాత్ర కోసం ఎంపిక చేసినట్లు మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. అడివి శేష్ హీరోగా పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో తెరకెక్కుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గూఢచారి 2'. 'గూఢచారి'కి సీక్వెల్ గా ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఇక వినయ్ కుమార్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమాకి అడివి శేష్ కథ అందించారు. పాన్ ఇండియా రేంజ్ లో రెడీ అవుతోన్న ఈ ప్రాజెక్ట్ ని మొదటి సినిమా కంటే మూడు రేట్లు ఎక్కువ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. పీపుల్స్ మీడియాతో పాటుగా అభిషేక్ అగర్వాల్, ఏకే ఎంటర్టైన్మెంట్స్ కూడా ఇందులో భాగం కావడం విశేషం. కచ్చితంగా అడివి శేష్ 'గూఢచారి 2'తో కూడా ఆడియన్స్ ని థ్రిల్ చేస్తాడని అనుకుంటున్నారు. మూవీ షూటింగ్ ఎప్పుడో స్టార్ట్ అయ్యింది. అయితే కొన్ని కీలక పాత్రల కోసం కొంతమంది టాలెంటెడ్ నటీనటులను తీసుకుంటున్నారు. తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ వామికా గబ్బిని కీలక పాత్ర కోసం ఎంపిక చేసినట్లు మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. అడివి శేష్ తో కలిసి ఆమె ఉన్న ఫోటోని షేర్ చేసి అఫీషియల్ గా వామికా ఈ చిత్రంలో భాగమైనట్లు చెప్పారు. ఫీమేల్ లీడ్ కోసమే ఆమెని ఎంపిక చేసినట్లు టాక్ వినిపిస్తోంది. 2007లోనే నటిగా కెరియర్ స్టార్ట్ చేసిన వామిక గబ్బి ఆరంభంలో సైడ్ క్యారెక్టర్స్, ఫ్రెండ్ రోల్స్ చేస్తూ వచ్చేది. తరువాత లీడ్ యాక్టర్ గా మారింది. తెలుగులో ఆమె సుధీర్ బాబుకి జోడీగా 'భలే మంచి రోజు' అనే సినిమాలో నటించింది. ఈ సినిమా కమర్షియల్ హిట్ అయ్యింది. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో ఆ సినిమా తెరకెక్కింది. తరువాత తమిళంలో ఓ చిత్రంలో నటించింది. అయితే ఈ బ్యూటీ ఎక్కువగా పంజాబీ, హిందీ సినిమాలలోనే నటిస్తోంది. రీసెంట్ గా హిందీలో రిలీజ్ అయిన 'బేబీ జాన్' చిత్రంలో వామికా గబ్బి హీరోయిన్ గా చేసింది. అయితే ఈ మూవీ కమర్షియల్ సక్సెస్ కాలేదు. ఇప్పుడు ఊహించని విధంగా ఏకంగా పాన్ ఇండియా ప్రాజెక్ట్ అయిన 'గూఢచారి 2'లో లీడ్ యాక్టర్ గా ఎంపిక కావడం విశేషం. కచ్చితంగా ఈ సినిమా ఆమెకి కమర్షియల్ బ్రేక్ ఇచ్చే అవకాశం ఉందని అనుకుంటున్నారు. అడివి శేష్ ఈ ప్రాజెక్ట్ పైన చాలా నమ్మకంతో ఉన్నారు. మేజర్ తో పాన్ ఇండియా రేంజ్ లో సూపర్ సక్సెస్ అందుకున్న అడివి శేష్ 'గూఢచారి 2'తో మరో గ్రాండ్ విక్టరీ అందుకోవాలని అనుకుంటున్నాడు. అందుకే బాలీవుడ్ క్యాస్టింగ్ ని ఈ మూవీ కోసం ఎంపిక చేస్తున్నారు. ఇక 'గూఢచారి 2' మూవీలో ఇమ్రాన్ హాష్మీ ప్రతినాయకుడిగా కనిపించబోతున్నాడు. అతని పాత్ర చాలా పవర్ ఫుల్ గా ఉండబోతోందని తెలుస్తోంది. ఇమ్రాన్ హాష్మీ ఈ చిత్రంతో పాటు పవన్ కళ్యాణ్ పాన్ ఇండియా మూవీ 'ఓజీ'లో కూడా ప్రతినాయకుడిగా నటిస్తున్నాడు.




# 2025 ఆస్కార్ లో కంగువ సంచలనం!




అయితే ఏ కేటగిరీలో ఎంపికైంది అన్నది మాత్రం వెల్లడించలేదు. దీనికి సంబంధించి పూర్తి సమాచారం రావాల్సి ఉంది. సూర్య కథానయకుడిగా శివ దర్శకత్వంలో తెరెక్కిన పాన్ ఇండియా చిత్రం -కంగువ- 2025 ఆస్కార్ కి ఎంట్రీ లభించింది. పలు హాలీవుడ్ సినిమాల జాబితాలో కంగువ ఉన్నట్లు మనోబాల విజయ్ బాలన్ ట్విటర్ వేదికగా వెల్లడించారు. దీంతో కంగువ నెట్టింట సంచలనంగా మారింది. పిరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ గా భారీ అంచనాల మధ్య ఈ చిత్రం పాన్ ఇండియాలో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. కానీ అంచనాలు అందుకోవడంలో సినిమా ఘోరంగా విఫలమైంది. ఏ భాషలోనూ సినిమాకు మంచి రెస్పాన్స్ రాలేదు. చివరికి తమిళనాడులో కూడా అభిమానుల్ని అలరించలేకపోయింది. సూర్య కెరీర్ లోనే తొలి భారీ బడ్జెట్ చిత్రం సహా పాన్ ఇండియా చిత్రం కూడా ఇదే. ఈ సినిమా కేవలం 100కోట్లు వసూళ్లు మాత్రమే సాధించింది. కానీ బడ్జెట్ మాత్రం భారీగా అయింది. 300-350 కోట్ల ఖర్చు చేసినట్లు ప్రచారంలో ఉంది. అంటే ఈ సినిమా ఎంతగా నష్టాలు తెచ్చి పెట్టిందో చెప్పొచ్చు. నవంబర్ 14న సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. కానీ తొలి షోతోనే నెగిటివ్ టాక్ వచ్చేసింది. అయితే ఇప్పుడీ సినిమా అస్కార్ ఎంట్రీకి లభించడం ఆసక్తికరంగా మారింది. ఆస్కార్ సహా ఇతర అవార్డుల ఎంట్రీకి సక్సెస్ తోనూ..వసూళ్లతోనూ సంబంధం లేదు. వివిధ కేటగిరీల నుంచి సినిమాలు అవార్డులకు నామినేట్ అవుతుంటాయి. ఆ కోవలో కంగువ ఆస్కార్ బరిలో నిలిచింది. అయితే ఏ కేటగిరీలో ఎంపికైంది అన్నది మాత్రం వెల్లడించలేదు. దీనికి సంబంధించి పూర్తి సమాచారం రావాల్సి ఉంది. అయితే ఈ సినిమాపై ప్రముఖ సౌండ్ ఇంజినీర్, ఆస్కార్ అవార్డ్ గ్రహీత రసూల్ పూకుట్టి కంగువ రిలీజ్ అనంతరం సౌండింగ్ పై సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. సౌండ్ మిక్సింగ్ సరిగ్గా జరగలేదని, డైలాగుల్లో క్లారిటీ లేదన్నారు. ఇలాంటి మన జనాదరణ పొందిన చిత్రాలలో సౌండ్ గురించి రివ్యూ ను చూడటం

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com